తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
22-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 142, పేజీలు : 10+4 వెల : 6.50



సామెత
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


రేపు పాట్నాలో ప్రతిపక్షాల భేటీ 5లో

గొలుసులతో బంధించి కూలీలతో వెట్టిచాకిరి

## 'యోగా' మార్గం


బుధవారం న్యూఢిల్లీలో యోగాలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము


### ప్రపంచానికి భారత్ బహుమతి యోగా
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, జూన్21:** ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి వేదికగా జరగనున్న యోగా కార్యక్రమానికి నేతృత్వం వహించనున్నారు. మరోవైపు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యోగా కార్యక్రమాల్ని ముందుండి నడిపిస్తున్నారు. మంచుకొండల్లో ఆర్మీ నిర్వహించిన యోగా దినోత్సవ చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా అనేది మన నాగిరకత సాధించిన గొప్ప విజయాల్లో ఒకటియోగా శరీరం, మనస్సు మధ్య సమతౌల్యం ఏర్పరుస్తుంది. యోగా మన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. అందుకే యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని కోరుతున్నారు.


యోగాడేలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

### ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై రక్షణమంత్రి యోగా

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై యోగా డే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత్ తొలిసారి స్వదేశీపరిజ్ఞానంతో నిర్మించిన యుద్ధవిమాన వాహకనౌకపై నిర్వహించిన యోగా కార్యక్రమాల్లో రక్షణ మంత్రి ఇతర అధికారులు సిబ్బందితోకలిపి ఆసనాలు వేసారు. ర్యాంకులు, హోదాలతో పనిలేకుండా రక్షణ సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 900 మందికిపైగా ఈ యోగాడేలో పాల్గొన్నట్లు నావికాదళం ప్రకటించింది. నేవీచీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ ఇతర సీనియర్ అధికారులు రక్షణరంగ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉనన టాప్ స్థాయి అధికారులు మొత్తం పాల్గొన్నారు.


ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై రాజ్‌నాథ్ యోగా


న్యూఢిల్లీ యోగాడేలో పాల్గొన్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి


బుధవారం సూరత్‌లో యోగాడే సందర్భంగా లక్షమందిపైగా పాల్గొని ప్రపంచ రికార్డు సాధించిన దృశ్యం


న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో యోగాడేలో పాల్గొన్న ప్రధాని మోడీ


బుధవారం రాజ్‌భవన్‌లో యోగసాధన చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## ఆరోగ్యవంతమైన జీవనానికి 'యోగా'

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### రాజ్‌భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య వంతమైన జీవన విధానం ప్రతిమనిషికి అవసరమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. యోగ సాధన ద్వారా మానసిక, శారీరక ఉత్తేజం లభిస్తోందన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందన్నారు. యోగా ద్వారా అనేక అద్భుతాలు జరుగుతున్నాయన్నారు. 9వ అంతర్జాతీయ యోగాదినోత్సవాలు రాజ్‌భవన్‌లో అత్యంత ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ≫2

## 'సురక్ష'లో 15 సేవలు

- సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం ప్రజా ప్రతినిధుల కనీస బాధ్యత
- పనితీరు బాగుండని ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు రావు
- జులై 1 నుంచి అన్ని సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు: సిఎం జగన్



**విజయవాడ,జూన్21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం పథకాలను,వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించడం కనీస బాధ్యతగా ప్రజా ప్రతినిధులు గుర్తించాలని సిఎం జగన్ అన్నారు.రాష్ట్రంలో కొత్తగా అమలులోకి తీసుకుని 'జగనన్న సురక్ష,', ఇప్పటికే అమలులో ఉన్న 'గడప,గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాలపై సిఎం జగన్ బుధవారం ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలు ఇతర ప్రజాప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం నెల రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా జులై 1 నుంచి 15వేల వరకు శిబిరాలు (క్యాంపులు) గ్రామ,వార్డు సచివాలయాల దగ్గర నిర్వహిస్తామన్నారు. అప్పటికప్పుడు 11 రకాల పౌర సేవలు, వివిధ అంశాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తరువాతఅనుసరణగా మరోకార్యక్రమం ఉంటుంది. ప్రజల దగ్గరకు నేరుగా ప్రజా ప్రతినిధులు వెళ్లడం వలన సంక్షేమాభివృద్ధి ఫలాలు పూర్తి స్థాయిలో వారి అందించగలుగుతామన్నారు. గడప.గడపకు కార్యక్రమం ద్వారా మనం అనుహ్య ఫలితాలను సాధించామన్నారు. తాము ఎన్నుకున్న ప్రజాప్రతినిధి, తమ ఇంటికి రావడాన్ని ప్రజలు ఎంతో గర్వంగా భావిస్తారన్నారు.వారిని తమ కుటుంబ సభ్యులుగా ఆదరిస్తారన్నారు.

ప్రజా ప్రతినిధులు గడప,గడపకు కార్యక్రమాల్లో బాధ్యతగా పాల్గొంటున్నందునే వారిని ప్రజలు విశేషంగా గౌరవిస్తున్నారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారామనం మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. మనకు గడప,గడపకు కార్యక్రమం అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఇది మనకు చాలా ఉపయోపడే కార్యక్రమం అన్నారు.175కి 175 సీట్లు కచ్చితంగా గెలవాలన్నారు.పనితీరు బాగుంటే ఎంఎల్‌ఏలను కొనసాగిస్తాం. కొన్ని కొట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారన్నారు. కోట్ల మంది పేదలకు మంచి జరుగుతుందన్నారు. మళ్లీ,మళ్లీ చెబుతున్నాను,కొంత మంది ఎమ్మెల్యేలు పనితీరు మార్చుకోకపోతే వారిని కొనసాగించడం కష్టమన్నారు. వారి వలన పార్టీకి నష్టమన్నారు.పార్టీకే కాదు వారికి నష్టమన్నారు. సర్వే చేసినప్పుడు మీ,మీ గ్రాఫ్‌లు బలీయంగా ఉండాలన్నారు.దీని కోసం గడపగడపకుకార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు. ప్రజలకు చేరువగా ≫2

## సమస్యలు పరిష్కరిస్తా

### జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి: పవన్


బుధవారం రైతు నేతలతో సమావేశమైన పవన్

**ముమ్మిడివరం, జూన్ 21, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ కోరారు. వారాహి విజయ యాత్రలో భాగంగా బుధవారం ముమ్మిడివరం మెయిన్‌రోడ్‌లో పెద్ద వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. నా సభలకు జనం భారీ ఎత్తున హాజరవుతున్నారని, కానీ ఓట్లు వేసే వాళ్లు తక్కువగా ఉన్నారని, ఈ సారి జనసేనకు ప్రతీ ఒక్క ఓటరు ఓటేసి అభ్యర్థులను అసెంబ్లీకి పంపిస్తే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చే అవకాశం ఉంటుందని పవన్ అన్నారు.

స్వర్గీయ జిఎంసి బాలయోగి ఈ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. బుధవారం ఉదయం స్థానిక మేధావులు, రైతులు, కార్మిక సంఘాలు వ్యాపార వేత్తలతో సమావేశం నిర్వహించినప్పుడు ఈ ప్రభుత్వం వల్ల వారు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెల్సిందన్నారు. జగన్‌ది రాజకీయ కుటుంబం ఆళ్ల తాతల నుండి రాజకీయాల్లో ఉన్నారు కోట్లు సంపాదించారు కానీ నేను రాజకీయ కుటుంబం నుండి రాలేదు నా దగ్గర కోట్లు లేవు బలగం లేదు గుండె ధైర్యం మాత్రం ఉంది. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉంది నాకు. కేంద్ర ప్రభు త్వంతో సంబంధాలు మెరుగ్గాఉన్నాయి. ఈ ప్రాంతంలో రైతు ≫2


అనంతపురంలో బుధవారం జరిగిన రైతుగర్జన సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## ప్రాజెక్టుల సాధనకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

### 26న పోలవరం వద్ద భారీగా సభ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో :** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో సీఎం జగన్ ఇద్దరూ రైతులకు ద్రోహం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండి పడ్డారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని, హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలని, సమాంతర కాలువ నిర్మించాలని, కర్ణాటకలో అప్పర్ భద్రా, నవలీ ప్రాజెక్టులను ఆపాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని, పండిన ≫6

## గిరిజన యువతితో సహజీవనం, హత్య

### హత్యకు పాల్పడిన యువకుడితో పాటు నలుగురు అరెస్టు

**పాడేరు, జూన్ 21,ప్రభాతవార్త:** ఉంటే నాతోనే ఉండు ఎక్కడికైనా వెళతానంటే చంపేస్తానంటూ సుమారు ఏడు నెలలుగా సహజీవనం చేస్తున్న యువతిని బెదిరించి హెచ్చరించినా పట్టించుకోకుండా తన ఇంటి వెళ్లడానికి యువతి బయలుదేరుతుండగా సహజీవనం చేసిన గిరిజన యువతిని చున్నీతో మెడచుట్టీ దారుణంగా హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా యువకుడు పాంగి గణపతి మరో నలుగురు సహకారంతో యువతి మృతదేహాన్ని పాతిపెట్టి పాతిపెట్టిన ప్రదేశ భాగంపై కర్రలతో మృతదేహాన్ని దహనం చేసినట్టు చిత్రీకరించి హత్యను సహజ మరణంగా చిత్రీకరించడానికి ప్రయత్నించిన యువకుడ్ని, హత్యకు సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ హత్య సంఘటన వివరాలను వెల్లడించారు. జి.మాడుగుల మండలం కోరాపల్లి గ్రామానికి చెందిన కొరాబు త్రిమూర్తి కూతురు కొరాబు బోడకొండమ్మను జి.మాడుగుల మండలం రుడిబయలు గ్రామానికి చెందిన పాంగి గణపతి ఇదివరకూ రెండు పెళ్లిళ్లు చేసుకొని ఉన్న గణపతి బోడకొండమ్మను ≫2

### అడవులదీవి కేసులో 13 మందికి యావజ్జీవం

**తెనాలి,జూన్ 21, ప్రభాతవార్త :** సామూహిక దాడి కేసులో సుదీర్ఘకాలం వాద ప్రతివాదనలు కొనసాగిన క్రమంలో తుది తీర్పుగా బుధవారం తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి 13మందికి జీవిత ఖైదు, 4గురిపై కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామంలో 2016న జూన్ 18వ తేదీన షేక్ జాస్మిన్ అనే యువతి ప్రేమాయణంలో చోటు చేసుకున్న కారణాల వల్ల ఇంట్లో పెద్దలు వేరే సంబంధం చూస్తున్న విషయాన్ని ప్రేమికుడికి ఫోన్ ద్వారా తెలియజేసి ఆత్మహత్యకుపాల్పడింది. ఈక్రమంలో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రేమికుడు షణ్ముక శ్రీసాయి, అతని ≫2

## యాసిడ్ దాడి మహిళ ఆస్పత్రిలో మృతి

### ఏలూరులో విషాద ఛాయలు



**ఏలూరు, జూన్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన యాసిడ్ దాడిలో త్రీవ గాయాల పాలై విజయవాడ మణిపాల్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఎడ్ల ప్రాంచీన బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. ప్రాంచీన తిరిగి సాధారణ స్థితికి వచ్చేందుకు ప్రభుత్వం వైద్యానికి అయ్యే ఖర్చులను పూర్తిగా తామే భరిస్తామని వెల్లడించింది. అయితే ఊహించని విధంగా గత 8 రోజులుగా మణిపాల్ ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతూ మంగళవారం తుది శ్వాస విడవడంతో ఏలూరు జిల్లాలో విషదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనలో వారి కుటుంబికులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోగా యాసిడ్ దాడికి పాల్పడిన నిందుతులను కఠినంగా శిక్షించాలని పలువురు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఏలూరులోని విద్యానగర్‌కు చెందిన ఎడ్ల ప్రాంచీన తన భర్తతో మనస్పర్ధలు వచ్చిన కారణంగా గత రెండు సంవత్సరాల నుండి ఏలూరు నగరంలోని శ్రీరామ నగర్ 9 వ రోడ్డులో ఉన్న తన పుట్టింట్లో ఉ ంటున్నారు. అమె స్థానిక బిషప్ చర్చి దగ్గర ప్రైవేట్ దంతవైద్యశాలలో రిసెప్షనిస్టగా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ≫2



హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి యోగాడేలో పాల్గొన్న దృశ్యం

# సహజీవనం, హత్య

>> మూడవ భార్యగా చేసుకోవడానికి తీసుకొని వెళ్లి కొన్నాళ్లు ఒంగోలులో కాపురం చేస్తుఉంటుండగా బోడకొండమ్మ తన తల్లిదండ్రుల ఇంటికి వద్దకు తీసుకొని వెళ్లమని అడగ్గా నిందితుడు పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ తియ్యగెడ్డ గ్రామంలో ఉన్న తన పిన్ని ఉండే గ్రామానికి ఇద్దరూ ఈనెల 14వ తేదీవచ్చారు. మృతురాలు బొడకొండమ్మ తన ఇంటికి వెళ్లిపోతానని కొరబు గణపతితో చెప్పగా దానికి గణపతి అంగీకరించకుండా నువ్వు ఉంటే నాతోనే ఉండు లేకపోతే నిన్ను చంపేస్తానని బెదిరిస్తూ హెచ్చరించాడు.దీంతో బోడకొండమ్మ ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో తన ఇంటికి వెళ్లిపోవడానికి బయలుదేరుతుండగా పాంగి గణపతి ఆగ్రహం వ్యక్తంచేస్తూ బోడకొండమ్మ చుడిధర్‌పై ఉన్న చున్నీని మెడకు చుట్టి గట్టిగా బిగించి దారుణంగా హత్య చేసాడని సిఐ సుధాకర్ తెలిపారు. దీంతో ఈ హత్యను అనారోగ్యంతో మృతి చెందినట్టు చిత్రీకరించడానికి పథకం పన్నీ జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయితీ రుడిబయలు గ్రామనికి చెందిన పాంగి శోభన్‌బాబు(21) పాంగి మహేష్‌బాబు(23), పాంగి లక్ష్మమ్మ(45),పాంగి భారతి (23) సహకారంతో గ్రామ సమీపంలో బోడకొండమ్మ మృతదేహాన్ని గొయ్యి తీసిపాతిపెట్టారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా శవాన్ని పాతిపెట్టిన పై ప్రదేశాన్ని దహనం చేసినట్టు కర్రలను ముట్టించి మృతదేహాన్ని దహనంచేస్తే ఏవిధంగా బూడిద ఉంటుదో అలాగే చిత్రీకరించారు. అనంతరం బోడకొండమ్మ గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిందని మృతురాలు తండ్రి కొరాబు త్రిమూర్తికి పాంగి గణపతి సమాచారం ఇచ్చాడు.దీంతో తండ్రి త్రిమూర్తి తన కుమార్తెను దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలించి కుమార్తె మరణంపై అనుమానం ఉందని దీనిపై ధర్యాప్తు చేయాలని పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బందితో తియ్యగెడ్డ గ్రామానికి వెళ్లి దహన సంస్కారాలుచేసిన స్థలాన్ని పరిశీలించగా శవాన్ని పాతిపెట్టి పైన కాల్చినట్టుగుర్తించి పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్‌కు ఫోన్‌లో ద్వారా సమాచారం ఇవ్వగా సిఐ స్థానిక మండల తహశీల్దార్‌ను సంఘటనా స్థలానికి తీసుకువెళ్లి తహశీల్దార్ సమక్షంతో పాతిపెట్టిని బోడకొండమ్మ శవాన్ని బయటకు తీసారు.దీంతో అనుమాన స్పదంగా పమోదుచేసిన కేసును హత్య కేసుగా నమోదు చేసి పాంగి గణపతి(30) ఈ హత్యకు సహకరించిన పైన పేర్కోన్న ఇద్దరు మహిళలు,ఇద్దరు యువకులను మొత్తం ఐదుగురును అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు.

## ఆరోగ్యవంతమైన జీవనానికి 'యోగా'

>> ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చొరవతో ఐక్యరాజ్యసమితి యోగా ప్రాధాన్యతను గుర్తించిందన్నారు.జూన్21ని అంతర్జాతీయ యోగదినోత్సవం ప్రకటించింది. ఇది భారతీయ సంప్రదాయక సాధనకు విశ్వవ్యాప్త గుర్తింపును ఇచ్చిందన్నారు. 177దేశాల్లో యోగాభ్యాసం జరుగుతుందన్నారు.తాను యోగసాధన పట్ల ఆసక్తి కలిగి ఉన్నానన్నారు.

# 'సురక్ష'లో 15 సేవలు

>> ఉండేందుకు చాలా ఉపయోగపడుతుం దన్నారు. దీని వల్ల మీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. పార్టీకి మేలు .జరుగుతుందన్నారు. అలా జరగక పోతే మార్పక తప్పని పరిస్థితులుంటాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జులై1 నుంచి అన్ని గ్రామ,వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించాని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు.ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు.నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అనుసరణగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరిఒంచడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షణను అందుబాటులోకి తీసుకుని వస్తోంద న్నారు.

ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లుతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్రమాన్ని వివరిస్తారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల ఆరీకి వినతులను కుడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్,వెరిఫికేషన్,సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అలాగే ఆయా డెస్క్‌ల్లో మండల స్థాయి అధికారులు,సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కూడా పొందుపరిచి నట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొనుగోలు అనంతరవం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ దృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు సేవలు అందిస్తారు.సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమం టున్నారు.ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమ స్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయ నుందన్నారు.ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పి స్తారన్నారు. రాష్ట్రంలోని 1,6కోట్ల కుటుంబాల వద్దకే అధికారులు వెళ్లనున్నారు.ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తా మని సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ముందుగా గుర్తింపబడిన పత్రాలకు సంబంధించిన సమస్య లను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూప డమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారు.

ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు, 26 మంది ప్రత్యేక అధి కారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సంద ర్శించనున్నారు. 2.6 లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, 1.6 కోట్లు కుటుంబాలను కలువను న్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. రెచ్చగొట్టే మాటలు, ప్రసంగా లను పట్టించుకోవద్దు.మనం ఎన్నికల సమయం లోనే రాజకీయాలు గురించి ఆలోచిస్తాం,సంక్షేమ పథకాలను లబ్ధిని అందించే విషయంలో అందరికి రాజకీయాలు,కుల,వర్గం,మతం అనే తేడాలు లేకుండా అందరికి మంచి చేస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో మనం అధికారంలోకి తిరిగి వస్తా మన్నారు.

అయితే 175కి 175 స్థానాలు ఎందుకు గెలవలేమనే దిశలో మనం పనిచేయాలన్నారు. ప్రజలను మనం నమ్ముతున్నాం,వాళ్ళు మనపై విశ్వసనీయతను పెంచుకున్నారు,ఆ దిశలోనే మనం పనిచేయాలన్నారు.మనం ప్రజల మధ్య ఉందాం,వారితో మమైకం అవుదాం,వారే మనకు బలమన్నారు.ప్రజల కోసం మనం పనిచేయాలనే లక్ష్యంతో వచ్చిన వారం, ఆ దిశలోనే మనం ముందుకు వెళ్తున్నామన్నారు. మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు.వివిధ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో అత్యంత ఉత్తేజ భరితంగా ప్రజా ప్రతినిధులకు మార్గదర్శనం చేసారు.వారితో కలిసి చలోక్తులు వేస్తూ మాట్లాడారు.



గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఎం జగన్ కొండపల్లి బొమ్మను బహుకరిస్తున్న దృశ్యం

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం సాయంత్రం బేటీ అయ్యారు. ప్రభుత్వం ఇటీవలి వరకు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పని చేసి,.పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా వెళ్లిన ప్రశాంత్‌కుమార్ మిశ్రాను గురువారం విజయవాడలో ఘనంగా సత్కరించ నున్నది. ఈ సందర్భంగా ప్రముఖులకు విందును ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాల్సిందిగా సిఎం జగన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానిం చారు. దాదాపు గంట పాటు సిఎం జగన్, గవర్నరుల నడుమ భేటీ జరిగినట్లు సమాచారం. వర్తమాన సామాజిక, రాజకీయ పరిస్థితులు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వారి మధ్య సంభాషణ కొనసాగినట్లు చెబుతున్నారు.ఇటీవల ఉద్యోగులకు సిపిఎస్ రద్దు, ప్రత్యామ్నయంగా జిపిఎస్ విధానం అమలు,సుమారు 10వేల మంది ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితరంశాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులు టెన్త్, ఇంటర్ తరగతుల్లో సాధించిన ప్రగతి గురించి సిఎం జగన్ గవర్నర్‌కు వివరించారు.

నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన ఇంటినుంచి సిఎం జగన్ రాజ్‌భవన్‌కు చేరుకొగానే ఆయనకు అక్కడి సిబ్బంది నుంచి స్వాగతం లభించింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో బేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ ఘనంగా సన్మానించి, కొండపల్లి ఎనుగు అంబారీ బొమ్మను బహుకరించారు.

## హైకోర్టుకు హాజరైన సిఆర్డీఎ కమిషనర్

**విజయవాడ,జూన్21, ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టుకు చేరుకునే రహదారుల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు అంశంపై వివరణ ఇచ్చేందుకు సీఆర్డీఏ కమీషనర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి హాజర య్యారు.హైకోర్టు ఉద్యోగ సంఘ ప్రతినిధి వర్గాల సమాచారాన్ని అనుసరించి విజయవాడ నుంచి హైకోర్టుకుచేరుకునే సీడ్‌యాక్సెస్ రోడ్డులో మాత్రమే వీధిదీపాలు ఏర్పాటు చేసారని న్యాయస్థానంలో దాఖలైన పిటిషన్‌లో ఫిర్యాదు పేర్కొన్నారు.అయితే గుంటూరు,మంగళగిరి నుంచి హైకోర్టుకు చేరుకునే రహదారుల్లో దీపాలు ఏర్పాటు చేయలేదని అభియోగించారు.వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,సురక్షితమైన రహదారుల నిర్మాణం, భద్రత చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించా లని కోరారు.ఈ కేసు విచారణ సందర్భంలో వివరణ ఇచేందుకు సీఆర్డీఏ కమీషనర్ వివేక్ యాదవ్ హైకోర్టు హాజరయ్యారు,.ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ వీధి దీపాల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికు 95శాతం పూర్తయిం దని తెలిపారు.కమీషనర్‌కు కోర్టు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.దీనిపై హైకోర్టు జస్టిస్ డి,రమేష్ స్పందిస్తూ, తమ ముందు హాజరు కావాలని కమీషనర్‌ను ఆదేశించాకే పనుల్లో పురోగతి కనిపించిందన్నారు.ఈ కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 187359
2nd Prize Rs.7000/- 69049
3rd Prize Rs.3500/-
22773 25338 28528 34243 42181
48571 50188 52986 65427 79961
4th Prize Rs.200/-
0562 0698 1252 2707 2962 3942 4056
4490 4521 8353
5th Prize Rs.100/-
0180 0387 1122 1300 1985 4205 5238
5530 5760 9199
6th Prize Rs.50/-
0534 2165 3796 5007 6391 7829 9562
0535 2192 3919 5028 6891 8072 9675
0586 2221 3930 5124 6896 8132 9690
0604 2533 3959 5194 6905 8248 9691
0632 2623 3990 5240 6961 8283 9722
1002 2898 4391 5243 6972 8373 9779
1052 3041 4409 5246 7006 8388 9790
1164 3098 4588 5268 7140 8670 9806
1545 3100 4591 5465 7289 8703 9933
1593 3289 4592 5541 7344 8757 9992
1748 3296 4661 5575 7397 8902
1868 3427 4711 5629 7533 8956
1874 3483 4738 5727 7615 8968
2016 3500 4771 6100 7620 9135
2064 3635 4929 6336 7779 9407

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 336337
2nd Prize Rs.7000/- 97308
3rd Prize Rs.3500/-
00272 04260 19868 20797 31988
34353 37072 39724 45399 58885
4th Prize Rs.200/-
0842 1705 2505 2569 3830 4809 5679
6789 7154 9967
5th Prize Rs.100/-
1506 2267 2590 3311 3726 6092 6150
6257 7673 9107
6th Prize Rs.50/-
0152 1960 3328 4593 5660 7152 8538
0290 2126 3400 4778 5835 7484 8772
0474 2156 3465 4786 5845 7537 9006
0576 2224 3507 4841 5896 7590 9183
0621 2333 3595 4905 5993 7592 9268
0717 2493 3665 4907 6124 7714 9540
0871 2706 3763 4930 6225 7722 9620
1185 2869 3799 4998 6331 7780 9844
1347 2870 4234 5032 6371 7817 9920
1398 2880 4238 5049 6478 7909 9941
1419 2909 4371 5068 6664 7927
1436 3007 4401 5084 6755 7931
1482 3115 4514 5295 6886 8033
1583 3237 4518 5451 7003 8510
1687 3292 4521 5587 7066 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689297
2nd Prize Rs.7000/- 90552
3rd Prize Rs.3500/-
00897 02533 47735 52369 60004
67009 70169 86973 93080 97855
4th Prize Rs.200/-
1541 1693 2167 3119 3505 6118 6277
6398 7514 9341
5th Prize Rs.100/-
2685 2880 3441 3765 3874 5181 5326
6830 8363 8608
6th Prize Rs.50/-
0162 1525 3761 5513 6782 7661 8918
0191 1660 3763 5523 6862 7724 9082
0212 1736 3863 5557 6928 7879 9346
0474 1753 3940 5647 6929 7902 9484
0513 1785 4290 5784 6933 8016 9689
0686 1856 4380 5809 6941 8075 9748
0709 2009 4526 5964 7048 8229 9753
0776 2122 4605 5987 7052 8256 9850
0858 2454 4620 5992 7197 8405 9918
0978 2627 4665 6102 7287 8475 9987
1168 2877 4688 6218 7370 8505
1310 3103 4802 6230 7444 8539
1446 3380 4838 6408 7466 8607
1450 3541 4894 6418 7546 8757
1461 3588 5141 6576 7613 8879

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 263415
2nd Prize Rs.7000/- 15186
3rd Prize Rs.3500/-
04944 12439 20397 55682 63470
63714 78965 89786 94977 97960
4th Prize Rs.200/-
2007 2618 2717 2882 5544 6675 7063
8161 8997 9469
5th Prize Rs.100/-
0293 0640 3304 4280 4766 6979 7524
9137 9139 9712
6th Prize Rs.50/-
0038 1691 3669 5069 6122 7710 9095
0106 1767 3688 5080 6149 7729 9126
0259 2199 3930 5264 6169 7749 9132
0393 2478 3969 5317 6221 7771 9478
0442 2520 3981 5347 6279 7887 9586
0611 2685 3998 5721 6370 8036 9686
0662 2801 4149 5729 6385 8069 9714
0663 2844 4358 5736 6661 8076 9894
0721 2852 4424 5793 6810 8153 9908
0774 3040 4522 5814 6913 8317 9918
1031 3053 4541 5871 6977 8538
1340 3198 4605 5921 7318 8558
1434 3398 4661 5936 7444 8572
1526 3494 4920 6043 7572 8772
1547 3556 5032 6110 7679 9035

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 954243
2nd Prize Rs.7000/- 64984
3rd Prize Rs.3500/-
06193 11684 27100 44644 48775
48877 51302 57802 67231 79690
4th Prize Rs.200/-
0858 3416 3629 4684 6027 7033 7342
7728 7840 9842
5th Prize Rs.100/-
0155 1380 1525 3752 3851 4087 5952
6888 7591 8500
6th Prize Rs.50/-
0083 1270 2452 4692 5933 7618 9186
0095 1299 2611 4831 6118 7657 9220
0282 1409 2813 4908 6148 7705 9392
0329 1422 2988 4996 6168 7751 9484
0410 1509 3007 5024 6246 7927 9541
0438 1714 3126 5074 6615 7966 9570
0454 1787 3184 5225 6620 8308 9579
0615 1866 3265 5343 6695 8331 9673
0621 2030 3628 5402 6846 8410 9810
0679 2059 3643 5444 6873 8419 9987
0805 2160 3916 5499 7113 8547
0811 2306 4016 5566 7157 8610
1100 2380 4034 5614 7378 8929
1171 2420 4085 5823 7421 9072
1255 2445 4681 5840 7586 9130

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 462782
2nd Prize Rs.7000/- 43160
3rd Prize Rs.3500/-
05768 12331 15952 16428 46526
53231 53965 63234 85594 87567
4th Prize Rs.200/-
0511 0847 1211 1338 2676 2972 4082
4233 6426 6472
5th Prize Rs.100/-
0454 0920 2681 4462 4581 5642 6863
7032 9015 9236
6th Prize Rs.50/-
0149 1478 2674 3930 6037 7331 9124
0216 1491 2760 4029 6106 7402 9136
0236 1564 2883 4332 6349 7424 9204
0356 1578 2950 4384 6361 7570 9329
0528 1677 3098 4668 6415 7963 9440
0591 1909 3118 4738 6478 8003 9561
0660 1922 3197 4968 6594 8259 9616
0726 1956 3369 5044 6738 8329 9638
0751 2296 3386 5289 6745 8608 9680
0807 2392 3424 5362 6998 8667 9726
0826 2409 3451 5459 7002 8726
1337 2474 3622 5531 7064 8738
1372 2478 3798 5555 7108 8907
1455 2607 3852 5660 7251 9087
1465 2654 3921 6013 7276 9116

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 667765
2nd Prize Rs.7000/- 46697
3rd Prize Rs.3500/-
00803 02496 12850 16736 23942
24826 29648 61589 67691 90379
4th Prize Rs.200/-
0923 2905 3071 3153 3999 5877 6412
6647 8603 8674
5th Prize Rs.100/-
2107 2224 2448 4839 5346 6306 7482
7872 7977 8962
6th Prize Rs.50/-
0140 1464 3405 4968 6525 7776 9447
0193 1475 3480 5044 6560 8018 9499
0201 1644 3568 5128 6577 8056 9654
0320 1734 3713 5206 6614 8059 9655
0432 2045 3736 5338 6715 8108 9701
0492 2425 3818 5462 6745 8152 9743
0500 2536 3887 5620 6753 8164 9790
0521 2594 4283 5639 6809 8309 9830
0656 2739 4484 5680 6933 8365 9846
0935 3101 4513 5755 7234 8394 9848
1004 3143 4601 5944 7311 8662
1157 3177 4678 6138 7392 8887
1203 3221 4684 6374 7425 9110
1263 3244 4881 6449 7556 9395
1284 3361 4935 6481 7746 9406

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 583634
2nd Prize Rs.7000/- 72853
3rd Prize Rs.3500/-
35711 40798 42997 57189 65995
74715 90044 98121 99158 99211
4th Prize Rs.200/-
0179 1545 2117 2553 4406 6130 6327
6671 6701 9558
5th Prize Rs.100/-
0010 1303 1804 2475 2860 2931 3194
5305 7120 9139
6th Prize Rs.50/-
0013 1380 2773 4150 6216 8024 8853
0076 1409 2803 4180 6347 8045 8980
0196 1424 2809 4232 6371 8092 9016
0206 1454 2859 4267 6495 8212 9230
0406 1491 2895 4558 6636 8234 9339
0425 1576 2898 4636 6666 8322 9362
0511 1668 2958 4646 6673 8332 9577
0694 1720 3001 4909 6769 8397 9656
0719 1880 3045 5079 6905 8459 9910
0755 1940 3266 5221 6975 8609 9946
0911 2184 3305 5263 7028 8617
0998 2409 3682 5572 7086 8728
1188 2495 3789 5923 7175 8760
1234 2500 3973 5981 7486 8777
1378 2753 4133 6126 7977 8797

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 227938
2nd Prize Rs.7000/- 52515
3rd Prize Rs.3500/-
21864 26635 33660 37881 55226
69355 72806 79606 83907 92679
4th Prize Rs.200/-
2093 2107 2300 3118 3422 3898 3934
5646 8880 9595
5th Prize Rs.100/-
1382 4604 4744 5349 6420 6749 7225
7400 9560 9624
6th Prize Rs.50/-
0171 1951 3728 5081 6713 7684 8675
0257 2073 3752 5140 6720 7729 8865
0519 2362 3781 5142 6743 7752 8873
0692 2372 3797 5348 6902 7902 8919
0963 2442 3816 5376 6907 7903 8987
1367 2664 4153 5876 6910 7957 9373
1399 2721 4460 6009 6956 7961 9517
1454 2868 4532 6198 7066 8158 9525
1533 2869 4550 6327 7104 8282 9695
1552 2981 4637 6375 7274 8303 9790
1589 3034 4701 6384 7305 8322
1630 3066 4803 6519 7307 8456
1762 3132 4812 6537 7460 8464
1787 3343 4817 6655 7480 8471
1903 3572 4874 6676 7651 8564

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 736161
2nd Prize Rs.7000/- 78227
3rd Prize Rs.3500/-
28338 37929 41379 44486 54289
61109 70829 71390 79281 91873
4th Prize Rs.200/-
0055 1565 1724 2125 3256 3754 3777
5026 7137 9020
5th Prize Rs.100/-
0196 0329 1377 3806 4686 4901 5377
6134 6280 7178
6th Prize Rs.50/-
0098 1856 3199 5083 6036 7942 9384
0466 1858 3208 5168 6095 7962 9407
0584 1890 3991 5170 6318 8027 9426
0607 2152 4126 5228 6338 8035 9549
0957 2204 4138 5263 6445 8230 9615
1129 2266 4365 5266 6557 8516 9664
1135 2362 4546 5401 6618 8553 9785
1185 2377 4785 5493 6722 8895 9801
1229 2420 4849 5530 6969 8909 9831
1235 2509 4863 5560 7268 9032 9939
1392 2551 4895 5664 7371 9049
1563 2818 4944 5696 7446 9055
1711 3051 5030 5750 7556 9073
1742 3075 5066 5856 7670 9189
1766 3152 5080 6006 7694 9258

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 454362
2nd Prize Rs.7000/- 87200
3rd Prize Rs.3500/-
19827 21534 32337 32610 43774
54872 65171 76710 87649 98347
4th Prize Rs.200/-
0043 1668 2400 4573 5509 6835 7899
7939 7965 9147
5th Prize Rs.100/-
0563 1970 2507 2913 3327 3371 4192
5102 5510 7389
6th Prize Rs.50/-
0008 1541 2884 4380 6525 7984 9391
0071 1765 2987 5008 6601 8044 9517
0127 1821 2998 5087 6720 8202 9557
0276 2043 3120 5122 6729 8216 9591
0577 2252 3158 5154 6803 8404 9716
0675 2318 3325 5799 6894 8536 9741
0802 2338 3422 5903 7069 8638 9764
0809 2376 3649 5932 7114 8893 9858
0879 2534 3765 6004 7202 8908 9982
0902 2545 3784 6010 7207 8968 9988
1027 2561 3824 6083 7215 9034
1214 2604 3951 6086 7279 9124
1295 2746 3973 6443 7669 9202
1420 2769 4009 6458 7823 9366
1496 2874 4095 6466 7902 9389

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 929514
2nd Prize Rs.7000/- 42389
3rd Prize Rs.3500/-
18925 29746 31642 42841 53905
64251 75465 86416 86892 97641
4th Prize Rs.200/-
0708 0726 2875 2980 4044 4075 6142
7860 8240 9260
5th Prize Rs.100/-
0956 1484 2165 2192 2498 3738 4761
6675 8042 8358
6th Prize Rs.50/-
0120 1331 3056 4992 6788 8207 9445
0193 1417 3111 5030 6793 8244 9545
0215 1439 3118 5048 6817 8287 9557
0272 1672 3181 5056 7012 8328 9570
0461 1767 3375 5131 7061 8387 9629
0490 1791 3841 5672 7113 8515 9798
0625 1916 3931 5760 7175 8560 9846
0639 2088 4017 5782 7247 8710 9876
0644 2136 4058 5880 7318 8812 9920
0775 2280 4193 6129 7362 8965 9979
0874 2285 4270 6297 7502 9081
0963 2333 4309 6335 7608 9210
1018 2638 4819 6540 7814 9371
1157 2757 4874 6653 7818 9397
1325 2928 4887 6704 7903 9432

# సమస్యలు పరిష్కరిస్తా

>> లకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాలు ధాన్యాగారంగా పేరు ఉందని, రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలకు కూడా ఈ ప్రాంత వాసులు కడుపు నింపుతున్నారని , మీ రుణం తీర్చుకోలేదని అన్నారు. 2008 నుండి రాజకీయాల్లోకి వచ్చానని ఈ స్థాయికి రావడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం రైతులు కంట కన్నీరు పెట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి కుటుంబం అన్ని రంగాల్లో అవినీతిమయంగా మారిందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కనీసం మంచినీటి సౌకర్యం అందించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు.

మహారాష్ట్రలో చెరకు రైతులకు శరత్ పవర్ అండగా నిలిచారని కానీ ఇక్కడ రైతులను ప్రభుత్వమే అన్ని విధాలుగా ఇబ్బందులు పెడుతుందని దుయ్యబట్టారు. సమర్థత తెగువ కలిగిన మహిళలు యువత ఈ కోనసీమలో ఎక్కువగా ఉన్నారని వారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన విమర్శలు వల్ల కొంతమంది వైఎస్సార్సీ పెద్దలకు ఇబ్బంది కలుగుతుందని తాను చేసిన ఆరోపణలను లెక్కల రూపంలో చూపెట్టి తీరుతానని పవన్ సవాల్ విసిరారు. ఈ సమావేశం అనంతరం ముమ్మిడివరంలో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పితాని బాలకృష్ణ, పలువురు జిల్లా నాయకులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో మృతి

>> ఈమె సోదరి సౌజన్య కూడా భర్తతో గొడవ పడి పుట్టింట్లో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది.అయితే స్థానిక వన్ టౌన్ ప్రాంతానికి చెందిన బోడ నాగ సతీష్ అలాయాస్ సాగర్ అనే వ్యక్తి సౌజన్యతో పరిచయం పెంచుకుని తరచూ ఇంటికి వస్తుండేవాడు.దీన్ని గమనించిన ప్రాంచిన తమ ఇంటికి రావద్దని తమ చెల్లెలి జోలికి రావద్దని బోండ నాగ సతీష్ ను మందలించింది.దీంతో తమకు అడ్డుగా ఉన్న ఫ్రాంచీనను అంతమొందించాలని బోడా నాగ సతీష్ భావించాడు.ఇందులో భాగంగానే ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీకి చెందిన బెహరా మెహన్,బూడాద ఉషాకిరణ్ లను సతీష్ సంప్రదించాడు. ప్రాంచీనపై యాసిడ్ చేస్తే డబ్బు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. అనుకున్నదే తడువుగా వీరు ముగ్గురు కలిసి ఏలూరునకు చెందిన ఖాజా అనే వ్యక్తి వద్ద నుంచి గాఢ సల్ఫ్యూరిక్ యాసిడ్ కొనుగోలు చేశారు.ఈ నెల 13 న రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రాంచీన డెంటల్ ఆసుపత్రికి విధులు ముగించుకుని మోపెడ్ పై ఇంటికి వస్తున్న విషయాన్ని బొడా నాగ సతీష్ సెల్ ఫోన్ ద్వారా బెహరా మెహన్,ఉషా కిరణ్‌లకు చేరవేశాడు.దీంతో ఫ్రాంచీన రాక కోసం వీరిద్దరూ చీకట్లో చెట్ల పొదల్లో మాటు వేసి ఉండి అప్పటికే సిద్ధం చేసుకున్న యాసిడ్‌ను ప్రాంచీన శరీరంపై పోసి అక్కడి నుండి టూ వీలర్‌పై పరారయ్యారు.యాసిడ్ దాడిలో త్రీవంగా గాయపడిన బాధితురాలు ప్రాంచీన అతి కష్టం మీద ఇంటికి చేరి జరిగిన విషయాన్ని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, ఏలూరు జిల్లా ఎస్పి డి మేరీ ప్రశాంతి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన చేరుకుని బాధితురాలని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని మణిపాల్ హాస్పటల్‌కి తరలించారు.ఏలూరు రేంజ్ డీఐజీ,ఎస్పీల అధ్వర్యంలో పోలీసులు ఎనిమిది బృందాలుగా ఏర్పాడి నిందుతులను పట్టుకునేందుకు ముమ్మరంగా గాలించి కేవలం 24 గంటల వ్యవధిలో ముగ్గురు నిందుతులను పోలీసులు ఏలూరులో అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.దర్యాప్తులో మరో ముగ్గురు మొత్తం ఆరుగురు పట్టుబడిన ముద్దాయిలపై రౌడీషీట్ తెరుస్తామని ఎస్పి మేరి ప్రశాంతి చెప్పారు.ఈ నేపధ్యంలో అప్పటినుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రాంచీన బుధవారం మృతి చెందింది.

# 13 మందికి యావజ్జీవం

>> స్నేహితులు పవన్‌లు జాస్మిన్ ఇంటికి రాగా, జాస్మిన్ మృతికి ఆ యువకులే కారణమంటూ స్థానికంగా ఉన్న వారు ఆ ఇరువురిని చెట్టుకు కట్టేసి దాడి చేశారు. ఈ దాడిలో షణ్ముక శ్రీసాయి మృతి చెందాడు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం రేకెత్తించింది. అప్పటి నిజాంపట్నం సిఐ పెంచలరెడ్డి ప్రాథమిక దర్యాప్తు అనంతరం 21మందిని నిందితులుగా పేర్కొంటూ చార్జిషీటు దాఖలు చేశారు.

వారిలో షేక్ సైదుల్లా, షేక్ ఆసిఫ్, షేక్ నాగూర్‌బాషా, షేక్ ఫజల్, షేక్ ఖాదర్, షేక్ మహ్మద్ ఖాజా, షేక్ మౌలాలి, షేక్ ఖలీలుల్లా, షేక్ మీరా, షేక్ నూరుల్లా, షేక్ బుడా, షేక్ జుబ్బార్, షేక్ జైనుల్లా, షేక్ జైబున్నాసియా, షేక్ కౌసర్‌బి, షేక్ సులేమా, షేక్ మాలిన్‌బి, షేక్ అబ్దుల్ గౌస్, షేక్ నజమ్, షేక్ అబిబుల్లా, షేక్ కాలేషావలిలను నిందితులుగా పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాట్ల మోహన్‌రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. సుమారు ఏడు సంవత్సరాల పాటు వాద ప్రతివాదనలు కొనసాగిన కేసులో 13మందికి జీవితఖైదు విధిస్తూ తెనాలి 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి తీర్పు వెల్లడించారు. ఈ కేసు విచారణలోఉండగా, నలుగురు నిందితులు మృతి చెందారు. మరో నలుగురిపై నేరం రుజువు కాకపోవడంతో వారిపై కేసును కొట్టివేశారు.

## వారం - వర్జ్యం

**22-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర

చవితి మ.12-35; ఆశ్లేష రా.02-08
వర్జ్యం మ.01-43 ల 03-29
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విశేష వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. చర్చలు వాయిదా.

**మకరం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## ఎఎన్‌యు జాబ్‌మేళాకు అమెజాన్, విప్రో, బైజూస్ రాక

### ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్21, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో నేడు, రేపు జరుగనున్న మెగా జాబ్‌మేళాకు గ్లోబల్ కంపెనీలుగా ఉన్న అమెజాన్, విప్రో, బైజూస్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తున్నాయని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పేర్కొన్నారు. జాబ్‌మేళాకు 100కి పైగా కంపెనీలు రానున్నాయని వాటిల్లో దాదాపు 16వేల ఉద్యోగాలు ఉన్నట్లు వివరించారు. వీటిల్లో 10వేల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరాలను వెల్లడించారు. ఈ జాబ్‌మేళాకు వర్సిటీ విద్యార్థులతో పాటు, అనుబంధ కళాశాలల విద్యార్థులు, రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులుగా ఉన్న వారు, ఉద్యోగాలు అవసరమైన వారు జాబ్‌మేళాకు హాజరుకావచ్చునని ఇక్కడ అన్ని రకాల ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. ఈ జాబ్‌మేళాను ప్రతీఏడాది నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ జాబ్‌మేళాను ఉదయం 10గంటలకు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ప్లేస్‌మెంట్ సెల్, హెచ్‌ఆర్‌డి, సిడిఇల డైరెక్టర్ డాక్టర బట్టు నాగరాజు మాట్లాడుతూ సిసిఐ సీనియర్ డైరెక్టర్ అయ్యల రెడ్డి కిరణ్ బాబు సహకారంతో ఈజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు వచ్చే అభ్యర్థుల కోసం అన్ని రకాల మౌలిక సదు పాయాలు కల్పించామన్నారు.

ఏయే కంపెనీలు వస్తున్నాయి, వాటిల్లో ఉన్న ఉద్యోగాల సంఖ్య, ఉద్యోగాలకు అవసరమైన అర్హతలకు సంబందించి నోటీస్‌బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ అండ్ మెకానికల్, ఇసిఇ అండ్ ఈఈఈ/ఎన్ఐడి బ్లాక్‌లలో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 10వేల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జాబ్‌మేళాకు రిజి స్ట్రేషన్ ఫీజు లేదని, నేరుగా అభ్యర్థులు వారికి అర్హతలున్న కంపెనీల వద్దకు నేరుగా వెళ్ళి ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చునన్నారు. అభ్యర్థులు చాలా మందికి చాలారకాల ఉద్యోగాలకు అర్హతలు ఉంటాయని ఎక్కువ బయోడేటాలు వెంటతెచ్చుకో వాలని సూచించారు.

### శ్రీవాణి ట్రస్ట్ నిధుల ఆరోపణలపై

## దైవసన్నిధిలో ప్రమాణానికి రండి

### బోర్డు సభ్యుడు పోకల



**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్ దర్శన టిక్కెట్లపై ఆరోపణలు చేస్తున్న వాళ్ళు ఎవరైనా దైవ సన్నిధిలో ప్రమాణానికి సిద్ధమా అంటూ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ సవాల్ విసిరారు. ప్రతిపైసాకు ఆధారాలున్నాయి. టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ ట్రస్ట్ నడుస్తుంది. ఆరోపణలు చేసేవాళ్ల ఆలయ మహాద్వారం వద్ద ప్రమాణానికి సిద్దంగా రావాలని, లేకుంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీవాణి ట్రస్ట్‌కుప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్‌ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయన్నారు . టిటిడి నుంచి ఒకరూపాయి కూడాపక్కదారి పట్టించే ప్రసక్తేలేదని వివరించారు. శ్రీవాణితో బాటు ఇతర ఏ ట్రస్టుల్లో అయినా అవినీతి జరుగుతోందనే అనుమానం ఉంటే ఎవరైనా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులు, ఈ నిధులతో నిర్మిస్తున్న, నిర్మించిన, నిర్మించబోయే ఆలయాల వివరాలు పూర్తిగా టిటిడి వెల్లడిస్తున్నా, కొందరు పదేపదే ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

### మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షా

## ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మోడల్ స్కూళ్ల (ఏపీఎంఎస్) ఆరో తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలు (ఏపీ ఎమ్‌సెట్) విడుదలయ్యాయి.2023-24 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి (ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశాల కోసం జూన్ 11న పరీక్ష నిర్వహించింది.తాజా అధికారులు ఈ పరీక్ష ఫలితాలను ప్రకటించారు.ఈ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకుని సీట్లు కేటాయిస్తారు.ఈ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. కేవలం 10రోజుల వ్యవధిలో ఏపీఎంఎస్ ఆరో తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహించారు.

# షార్‌లో చంద్రయాన్-3 ప్రయోగానికి ముమ్మర ఏర్పాట్లు



## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో సన్నాహాలు

**శ్రీహరికోట (తడ), జూన్ 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. అన్నీ అనుకూలిస్తే ఇక్కడి సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఎల్‌విఎం-3 రాకెట్ ద్వారా జూలై 12న ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఇప్పటికే చంద్రయాన్-3కి సంబంధించిన వివిధ పరీక్షలు, పరిశోధనలు పూర్తయ్యాయి. గతంలో రెండుసార్లు ఇస్రో చంద్రయాన్‌ను ప్రయోగించి ఉంది. గ్రహాల అన్వేషణకు పదేపదే ఉపగ్రహాలు రూపొందించి ప్రయోగించడం ఇస్రో శాస్త్రవేత్తలకు కొత్త కాదు. ఇటీవల శ్రీహరికోట నుంచి విభిన్న తరహా రాకెట్లను విజయవంతంగా ప్రయోగించగలిగారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్, పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్, జియో సింక్రనస్ లాంచ్ వెహికల్, ఎల్‌విఎం3 భారీ రాకెట్లు షార్ నుంచి ప్రయోగించి ఉన్నారు. ప్రస్తుతం ఎల్‌విఎం3ని చంద్రయాన్-3 కోసం రూపొం దించారు.

**ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ రాక**

శ్రీహరికోటకు ఇస్రో ఛైర్మన్ కె.సోమనాథ్ చేరుకున్నారు. రాకెట్ ప్రయోగ సన్నాహాలు పర్యవేక్షించడమే కాకుండా వివిధ విభాగాల ఇస్రో డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎంతో కీలకమైన ప్రయోగం కావడంతో ఏమాత్రం ఏమరుపాటు లేకుండా ఎల్‌విఎం3 ద్వారా చంద్రయాన్-3ని నిర్ణీత కక్ష్యకు చేర్చడం ఇస్రో లక్ష్యంగా ఉంది. ఇదిలావుంటే చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని షార్‌కు తీసుకొచ్చి ఎన్నో కీలక పరీక్షలు నిర్వహించిన తర్వాత ప్రస్తుతం అందరి దృష్టి ఎల్‌విఎం3 రాకెట్ నిర్మాణంపై పడింది.

# శుకబ్రహ్మాశ్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగా తరగతుల్లో పాల్గొన్న శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి

## ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదు: ఆశ్రమ పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త:** మనిషికి ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదని తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో ప్రత్యేకంగా ప్రతి రోజూ యోగా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్‌కుమార్‌లు హాజరయ్యారు. వారు ప్రతి రోజూ యోగా తరగతులకు హాజరై శిక్షణ పొందుతున్నారని ఆశ్రమ పీఠాధిపతి వివరించారు. ఈ ప్రాంతంలో ఆశ్రమం నిర్వహిస్తున్న యోగా తరగతులకు విశేష స్పందన వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి పూజ గురువు విద్యాస్వరూపానందగిరి స్వామి పరమాత్మనందస్వామీజి యోగగురువులు మార్కండేయులు, భాస్కర్‌లకు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి ప్రముఖులు, న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు,రాజేశ్వరరావు,సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి మండలంలో...**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాల్లోని పలు ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఏర్పేడు మండలంలోని బండారుపల్లి పంచాయతీ పరిధిలో గల అమృతసరోవర్ వద్ద యోగా దినోత్సవంను నిర్వహించారు. ఇక్కడ ఉపాధి హామీ పథకం కూలీలకు,గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులకు యోగా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస్ ప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అముదూరు పెరుమాళ్, ఈశ్వరయ్య, ఫిల్డ్ అసిస్టెంట్స్ రవిచంద్ర, వెంకటేష్, మునేంద్ర వర్మ, రవీంద్రుడు, బాలాజీరావు, అవిలాలదేవరి, సిసి భాను,గురు,చందుల పర్యవేక్షణలో నిర్వహించారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని అటవీశాఖ రేంజి పరిధిలోని చింతల పాళెం, నర్సరీయందు నిర్వహించారు. అటవీక్షేత్రాధికారి పి.లోకేష్, సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీట్ అధికారులు, సెక్షన్ అధికారఉలు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# జనసేన రైతు, మహిళా నేతలతో పవన్ సమావేశం

**ముమ్మిడివరం/కాట్రేనికోన, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాల సమస్యలు పరిష్కారం కోసం జనసేన ప్రయత్నం చేస్తుందని జనసేన అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం ముమ్మిడివరం మండలం కొమనాపల్లిలోని ఒక ప్రైవేటు గెస్ట్ హౌస్‌లో రైతు, కార్మిక సంఘాలు, వాణిజ్య విభాగాల ప్రతినిధులతో పవన్ ముచ్చటించారు. ఆయా రంగాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ముందు ఏకరువు పెట్టారు. ఆ తర్వాత జనసేన వీర మహిళలతో మాట్లాడారు. కుటుంబ సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన మహిళలు జనసే వాణిని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముమ్మిడివరంలో బహిరంగ సభకు బయలుదేరారు. ఈయన వెంట జనసేన నాయకులు , అభిమానులు, ర్యాలీగా వెళ్లారు.

# అంగరంగవైభవంగా పానగల్ గంగమ్మ జాతర



## పాడిపంటలతో కాపాడు తల్లి!

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పానగల్‌లో వెలసిన గంగమ్మ తెట్టురాయి వద్ద బుధవారం జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ఆధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తున్న పుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. బుధవారం పానగల్ జాతరలో ఎటు చూసినా గుంపులు గుంపులుగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర సంబరాలను నిర్వహించటంలో కమిటి నిర్వాహకులు వారి సిబ్బంది ప్రణాళికా బద్దంగా వ్యవహారించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారెను అందించటం ప్రత్యేకతగా ఉంది. అయితే ఈ ఏడాది అలంకారాలు వేయి కళ్లు అయినా చాలవన్నట్లు ఆకట్టుకున్నాయి. పూల మాలల సోయగాలు వర్ణించనలవి కాదు. మంగళవారం రాత్రి స్థావరం వద్ద చక్కగా గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని అలంకరించారు. కన్నులు మిరుమిట్లు గొల్పు విధంగా అమ్మవారిని తీర్చి దిద్ది ముసుగు తీసి బలి సమర్పించారు. సాధారణంగా తిరుపతి జాతర తరువాత పానగల్‌లో జాతర నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో జాతరను నిర్వహించారు. గతంలో జాతరను వృద్ధ తరం నిర్వహించే వారు. ప్రస్తుతం జాతరను యువతరం నిర్వహిస్తున్నారు. దాంతో ఉత్సాహంతో పాటు భక్తి భావం వెల్లి విరుస్తుంది. మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు సాగింది. జాతర సందర్భంగా పానగల్‌లోని పొన్నాలమ్మగుడి వరకు రోడ్డుకిరువైపులా విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేశారు.

**స్థావరం వద్ద మొక్కులు తీర్చుకున్న భక్తులు:**

పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టణానికి చెందిన కమిటి అధ్యక్షుడు సారె ఉభయదారులుగా అందజేశారు. ఈ సారెతో అమ్మవారిని ముస్తాబు చేశారు. సప్పరాన్ని తయారుచేయుటకు నిర్వాహకులు తమిళనాడు నుంచి ప్రత్యేక నిపుణుల్ని రప్పించారు. అలాగే అమ్మవారిని స్థానికంగా ఉన్న ఆలయంలో స్వామి అమ్మవార్లను అలంకరించే రాజేష్ సలహాతో ముస్తాబు చేశారు. రాత్రంతా నిర్ణీత ప్రాంతాల్లో పర్యటింపజేసిన గంగమ్మను ఉదయం 8గంటల ప్రాంతంలో స్థావరమైన గంగమ్మ తెట్టురాయి వద్ద ప్రతిష్టించారు. ఇక్కడ భక్తులు భారీఎత్తున మొక్కులు తీర్చుకున్నారు. పలువురు వేయి కళ్ళదత్తల్ని నెత్తిన పెట్టుకొని మొక్కులు తీర్చుకోగా మరి కొందరు వేపాకు చీరలు ధరించి అమ్మవారి కృపా కటాక్షాలు ప్రసాదించాలని మొకరిల్లారు. జాతర సంబరాల నిర్వహణలో కమిటి గౌరవాధ్యక్షులు ఆర్కాటుముత్తు, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్ యాదవ్,మధు, కోశాధికారి అత్తిరాల మోహన్, సహాయ కార్యదర్శులు అత్తిరాల శ్రీరాములు, బాలమురళి,కార్యవర్గ సభ్యులుపుణ్యం ఢిల్లికుమార్, మేకలసుధీర్, సుబ్రమణ్యం రెడ్డి పర్యవేక్షిం చారు. వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్కాటు ముత్తు వారి సహచరులు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# విశ్వనేతగా గణుతికెక్కిన ప్రధాని మోడీ

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్




బహిరంగ సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్

**కావలి (నెల్లూరు), జూన్ 21 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల సేవా సుపరిపాలన పట్ల ప్రపంచంలోనే విశ్వ లీడర్‌గా పేరు ప్రఖ్యాతలు గడించిన ఘనత మన ప్రధానిదేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణం మున్సిపల్ క్రీడా మైదానంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం మోడీ 9 ఏళ్ల సుపరిపాలన పేదల సంక్షేమం మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అమెరికాలో ఇటీవల జరిగిన సర్వేలో ప్రపంచ వ్యాప్తంగా 67 శాతం మంది ప్రజలు మన ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు ఇచ్చి విశ్వ లీడర్‌గా గుర్తింపు పొందడం భారతదేశ ప్రజల గర్వకారణమన్నారు. నేడు ప్రపంచంలో టెర్రరిజం, తదితర సంఘటనలు ఎక్కడ జరిగినా మన ప్రధాని నరేంద్ర మోడీని సలహాలు, సంప్రదింపులు అడిగే స్థాయికి గుర్తింపు పొందారన్నారు. ఈ ఘనత నరేంద్ర మోడీతో పాటు 130 కోట్ల ప్రజలదన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో శాంతి చర్చలే ఏకైక మార్గమని తేల్చి చెప్పిన మన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాశ్మీర్‌లో ఎటువంటి అల్లర్లు, గందరగోళాలు లేకుండా 370 ఆర్టికల్‌ను రద్దు చేసి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసిన ఘనత మోడీకి దక్కిందన్నారు. కాశ్మీర్‌లో టెర్రరిజాన్ని అణిచివేసి జనజీవన ప్రశాంతతకు చర్యలు చేపట్టారన్నారు. 2014 ముందు రైల్వేలో ఎదుగుబొదుగు లేకుండాపోయిందన్నారు. మోడీ 9 ఏళ్ల పాలనలో రైల్వేలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. పాకిస్థాన్ టెర్రరిజానికి అడ్డుకట్ట వేసిన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

ప్రపంచమంతా ఒకటే కుటుంబంగా మోడీ భావించి కరోనా సమయంలో మన దేశ సురక్షితకు వాక్సిన్ తెప్పించి ప్రజలకు అందజేసిన ఘనత దక్కిందన్నారు. అమెరికా, జపాన్ దేశాలకు కూడా వాక్సిన్‌ను ఉచితంగా పంపిన ఘనత మోడీదేనన్నారు. ప్రధాని మోడీ నాలుగు గంటలు మాత్రమే విశ్రాంతి తీసుకుంటూ మిగిలిన 20 గంటలు భారతదేశ ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. యుపిఏ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతిమయమన్నారు. ఈ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి జాతీయ, రాష్ట్ర నేతలు సన్నపురెడ్డి సురేశ్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, కాకు విజయలక్ష్మి,సురేంద్రరెడ్డి, కందుకూరి వెంకట సత్యనారాయణ, కోలా ఆనంద్, కమల, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్, తదితర నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ జనంతో కిక్కిరిసిపోవడంతో జాతీయ, రాష్ట్ర బిజెపి నేతల ప్రశంసల్ని బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్ అందు కోవడం చర్చనీయాంశమైంది. ఈ సభలో దుష్యంత్‌కుమార్ గౌతమ్, సోము వీర్రాజు, భరత్‌కుమార్ యాదవ్‌లను గజమాలతో సత్కరించారు.



# 'శ్రీనివాసకల్యాణం ప్రాజెక్టు' సేవలు విస్తృతం

## కోమలమ్మ సత్రంలో నూతన ప్రాంగణం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస కల్యాణం,వైభవోత్సవాల ప్రాజెక్ట్ సేవలు మరింత విస్తృతం చేసే దిశలో భాగంగా నూతన ప్రాంగణంలోకి కార్యాలయాలు మార్పుజరిగాయి. ఈ రెండు ప్రాజెక్టులను బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడికి చెందిన భవనం కోమలమ్మ సత్రం ప్రాగణంలోకి మార్చారు. టిటిడి జెఇఒ సదాభార్గవి కోమలమ్మ సత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బా రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచనలమేరకు 1.5 ఎకరాల విస్తీర్ణంలోని కోమలమ్మ సత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు శ్రీశ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్‌లోని స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఇక్కడ ఉంచి నిత్యపూజ, కైంకర్యాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నిర్వహించే శ్రీవారి కల్యాణం, వైభోత్సవాలకు ఇక్కడి నుండే ఉత్సవర్లను తీసుకువెళ్ళనున్నట్లు ఆమె తెలిపారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పంచమి తీర్థం రోజున శ్రీవారి ఆలయం నుండి అమ్మవారికి తీసుకువచ్చే సారెను కోమలమ్మ సత్రంలో ఉంచి పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, విజిఒమనోహర్, డిపిపి కార్యక్రమాధికారి రాజ గోపాలరావు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## మొదటి ఘాట్‌లో లోయలో పడిన పోలీసువాహానం

### నలుగురు ఎపిఎస్‌పి పోలీసులకు గాయాలు



**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో మళ్లీ ప్రమాదం జరిగిపోయింది. ఈ సారి బుధవారం మధ్యాహ్నం ఏకంగా పోలీసులు ప్రయాణిస్తున్న వాహానం అదుపుతప్పి సమీపంలోని లోయలోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు మొదటిఘాట్‌లో 58వ మలుపు వద్ద ఈ ప్రమాదం జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొంచెం ముందుకు వచ్చి ఉన్నా పోలీసువాహనం పెనుప్రమాదంలో చిక్కుకునేది. తిరుమలలో విధులు నిర్వహించుకుని తిరుపతికి నలుగురు ఏపిఎస్‌పి పోలీసులు వాహనంలో దిగుతున్నారు. 58వ మలుపువద్ద వాహానం అదుపుతప్పి చిన్నపాటిలోయలోకి దూసుకెళ్లింది.

దీంతో నలుగురు ఏపిఎస్‌పి కానిస్టేబుళ్లు పెద్ద ప్రమాదం నుంచి బయటపడి స్వల్పగాయాలకు గురయ్యారు. ప్రమాదం విషయం తెలియగానే తిరుమల విజిలెన్స్,ట్రాఫిక్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులైన ఏపిఎస్‌సి పోలీసులను తిరుమల అశ్వనీకి తరలించారు. వీరంతా తిరుమలలో ఆలయం ప్రాంతంలో విధులు ముగించుకుని తిరుపతికి దిగుతుండగా ఈసంఘటన జరిగింది.

## యోగా సాధనతో శారీరక మానసిక ఆరోగ్యం

### ఆస్థానమండపంలో ఐటిబిపి బెటాలియన్‌తో అందరికీయోగా



**తిరుమల, జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యజీవితంలో యోగా సాధన చేసి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందాలని ఐటిబిపి ఇన్స్పెక్టర్ వైవి రెడ్డి సూచించారు. బుధవారం భారత ప్రభుత్వ హోంశాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో తిరుమల ఆస్థాన మండపంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 45 నిమిషాల పాటు యోగాచేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరికీ యోగా కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలి పారు. అంతకుముందు ఐటిబిటి యోగా శిక్షకులు యోగాసనాలు చేసి అవగాహన కల్పించారు.

## వ్యాయామాలలో యోగాది ప్రథమ స్థానం

### రైల్వేలో ఘనంగా 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, జూన్ 21 ప్రభాతవార్త :** మనిషి శరీరం చేయగలిగే వ్యాయామాలలో అంత్యంత కీలకమైన వ్యాయాయం యోగా సాధనదే ప్రథమ స్థానం అని వక్తలు పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఏటా జూన్ 21న ఘనంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో బుధవారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆడంబరంగా నిర్వహించారు. స్థానిక ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ న్యాయమూర్తి జి.మంజుల, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూధన్‌రావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, యోగా మాస్టారు మునుస్వామి తదితరులు మాట్లాడుతూ.. యోగ అంటే వ్యాయామ సాధనాల సమహారాల ఆద్యాత్మిక రూపం అన్నారు. మనిషజ శరీరానికి, మెదడుకి మధ్య ఏకత్వాన్ని, సంయోగాన్ని కుదిర్చే సునితశితమైన శాస్త్రీయమే యోగా అని, ఆరోగ్యకరమైన జీవన ప్రక్రియ కళ యోగా అని పేర్కొంటూ, యోగా సాధన ద్వారా వ్యక్తి చేతనకీ, విశ్వ చైతన్యానికి మనిషజకి, ప్రకృతికి మధ్య సమన్వయం సిద్దిస్తోందన్నారు. తద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని, ముఖ్యంగా శ్వాసకోస సమస్యలు తగ్గుతాయన్నారు.

యోగా సాధన ద్వారా శరీరంలో నిరోటోనిన్ ధాతువు అభివృద్ధి చెంది మెదడులోని న్యూరో ట్రాన్స్ మిషన్ క్రమబద్ధీకరణ జరిగి, శరీరంలోని నాడీ శక్తి కేంద్రాల్లో ధనాత్మక శక్తిని నింపడంలో యోగా సాధన అనేక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నియంత్రిస్తోంది అన్నారు. కార్యక్రమంలో రైల్వేకి చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల, పద్మావతి ఆసుపత్రి సిబ్బంది, పారా మెడికల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.Short/NIT No.456/07/E/TO/2023-24, Dt.19-06-2023/Dt.20-06-2023

CC Drains, Roads, Culverts, Mollamamba statue, Community toilets, Horizontal split casing pumps with motors & Manning,O&M of HWW etc., under BPS, General funds & GGMP.

| | | |
|---|---|---|
| Approx. No.of works & Est.cost | 39 Works, Rs.162.58 Lakhs. | 18 Works, Rs.315.46 Lakhs. |
| Download start date & time | 22-06-2023 from 3.30 P.M. | 24-06-2023 from 3.30 P.M. |
| Download end date & time | 30-06-2023 upto 3.30 P.M. | 10-07-2023 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 30-06-2023 upto 4.00 P.M. | 10-07-2023 upto 4.00 P.M. |
| Bid opening date & time | 30-06-2023 after 4.30 P.M. | 10-07-2023 after 4.30 P.M. |

Contact Nos.9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in.

COMMISSIONER

వార్త

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము, విన్న దానిని దేనిని నమ్మవద్దు.

- దీనా ములాక్ క్రాక్

# ఎన్నాళ్లీ చిలక జోస్యం?

రూపం, వేషం, భావంకంటే చెప్పేమాటలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉంటాయో దాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపైకానీ నమ్మకం విశ్వాసం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయంగా అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువ పెరుగుతుంది.సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది రైతాంగ కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన వాతావరణ పరిశీలన కేంద్రం ఎందుకోఏమోకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. కోట్లాది మందిరైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడంలేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైనసమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్న మాట వాస్తవం.ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాలపట్ల రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ సరైన సమాచారం ఎందుకు ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. ఈ యేడాది సకాలంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎంతోముందుగానే అంచనాలు వేసింది. కానీ రోహిణికార్తెతో ఆరంభం కావాల్సిన వానా కాలం వర్షాల జాడలేకపోవడంతో ఈసారి మృగశిర కార్తె పూర్తికావస్తున్న దశలో వానలు తెలుగు రాష్ట్రాలను తాకు తున్నాయి. కర్ణాటక, ఎపి సరిహద్దుల్లో తిష్టవేసిన నైరుతి రుతుపవనాల కదలిక ప్రారంభమైందని గురువారం తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగానైనా ప్రవేశించినా ఏమేరకు వర్షపాతం అంది స్తాయో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈ యేడాది మే చివరివారంలో రుతుపవనాలు కేరళ రాష్ట్రంలోకి ప్రవేశించి జూన్ మొదటి వారంలో తెలుగురాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయనే అంచనాలు తలకిందులయ్యాయి. ఇక్కడ మరో విషయం పంచాంగ కర్తలు ,మరికొందరు వేదపండితులు కూడా మొన్న ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం చేస్తూ ఈసారి మంచివర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమం లో పోటీపడి పాలకులను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వానలు కురుస్తాయని, సుభిక్షంగా వర్ధిల్లుతుందని సెలవిచ్చారు. పంచాంగాల మీద చాలామందికి విశ్వాసం ఉండకపోవచ్చు. అందుకు వారికి ఉండే కారణాలు వారికి ఉన్నాయి. కానీ వందలాది కోట్ల రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాల మాటేమిటి? సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న ఈ దశలో వర్షాలను సృష్టించి కురిపించలేకపోయారు కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు బయటపడింది. అమెరికా వంటి దేశాల్లో వాస్తవానికి అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వింబుల్డన్ టెన్నీస్ క్రీడలగురించి అక్కడ వర్షాలుఎప్పుడు కురుస్తాయో ఎంతోముందుగా వాస్తవానికి చేరువగా అంచ నాలు వేయగలుగుతున్నారు. భారత్‌లో మాత్రం ఈ పరిస్థితి ఎందుకు వస్తుందో సామాన్యులకు అంతుచిక్కని ప్రశ్నగా తయారైంది. భారత్ వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్రఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రమైన నష్టం కలిగించడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళనచెంది అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, ఎండలతోపాటు రుతుపవనాలు, వర్షపాతాలు వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడా నికి 1875లో కోల్‌కత్తా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచెలంచెలుగా అభివృద్ధిచెంది శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం యేటా వందలాదికోట్లు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదనేది కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనదేశానికి సంబంధించి నైరుతి, ఈశాన్య రుతుపవనాలతోపాటు వాయువ్యరుతుపవనాలు కూడా వర్షాలు ఇస్తాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు అధికరాష్ట్రాలు నైరుతి ఈశాన్య రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంటా యి. తెలంగాణ వరకు జూన్ నుంచి సెప్టెంబరు వరకు నైరుతి రుతుపవనాల మీదనే రైతులు ఆధారపడతారు. అయితే ఈకాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయు గుండాలు ఏర్పడి వర్షాలు వస్తాయి.అందులో కొన్ని తుఫాన్లుగా మారి భారీ వర్షాలను కురిపిస్తాయి. ఈసారి నైరుతి రుతుపవనాలు ఆలస్యంకావడంతో ఆ ప్రభావం రైతులపై కొంతమేరకు పడింది. వేసిన కొద్దిపాటి మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. దీనికితోడు అకాల వర్షాలు కూడా రైతులకు ఇటీవల కాలంలో తీవ్రనష్టం చేకూరుస్తున్నాయి. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇప్పటికే దేశంలో అధిక శాతం జనాభా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంది. ఏదో కాకిలెక్కలు చెప్తున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై పాలకులు దృష్టి పెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను ఖచ్చితంగా అంచనా వేయగల శాస్త్ర పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. అంతేకానీ ఇదిగో అదిగో అంటూ కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసంకాదు.

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు

## క్షీణిస్తున్న శాంతి భద్రతలు!

రాష్ట్ర పాలనా రాజధానిగా విశాఖపట్టణాన్ని రాష్ట్ర పాలకులు ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో అధికార పార్టీకే చెందిన విశాఖ పార్లమెంట్ సభ్యుని కుటుంబ సభ్యులు కిడ్నాప్‌కు గురికావడం, ఆ దరిమిలా సదరు పార్లమెంటు సభ్యుడు తన వ్యాపార కార్యకలాపాలను విశాఖలో ముగించి హైదరాబాద్‌కు తరలుతున్నట్లు ప్రకటించారు. చాలాకాలం నుంచి నరసాపురం పార్లమెంటుసభ్యులు రఘురామకృష్ణంరాజు ప్రాణహాని భయంతో ఢిల్లీలోనే తలదాచుకుంటున్నారు. ఈవిధంగా పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలు పొట్టకూటి కోసం, వ్యాపార కార్యకలాపాల కోసం పెద్దఎత్తున రాష్ట్రంనుంచి తరలిపోతున్నారు. అ

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రైతుల సమస్యలను తీర్చాలి

రైతులు పండించిన ఆహార ధాన్యాలకు మద్దతు ధర విషయంలో యేటా ప్రభుత్వానికి, రైతాంగానికి వివాదం తలెత్తుతోంది. ఈ యేడాది రాజకీయ కారణాల వలన కొద్ది రోజుల క్రితం వరి, వాణిజ్య పంటల మద్దతు ధరను పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే పెరిగిన పెట్టుబడి వ్యయంతో పోలిస్తే ప్రభుత్వం పెంచిన మద్దతు ధర ఏపాటిదంటూ రైతులు పెదవి విరిచారు. పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వంఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తల డిమాండ్లను అంగీకరిస్తోందనీ,వ్యవసాయదారుల విషయంలో అన్యాయం చేస్తోందని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరి సాగు వ్యయం ఎకరానికి 38వేల రూపాయలు అవుతుండగా, కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 22 వందల రూపాయలు ఏమాత్రం సరిపోదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పక్షుల దాహం తీర్చుదాం

ఎండాకాలం ముగిసినా ఇంకా ఎండలు దంచికొడుతున్నాయి.జూన్ మూడోవారంలో కూడా ఎండలు మరీ విపరీతంగాఉన్నాయి.ఫలితంగా భూమిమీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షుల దాహం, ఆకలి తీర్చేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లి వాటి దాహం, ఆకలి తీర్చండి.

- ముక్కుపల్లిసాగర్, సిద్దిపేటజిల్లా

## భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణుఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్య దేశాలుకూడా ఉంటాయి.వాటికి వీటో అధికారంఉండదు.కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించినా ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాలు జి-4 కూటమిగా ఏర్పడ్డాయి. వీటి చేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

## సాగునీరు పారేదెలా?

విత్తనాలు, నారుమళ్లులేకుండా,ముందుగానే సాగునీరు విడుదలచేసి అదేదో పెద్ద ఘనకార్యంగా అమాత్యులు భావిస్తున్నారు. మరల మరమ్మత్తులు, వర్షాలు వెనకాడడంతో నీటి విడుదలనిలుపుచేశారు.ఎప్పుడు,ఎంతనీరు వదులుతారో తెలియదు. చెప్పరు. గతనాలుగు సంవత్సరాలుగా పెద్ద పెద్ద జలాశయాలు మొదలుకొని పంటకాలువల వరకు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా డెల్టాలో కాలువల లాకులు, షట్టర్లు తుప్పుపట్టి పనిచేయడం లేదు. డ్రెయిన్లు, కాలువలు వ్యర్థ పదార్థాలతో నిండిపోయి పంట పొలాలకు సాగునీరు పారే పరిస్థితి లేదు. పాలకులు ఆర్భాటపు ప్రకటనలు తప్పిస్తే క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటో విచారణ చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులను మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తుంది.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-కె.రామయ్య, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార కల్తీని కట్టడి చేయలేమా?

ఆహార నాణ్యత ప్రమాణా లపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నిం టిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, విని యోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి.



మేకిరి దామోదర్

మనిషిని నాశనం చేసేది అతని బుద్ధి. అందులో ఉద్భవించే ఆలోచనలే. శత్రువులు కానేకాదు. నాలుకకు ఇష్టమైన ఆహారం కాకుండా శరీరానికి అవసరమైన బలవర్ధకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. కానీ నేడు మనిషి ఉరుకులు పరుగుల జీవితం మూలంగా రెడీమేడ్ బయటి ఆహారానికి అలవాటు పడిపోవడంతో ఆ ఆహారానికి గిరాకీ పెరిగిపోతుంది. మహానగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఆహార పదార్థాల విక్రయాలు భారీగా పెరిగిపోయాయి. ఎంతగా పెరిగిపోయాయి అంటే అడుగడుగునా రహదారుల వెంట ఎక్కడ పడితే అక్కడ బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు, బార్ల ముందు తినుబండారాల సెంటర్లతో వినియోగదారులకు ఎలాంటి శ్రమ, ప్రయాస లేకుండా డబ్బులు పడేస్తే రెడీమేడ్‌గా తయారైన ఆహారాన్ని రాత్రి పగలు అనే తేడా లేకుండా అందిస్తున్నాయి. వినియోగదారులు అది కల్తీదని తెలిసో, తెలియకో మొత్తం మీద తింటున్నారు. ఈ తయారీదారులు ఏ జీవనోపాధి లేకపోవడంతో వినియోగదారుల విపరీతజిహ్వ చాపల్యం (నాలుక రుచి) కోరికల మేరకు అందిస్తున్నారు. ఇది ఇలాఉంటే మహానగరాలు, పట్టణాల ప్రజానీకం నిత్యం ఇంట్లో వంటలకు స్వస్తిపలికి ఉదయం టిఫిన్లు, సాయంత్రం మందు రాయుళ్లకు వేడి వేడి బజ్జీలు, మిర్చీలు, గారెలు, తదితర జంక్‌ఫుడ్, వెజ్, నాన్‌వెజ్, ఫాస్ట్‌ఫుడ్లతో కాలం వెళ్లదీస్తున్నారు. వీకెండ్ పార్టీల పేరిట కుటుంబ సమేతంగా రెస్టారెంట్లు జనాలతో కిటకిటలాడుతున్నాయి. ఇంతగా ప్రజలు ఆహారం కోసం ఇంట్లో తయారు చేసుకోకుండా రెడీమేడ్ స్పైసీ జిహ్వా చాపల్యం (నాలుక రుచి) కోసం నాణ్యతను పట్టించుకోకుండా ఆహారానికి అలవాటుపడుతూ ఈ విక్రయ కేంద్రాల వద్ద నిలబడి బార్లు కడుతుంటే, పొట్ట గడవడం కోసం ఈ వ్యాపారం చేస్తున్న వారు కొందరైతే వినియోగదారుల కోరికలే వ్యాపారంగా ఎంచుకొని ఆహార భద్రతకు, ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తూ పొట్ట కొడుతున్న వారు ఉన్నారు. పాలకులకు ప్రజారోగ్యంపై, వినియోగదారులకు ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల మీద కనీస స్పృహ లేకుండాపోతుంది. బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకోవచ్చు. కానీ ఏ వ్యాపారం చేయాలన్నా ఆ పరిధిలోని సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల వద్ద లైసెన్సులు, అనుమతులు తీసుకోవాలి. అంతేకాదు మరీ ఆహార పదార్థాల తయారీలో కల్తీలేని నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాల్సిన బాధ్యత ఆహార పదార్థాల వ్యాపారస్తులపై మెండుగా ఉంది. అలాగే వినియోగదారులకు పాలకులు ఆహార భద్రతను కల్పిస్తూ, కల్తీ ముప్పు నుండి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత ఉంది. ఒకవైపు వాతావరణంలో కాలుష్య కారకాలు పెరిగిపోయి ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారింది. మరోవైపు పాలకుల ఉదాసీనత, వినియోగదారుల విచ్చలవిడి రెడీమేడ్ ఫుడ్‌కు అలవాటుపడుతున్న తీరుతో కట్టడిలేని కల్తీ శృతిమించిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే విధంగా వ్యాపారస్తులు తెగబడుతున్నారు. ఆహార పదార్థాల తయారీలో నిలువలో, ప్యాకింగ్లో, వాటిలో వాడే నూనెలు, కారంపొడి, పిండి పదార్థాలు, పసుపు, మసాలా లాంటి వాటిలో కల్తీ కరాళనృత్యం చేస్తుంది. అధికారులు నిబంధనలకు పాతరేస్తూ నామమాత్రపు తనిఖీలు, పరిశీలించకుండానే లైసెన్సులు ఇవ్వడాలు జరుగుతుంది. లైసెన్సు లేకుండా నడుస్తున్న ఆహారపదార్థాల వ్యాపారం జోరును ఆపలేని పాలకుల కళ్లు ఉండీ



చూడలేని విధానాలతో కల్తీ ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. సోమరితనం, అమాయకత్వం, ఆరోగ్యంపై నిర్లక్ష్యంతో మూడించుల నాలుక రుచికి బానిసలై ప్రజలు కుమ్మేస్తున్నారు. పోనీ అవి తినేవారికైనా ఆహార పదార్థాల నాణ్యత గురించి తెలుసుకోవాలనే ధ్యాస లేదు. ఎందుకంటే వాళ్లకు అంత సమయం లేదు. ఆరోగ్యం మీద శ్రద్ధ లేదు. ఉంటే ఇంట్లోనే తయారు చేసుకునేవారు కదా! ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)వారు ఆహార భద్రతకు సంబంధించి మనదేశంలోని రాష్ట్రాలకు ఇటీవల ఇచ్చిన ర్యాంకులు ఇలా ఉన్నాయి. తెలంగాణ 15, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి. దీనికి కారణం మన రాష్ట్రంలో ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండానే ఆహార పదార్థాలను విక్రయిస్తున్న సంస్థలైన హోటళ్లు, రెస్టారెంట్లు, తినుబండార విక్రయ కేంద్రాలు. అవి కూడళ్లలో రహదారుల పొడవునా ఉన్న బిరియాని, ఫాస్ట్‌ఫుడ్, పానీపూరి, బజ్జీల బళ్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ మేరకు తనిఖీ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేయలేకపోవడంతో ఆహార కల్తీకి కట్టడి లేకుండాపోతుంది. 2021-22 సంవత్సరంలో విడుదల చేసిన ఆహార నాణ్యతసూచీలో దేశంలోని 17 పెద్ద రాష్ట్రాల్లో,మన తెలంగాణ రాష్ట్రానికి 15వ స్థానం దక్కడం చూస్తే కల్తీ వ్యాపారం ఏమేరకు నడుస్తుందో తెలిసిపోతుంది. ఈ ఆహార నాణ్యత సూచీలో వంద మార్కులకు గాను తెలంగాణకు 34.5 శాతం మార్కులు వచ్చాయి. అంటే మనరాష్ట్రంలో ఆహార నాణ్యత ప్రమాణాలు 34.5 శాతం ఉన్నట్లు లెక్క. తొలి మూడు స్థానాల్లో మొదటి స్థానం తమిళనాడు 82 శాతం, రెండోస్థానం గుజరాత్ 77.5 శాతం, మహారాష్ట్ర 70శాతంగా నిలిచాయి. ఆహార పదార్థాల తయారీలో నాసిరకం సరుకులు, కల్తీ నూనెలు వాడి నాణ్యత లేని వాటిని తక్కువ ధరలకు అమ్ముతూ ఆఫర్లు పెట్టడంతో ఎక్కువ మంది వినియోగదారులు ఆకర్షితులై ఇంట్లో వంటలు మానేసి ఎగబడితింటూ రోగాలబారినపడుతున్నారు. ఇలా కల్తీ ఆహారం మూలంగా గుండె, కాలేయం, చర్మ, మూత్రపిండాలు, స్పైసీ జంక్‌ఫుడ్ లాంటి వాటితో జీర్ణాశయ వ్యాధులు, అల్సర్లు, కేన్సర్ లాంటి వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉన్నట్లు వైద్యులు అంటున్నారు. ఆహార భద్రతకు, కల్తీ ముప్పు నివారణకు తయారీ ప్రదేశాల్లో శుభ్రత, తనిఖీలు, నాణ్యత పర్యవేక్షణ చేయాల్సిన ఆహార తనిఖీ అధికారులు రాష్ట్రంలో 50మంది మాత్రమే ఉన్నారు. వారిలో జిహెచ్ఎంసిలో 26 మంది, మిగిలిన రాష్ట్రమంతా మరో 24 మంది పనిచేస్తుండటం గమనార్హం. సిబ్బంది కొరత మూలంగా కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ముప్పైఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. మనదేశంలోని రాష్ట్రాల్లో ఆహార నాణ్యత సూచీలో తొలిస్థానంలో ఉన్న తమిళనాడులో తనిఖీ వ్యవస్థ పక్కాగా పనిచేస్తుంది. వారి విధానాల నుండి మన పాలకులు స్ఫూర్తిని పొంది ఆహార నాణ్యత ప్రమాణాలను పెంచాలి. మన రాష్ట్రంలోని ఈ శాఖ సిబ్బందిని, తనిఖీ అధికారుల నియామకాలను చేపట్టాలి. ప్రయోగశాలలు, శాంపిల్ పరీక్షలు పెంచి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ఆహార నాణ్యత ప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తనిఖీలు తూతూ మంత్రంగా కాకుండా కల్తీకి పాల్పడిన వ్యాపారులపై కఠిన శిక్షలు పడేలా చేయాలి. అలాంటప్పుడే ఇంకొకరు కల్తీకి పాల్పడకుండా ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా నడపబడుతున్న ఆహార పదార్థాల సంస్థలైన స్టార్ హోటల్ నుండి రోడ్ల వెంట కూడళ్లలో పెట్టుకునే సంచార బండ్ల వరకు అన్నింటికి సంబంధిత శాఖ లైసెన్సులు, అనుమతులు తీసుకునేలా చూడాలి. లైసెన్సులు లేనివాటిపై ఫైన్లువేసి అన్నింటిని క్రమబద్ధీకరించాలి. అప్పుడే వ్యాపారులకు భరోసా, వినియోగదారులకు భద్రత కలిపిస్తూ, కల్తీని కట్టడి చేయవచ్చు. వినియోగదారులు కూడా ఇంటి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కోటి విద్యలు కూటికోసమే కదా. ఆ కూడే కల్తీదని తెలిసి తినడమెందుకు? ఇదేం చేటుకాలం. ప్రభుత్వాలు ఆహార భద్రత, నాణ్యతకు భరోసా కల్పించాలి. ●

# డిజిటల్ యుగంలో వ్యాధుల సంక్షోభం!

బి. మధుపాళి

నేటి ఆధునిక వేగవంతమైన యాంత్రిక డిజిటల్ తెరల జీవితాల్లో గుండెజబ్బులు, వెన్ను నొప్పులు, టైప్-2 మధుమేహం, కేన్సర్, ఉబ్బసం, కీళ్లనొప్పులు, అకాల మరణాలు, ఎముకల బలహీనతలు, కండరాలు బలహీనపడడం, కణజాల వ్యవస్థలు అవస్థపడడం, స్థూలకాయ సంబంధరుగ్మతలు, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు లాంటివి సర్వసాధారణం అయ్యాయి. అందువల్లనే సిట్టింగ్ ఈజ్ కిల్లింగ్ (అల్ప చలనశీలత లేదా నిశ్చల స్థితి ప్రాణాంతకం) అనే నినాదం తరుచుగా తీవ్ర స్వరంతో వినిపిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 25 శాతం జనాభా రోజుకు 8 లేదా అంతకన్న ఎక్కువ గంటలు సీట్లకు అతుక్కుపోతున్నారని తెలుస్తున్నది. శారీరక వ్యాయామం కొరవడడంతో యేటా ఆరుశాతం మరణాలు సంభవిస్తున్నాయని,3.2 మిలియన్ అభాగ్యులు మరణిస్తున్నారని తెలుస్తున్నది. నిత్య జీవనశైలిలో శారీరక కదలికలు లేదా వ్యాయామాలు తగ్గడంతో అల్పచలన వ్యాధులు లేదా హైపోకైనెటిక్ డిసీజెస్ మానవాళిని ఉప్పెనలా ముంచనున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 'హైపో' అనగా 'అల్ప' అని, 'కైనెటిక్' అనగా 'చలనం' అని అర్థం చేసుకోవాలి. మన వయస్సు, అనువంశికత, లింగం లాంటివి మన చేతుల్లో ఉండవు. వాటిని మనం ప్రభావితం చేయలేం. ఇలాంటి చలనశీల రహిత జీవన విధానంలో ప్రతి ఒక్కరు కొన్ని మార్పులు చేసుకొన్న యెడల సంపూర్ణ ఆరోగ్య భాగ్యాలతో జీవితాలు సాఫీగా సాగుతాయని గమనించాలి. ప్రతి రోజు మన దైనందిన జీవితాల్లో కనీసం 30-60 నిమిషాల పాటు శారీరక వ్యాయామానికి తప్పనిసరిగా కేటాయించాలి. మన వయసు, ఆసక్తులను బట్టి కాలినడక, రన్నింగ్, మైదాన క్రీడలు, సైక్లింగ్, యోగా, ప్రాణాయామం, ధ్యానం, జిమ్ వ్యాయామాలు లాంటివి ఎంచుకొని తప్పనిసరిగా పాటించాలి. శారీరక శ్రమకు దూరమైతే హైపోకైనెటిక్ రుగ్మతలకు దగ్గరవుతామని తెలుసుకోవాలి. మనం నిత్యం తీసుకున్న ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయని గమనించాలి. అధిక సంతృప్త కొవ్వులు (సాచురేటెడ్ ఫాట్స్), అధిక లవణ వాడకం, అపరిమిత మాంసాహారం, కూరగాయలు, ఆకుకూరలను తక్కువగా తీసుకోవడం, చక్కర వాడకాన్ని తగ్గించడం లాంటి అసాధారణ ఆహారపు అలవాట్లు మన రుగ్మతలకు కారణం అవుతాయి. నిత్యం దినచర్యలో మార్పులు, పోషకాహారం తీసుకోవడంలో అశ్రద్ధ లాంటివి రోగాలకు దగ్గర చేస్తాయి.అధిక కొలెస్టరాల్, ట్రైగ్లిజరైడ్స్, అల్పసాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, రక్తంలో గ్లూకోజ్, రక్తపోటు లాంటివి అనారోగ్య హేతువులుగా గుండె జబ్బులకు, మధుమేహ సమస్యలకు దారి తీస్తాయని మరిచిపోవద్దు. పొగతాగే దురలవాటుతో ఐదు రెట్ల గుండె జబ్బుల బారిన పడాల్సివస్తున్నదని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తూ హెచ్చరికలు చేస్తున్నాయి. పొగాకు దురలవాటుతో అధిక బిపి, కేన్సర్ లాంటి పలు ఇతర తీవ్ర జబ్బులు కలుగుతాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటుకు దూరం అయితే హైపోకైనెటిక్ వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని తెలుస్తున్నది. తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన వ్యక్తుల్లో హైపోకైనెటిక్ వ్యాధుల సమస్యలు పలు రెట్లు పెరుగుతాయి. తీవ్ర ఒత్తిడితో హృద్రోగ సమస్యలు, వెన్ను నొప్పులు దరి చేరతాయని మరువకుండా జాగరూకతతో ఉండాలి. నిత్యం శారీరక శ్రమలేదా వ్యాయామం చేయని యెడల ఆరోగ్య సంక్షోభం ఏర్పడి వైద్యఖర్చులు పెరగడం,పేదరిక ఊబిలోకి జారకపోవడం జరుగుతుందని గమనించాలి. మన జీవనశైలిలో శారీరక కదలికలకు చోటివ్వడం, అనవసర హైరానాకు తావివ్వకుండా, క్రమశిక్షణ కలిగిన ఆరోగ్యకర సమాజస్థాపనకు మనం కూడా కారణం అవుదాం.ఆరోగ్యభారతాన్ని నిర్మించుకుందాం.కాలుష్యం, గ్రీన్‌కవర్ తగ్గడం, మోటారు వాహన రవాణాకు మొగ్గుచూపడం,తీరిక సమయాల్లో డిజిటల్ తెరల విషవలయంలో దూరం, క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్ సౌకర్యాలు లోపించడం లాంటి కారణాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.●

# పదేళ్లలోనే సర్వతోముఖాభివృద్ధి సాధించిన రాష్ట్రం

జుర్రు నారాయణ యాదవ్

సుదీర్ఘపోరాటమనంతరం తెలంగాణ సాకారం అయింది. నేడు దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది. ఈ దశాబ్ది కాలంలో తెలంగాణ ఎన్నో లక్ష్యాలను సాకారం చేసుకుంది. దాశరథి గారు ఆకాంక్షించిన కోటి రత్నాల వీణను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు భగీరథ ప్రయత్నంతో సాకారం చేశారు. వలసల జిల్లా పాలమూరుకే నేడు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నాయి. కరవు కోరల కబంధహస్తాలలోని పాలమూరు ఎటు చూసినా పచ్చని పొలాలతో ' భూమికే రంగేసినట్లు' అనే పాటను తలపిస్తుంది. తెలంగాణ వస్తే చిమ్మచీకట్లు అలుముకుంటాయని, విద్యుత్ సంక్షోభం ఏర్పడి రైతులకు, పారిశ్రామిక వేత్తలకు కరెంటు కష్టాలు ఏర్పడతాయని అబద్ధపు విష ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది. పల్లెల్లో, పట్టణాల్లో, పరిశ్రమల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పారిశ్రామిక రంగం అభివృద్ధి పథంలో కొత్త పుంతలు తొక్కుతుంది. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశ సగటును తలదన్నేలా తలెత్తుకొని నిలబడింది. సినిమాలో తెలంగాణ భాష, రౌడీల భాషగా చూపించే రోజులు పోయి హీరోల భాషగా మారింది. ఈ దశాబ్ది కాలంలోనే తెలంగాణ తన చరిత్ర, సాంస్కృతిని పునర్నిర్మాణం చేసుకోవడం ప్రారంభించి ఈ దశాబ్ది కాలం నుంచే మనకు మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక సాంస్కృతిక పండుగ బతుకమ్మను దేశానికే కాదు యావత్ ప్రపంచానికి తెలియచేస్తూ ఖలీఫా బుర్జ (దుబాయిలోని ప్రపంచంలోనే ఎత్తైనభవనం)పైప్రదర్శించగలిగింది. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అవకాశం కల్పించిన రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసి రుణం తీర్చుకుంది. దుర్గంచెరువు తీగల వంతెనతో, రింగురింగులు తిరిగిన ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో, అందమైన భవనాలతో, నగరానికి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ మెట్రోరైళ్లతో డల్లాస్‌ను తలపించేలా అభివృద్ధి చెందింది హైదరాబాద్ ఈ దశాబ్ది కాలంలోనే. కొత్త రాష్ట్రానికి తగ్గట్లు సరికొత్త సెక్రటేరియేట్ నిర్మించుకొని సమీకృత పాలనకు శ్రీకారం చుట్టింది. పాలన వికేంద్రీకరణ కోసం పరిపాలన సంస్కరణలు ప్రతిపాదిస్తూ 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచి పాలనను ప్రజల ముందుకే తెచ్చారు కెసిఆర్ గారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కెజి టు పిజి విద్యా విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 299 మాత్రమే ఉన్న గురుకులాలను సుమారు ఒకవెయ్యివరకూ నెలకొల్పి ఆంగ్ల మాధ్యమంలోబోధిస్తూ గురుకుల వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అందులో సుమారు 4.5 లక్షల వరకు విద్యార్థులు 475 కెజిబివిలలో సుమారు 1.5 లక్షల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.అధునాతనమైన వసతులు, ఆధునిక ల్యాబ్‌లు, అత్యాధునిక కంప్యూటర్ సౌకర్యాలు, మంచి



గ్రంథాలయం,మంచి ఆటస్థలం, పరిశుభ్రమైన కిచన్‌షెడ్లు, చక్కటి డైనింగ్‌హాల్స్ మొదలైన వసతులతో గురుకులవ్యవస్థ అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పులూ పరుగులు తీస్తుంది. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో సంవత్సరానికి ఒక్క విద్యార్థికి సుమారు ఒకలక్ష 20వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అట్టడుగు పేదవారికి కూడా అభివృద్ధిఫలాలు అందాలంటే ఆంగ్ల విద్య అవశ్యకతను గుర్తించి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించింది. దీంతో పాఠశాల రూపురేఖలు మార్చడానికి మన ఊరు- మనబడి పథకాన్ని ప్రవేశపెడుతూ 7,289 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మొదటి విడతలో 9,123 పాఠశాలలకు 3,497కోట్ల రూపాయలు,రెండవ విడతలో 9,123 పాఠశాలకు, మూడవ విడతలో 7,826 పాఠశాలకు మిగిలిన నిధులు కేటాయిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. తెలంగాణ పల్లెల్లో బుక్కెడు మంచినీళ్ల కోసం మహిళలు గంటల తరబడి నిరీక్షించేవారు. వారానికి ఒకసారి కూడా మంచినీళ్లు వచ్చేవి కావు. ముఖ్యమంత్రి ఆలోచన నుంచి వచ్చిన మిషన్ భగీరథ ఈ రోజు పల్లెల్లో, పట్టణాల్లో నిరంతరం సురక్షిత మంచినీటి సరఫరాతో దేశానికే ఆదర్శంగా నిలిచింది. కాకతీయులూ, కుతుబ్ షాహిలా,నిజాం షాహిలా అభివృద్ధి నమూనాను కొనసాగిస్తూ మిషన్ కాకతీయతో నేడు రాష్ట్రవ్యాప్తంగా చెరువులు కళకళలాడుతున్నాయి. ఉత్తరాన గోదావరి ఉరకలకు కళ్లెం వేస్తున్న కాళేశ్వరం, దక్షిణాన కృష్ణమ్మ పరుగులకు పగ్గలేస్తున్న పాలమూరు ప్రాజెక్టులు తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చుతున్నాయి. తెలంగాణ పల్లెలు, పట్టణాలు పచ్చదనం పరిశుభ్రతలో పతాకస్థాయిలో నిలుస్తూ అవార్డులు, రివార్డులతో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. ఐటి రంగంలో వృద్ధిపథంలో ప్రయాణిస్తూ ప్రపంచస్థాయి అగ్రసంస్థలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనే దుస్థితిలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు ఆధునిక హంగులను కల్పించి ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్ర భాగాన నిలుస్తుంది. ఏడు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి నేడు ముప్పైయినాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ వైద్యరంగం బలోపేతం అయింది. రైతు సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని, రైతు అభివృద్ధే దేశ అభివృద్ధి అని గుర్తించిన కెసిఆర్ రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతు కళ్లల్లో ఆనందాన్ని చూస్తున్నారు. 'గల్లీ చిన్నది గరిబోల్ల కథ పెద్దది' అన్న పాటలోని పేదవారి ఇంటి కష్టాలు ఎరుగని ముఖ్యమంత్రి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పేదవారి సొంత ఇంటికలను సాకారం చేస్తున్నారు.ఆడపిల్ల పెళ్లికష్టాలు తెలిసిన కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాది ముబార్క్‌తో ప్రతి ఇంటికి మేనమామ అయ్యారు.జీవితాంతం కష్టపడినా తనకోసం రూపాయి మిగిలించుకోలేని, ఆవసానదశలో అష్టకష్టాలు పడుతున్న వృద్ధులకు ఆసరా పెన్షన్‌తో ఆదుకుంటున్నారు. దివ్యాంగుల, ఒంటరి మహిళ లకు, వృత్తి కళాకారులకు పెన్షన్ మంజూరు చేస్తూ సంక్షేమంలో ప్రపంచానికే పాఠాలు నేర్పుతుంది తెలంగాణ. గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ,గౌడ కులస్తులకు కల్లుగీత పెన్షన్, దళితులకు దళితబంధు, బిసికుల వృత్తులకు లక్ష రూపాయల చేయూత ఇలా సబండ వర్గాలకు చేయూతనిస్తుంది తెలంగాణ. ఏలక్ష్యం కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో ఈ దశాబ్ది కాలంలో ఆ లక్ష్యాలను సాధించి సర్వతోముఖాభివృద్ధి తో ముందుకు సాగుతుంది తెలంగాణ. ●

# మకరసంక్రాంతి రోజు అయోధ్య రామమందిరం సంప్రోక్షణ

## ఆలయ ట్రస్టు కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా

**న్యూఢిల్లీ, జూన్ 21:** అయోధ్య రామమందిరంలో వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ ప్రధాన మందిరంలో సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని మకర సంక్రాంతిరోజున జరిగే ఈకార్యక్రమంలోప్రధానిమోడీని ఆహ్వానిస్తున్నట్లు రామ్‌మందిర్ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ సంప్రోక్షణ కార్యక్రమం పది రోజులపాటు జరుగు తుంది. ఈ వేడుకను ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యక్షప్రసారానికి ఏర్పా ట్లు చేస్తున్నట్లు మిశ్రా తెలిపారు. అయోధ్య రామ మందిర నిర్మాణం నమూ నాను ఆయన విడుదల చేసారు. మందిరం దిగువ అంతస్తు మొత్తం అక్టోబరు నాటికి పూర్తి అవుతుందని, ఈ మొత్తం ప్రాంతం రామ్‌కథకోసం నాలుగు అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేంతవరకూ రిజర్వుచేస్తామన్నారు. దిగువ అంతస్తులోనే 360అడుగులు పొవడు, 235 అడుగుల వెడల్పు ఉన్న కట్టడం పూర్తవుతోందని, దిగువభాగంలో 160 స్తంభాలు,మొదటి అంతస్తులో 132 ఉంటాయన్నారు. రెండో అంతస్తులో 74 సన్తంభాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఐదు మండపాలు,గర్భగుడి దర్శనమార్గం ఏర్పాటుచేసామన్నారు. నాలుగు లక్షల క్యూబిక్ అడుగుల రాళ్లు, మార్బుల్ రాజస్థాన్‌నుంచి వచ్చినవాటిని వినియోగించామన్నారు. మొత్తం టవర్ 161 అడుగుల ఎత్తుగా ఉంటుందని, స్టీల్, ఇటుకలు వినియోగంలేని మందిరం నిర్మాణం అవుతున్నదన్నారు. నాగారాశైలిలో ఈ మందిరనిర్మాణంజరుగుతోందని, 46 టేకుతో చేసిన ద్వారాలు ఉంటాయన్నారు. పవిత్ర మందిరం ప్రధాన ద్వారా బంగారం పూతతో నిర్మితం అవుతుందన్నారు. కొత్త మందిరం కనీసం వెయ్యేళ్లపాటు నిలుస్తుందని మిశ్రా తెలిపారు. ప్రధాన మందిరం మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉందని మొత్తం మందిరప్రాంగణం తొమ్మిది ఎకరాల కాంప్లెక్స్ అని అన్నారు. రామాయణాన్ని వర్ణించే చిత్రాలతో గోడలు ఉంటాయని, మందిరానికి ఏర్పాటుచేసిన మూడు గేట్లు, మందిర శిఖరం బంగారుపూతతో ఉంటుందని మిశ్రా వివరించారు.



టెంపుల్ కాంప్లెక్స్‌లో యాత్రీకుల వసతి కేంద్రం, ప్రదర్శనశాల, ప్రాచీన గ్రంధాలు, పరిశోధన కేంద్రం, ఆడిటోరియం, గోశాల, క్రతువులు నిర్వహించే వేదశాల, పరిపాలనా భావనాలు, అర్చకులకు వసతి కూడా ఉంటుందన్నారు.



# రేపు పాట్నాలో ప్రతిపక్షాల భేటీ

**న్యూఢిల్లీ, జూన్21:** విపక్షాల ఐక్యతకు తొలి అడుగు ఈ నెల 23న పడనుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 15 ప్రతిపక్షాల నేతలు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఇంట్లో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు జరిగాయని సమాచారం. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొనే విషంపై ఈ భేటీలో చర్చించ నున్నారు. పాట్నాలోని నితీశ్‌కుమార్ అధికారిక నివాసం నెక్ సంవాద్ కక్షాలో జరగనున్న ఈ సమావేశానికి కాంగ్రెస్, టిఎంసి, ఆప్, ఎన్సీపి, ఎస్పీ, ఎన్సీ తదితర పదిహేను పార్టీల అధినేతలు, ముఖ్యనేతలు హాజరుకానున్నారు. ఇందుకోసం విపక్ష నేతలంతా పాట్నాకు చేరుకుంటారని సమాచారం. శుక్రవారం ఉదయం 11 గంటలకు సమా వేశం ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని జెడియూ వర్గాలు వెల్లడించాయి. తొలుత నితీశ్‌కుమార్ కీలక ప్రసంగం చేస్తారు. మోడీ పాలనలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైన, విపక్షాలు ఐక్యతపైనా ప్రధానంగా మాట్లాడనున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ఆప్ చీఫ్ కేజ్రీవాల్ మాట్లాడుతారు. ఈ సమావేశానికి హాజరయ్యే నేతలు వరు సగా నితీశ్ కుమార్ (జెడియు), మల్లికార్జున్‌ఖర్గే (కాం గ్రెస్), రాహుల్ గాంధీ (కాంగ్రెస్), మమతాబెనర్జీ (టిఎంసి), అర్వింద్ కేజ్రీవాల్ (ఆప్), శరద్‌పవార్ (ఎన్సీపి), ఉద్ధవ్ ఠాక్రే (శివసేన), అఃలేశ్ యాదవ్ (సమాజ్‌వాది), ఫరూఖ్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), మెహబూబా ముఫ్తీ( పిడిపి).

# ప్రధానిపేరు చెప్పలేదని వరుడిని వద్దన్న వధువు

## పెళ్లిమరుసటిరోజే తమ్ముడిని వివాహమాడిన యువతి

**ఘాజీపూర్(యుపి):** జూన్ 21: నేటితరం యువతీయువకుల్లో విషయ పరిజ్ఞానం లేకపోతే అటు వధువు అయినా ఇటు వరుడు అయినా ఇట్టే పెళ్లిళ్లను రద్దుచేసుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ఇదే సంఘటన జరిగింది. భారతప్రధానమంత్రి ఎవరు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడని అవమానంగా భావించిన వధువు ముందురోజు చేసుకున్న పెళ్లిని రద్దుచేసుకుంది. అంతేకాకుండా ఆతడి తమ్ముడిని మనువాడి అందరినీ విస్తుపోయేలా చేసింది. ఘాజీపూర్‌లో శివశంకర్ అనే వ్యక్తితో రంజన అనే యువతి పెళ్లి ఈనెల 11న జరిగింది. మరుసటిరోజు ఉదయం పెళ్లివేడుకల్లో భాగంగా వధువు ఇంట్లోచిన్న కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంజన చెల్లెలు ఆమె సోదరుడితో వరుడు మాటలు కలిపాడు. ఈ సందర్భంగా దేశప్రధాని ఎవరని రంజన సోదరి శివశంకర్‌ను ప్రశ్నించింది. దీనికి శివశంకర్ సమాధానం చెప్ప లేకపోవడంతో పెళ్లికి వచ్చిన బంధువులు ఆతడిని హేళనచేసారు. ఇదంతా చూసిన వధువు రంజన అవమానంగా భావించింది. శివ శంకర్‌తోపెళ్లిని రద్దుచేసుకుని అక్కడికక్కడే ఆతడి తమ్ముడు అనంత్‌ను పెళ్లిచేసుకుంది.

# పాక్ వర్సిటీల్లో హోలీ నిషేధం

**ఇస్లామాబాద్, జూన్ 21:** పాకిస్థాన్ ఉన్నత విద్యాసంస్థల్లో హోలీ వేడుకలను నిషేధించింది. ఆదేశ ఉన్నత విద్యాకమిషన్ మంగళవారం ప్రత్యేక మార్గదర్శకాలు జారీచేస్తూ దేశవ్యాప్తంగా వర్సిటీ క్యాంపస్‌లలో హోలీ వేడుకలు నిర్వహించకూడదని ఆంక్షలు ప్రవేశపెట్టింది. కమిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ షైష్టా సోహైల్ మాట్లాడుతూ సర్వసమానత్వ సామా జానికి ఎలాంటి భిన్న వేడుకలు అడ్డంకి కారాదని చెపుతూ వివిధ జాతులు, మతాలు,సంస్కృతి సాంప్ర దాయాలు సమ్మిళిత సమాజానికి దోహదం చేసేవిధంగా ఉండాలని, అన్ని జాతుల విశ్వాసాలను కూడా పాక్ గౌర విస్తుందని చెపుతూనే ఇక నిర్దిష్టమైన విధానంల నిర్వ హించాల్సి ఉంటుందని పేర్కొ న్నారు. విద్యార్థులు వారి స్వప్ర యోజనాల కోసం ఈ వేడుకలను వేదిక చేసుకోకూడదని, అందు వల్లనే అన్ని ఉన్నతవిద్యా సంస్థలు కూడా ఇలాంటి వేడుకల నిర్వ హణకు దూరంగా ఉండాలని కోరారు. దేశ ప్రతిష్ట గుర్తింపు, సామాజిక విలువలను పరిగణనలోనికి తీసుకుని వారి విద్యార్థులు, బోధనా విభాగం ముందు విద్యాభ్రిద్ధికి కృషిచేయాలని, మేధోపరమైన చర్చలు కొన సాగాలని, అంతేకాకుండా ఉద్రిక్తతలకు తావిచ్చే అదనపు కార్యక్రమాలకు వేదికలు కాకూడదని అన్నారు. అందువల్లనే వర్సిటీల్లో హోలీపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇస్లామాబాద్‌లోని క్వైద్ ఇ ఆజమ్ యూనివర్సిటీలో విద్యార్థులు నిర్వహించిన హోలీ వేడుకలు వైరల్ కావడంతో విద్యామండలి స్పందించింది.





# గొలుసులతో బంధించి కూలీలతో వెట్టిచాకిరీ

**ముంబయి, జూన్21:** మహారాష్ట్రలోని ఉస్మానాబాద్‌లో అమానవీయ ఘటన వెలుగు చూసింది. బావులు తవ్వడం కోసం మూడు నెలల క్రితం వెళ్లిన కూలీలతో సంతోశ్ జాదవ్, కృష్ణ శిండే అనే కాంట్రాక్టర్లు దారుణంగా ప్రవర్తించారు. రాత్రి సమయంలో కూలీలు ఎక్కడికీ పోకుండా వారిని గొలుసులతో బంధించారు. రోజుకు 12 గంటలు పని చేయించి ఒకసారి మాత్రమే భోజనం పెట్టేవారు. మలమూత్ర విసర్జన కూడా వారు తవ్వే బావిలోనే చేయమనేవారు. ఆ మలాన్ని మళ్లీ బకెట్లకు ఎత్తించి బయటకు పోయించేవారు. హింగోలీకి చెందిన 12 మంది కూలీల చేత ఇలా చేయించి ఒక్క రూపాయి కూలీ కూడా ఇవ్వలేదు. ఇలాగే బందీలుగా ఉంచి బావులు తవ్వించేవారు. ఈ కూలీల్లో ఒకరు తప్పించుకుని పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది కూలీలను బావుల నుంచి బయటకు తీసి వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో ఇద్దరు కాంట్రాక్టర్లు సహా నలుగురిని అరెస్ట్ చేశారు.

# స్టార్ హోటల్‌లో 603 రోజులు బస 58 లక్షల బిల్లు ఎగ్గొట్టి పరార్

**న్యూఢిల్లీ, జూన్21:** ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఒకరోజు ఉండాలన్నా సామాన్యులకు ఖరీదైన వ్యవహారం. అలాంటిది ఒక వ్యక్తి ఏకంగా ఏడాదిన్నరకు పైగా ఉన్నాడు. అదీ బిల్లు చెల్లించకుండానే. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా జరిగింది అదే. ఈ వ్యవహారంపై తాజాగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం ఐజిఐ ఎయిర్‌పోర్టుకు సమీపంలోని ఏరోసిటీలో రోజెట్ హౌస్ అనే ఫైవ్‌స్టార్ హోటల్ ఉంది. దీంట్లో అంకుశ్ దత్తా అనే వ్యక్తి 2019 మే 30న ఒకరోజు నిమిత్తం చేరాడు. కానీ దాన్ని ఆయన 2021 జనవరి 22 వరకు పొడిగించుకుంటూ వచ్చాడు. మొత్తం 603 రోజులు ఉన్నాడు. చివరకు బిల్లు చెల్లించకుండానే తప్పించుకున్నాడు. ఫలితంగా అతను రూ.58 లక్షలు హోటల్‌కు బకాయిపడ్డాడు. దీనికగాను హోటల్ సిబ్బందిలో కొంత మంది అంకుశ్ దత్తాకు సహకరించినట్లు హోటల్ ప్రతినిధి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మేరకు హోటల్ లాగిన్ సాఫ్ట్‌వేర్, అకౌంట్స్‌లో భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలిపారు. వాస్తవానికి ఒక వ్యక్తి బిల్లు చెల్లించకుండా తన స్టేను 72 గంటలకు పైగా పొడిగించుకుంటు ఆ విషయాన్ని వెంటనే సిబ్బంది హోటల్ సిఇఒ, ఫైనాన్షియల్ కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లాలి. కానీ, ఈ విషయాన్ని ఎవరూ పై స్థాయికి తీసుకెళ్లలేదని సదరు వ్యక్తి వెల్లడించారు. ఈ వ్యవహారం మొత్తంలో హోటల్ చెకిన్ సాఫ్ట్‌వేర్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించే ప్రేమ్ ప్రకాశ్ అనే ఉద్యోగి హస్తం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇతడు కావాలనే దత్తా బకాయి బిల్లులను ఇతర పెండింగ్ బిల్లులతో కలిపి రిపోర్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే నిందితుడికి అనుకూలంగా అనేక నకిలీ బిల్లులను సృష్టించినట్లు తెలిపారు. మధ్యలో అంకుశ్ మూడు సార్లు వరుసగా రూ.10 లక్షలు, రూ.7 లక్షలు, రూ.20 లక్షలు విలువచేసే చెక్కులను ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ అవి బౌన్స్ అయినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కూడా సిబ్బంది దాచిపెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో హోటల్ ప్రతినిధి పేర్కొన్నారు. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నేరం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై ఇంకా లోతైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 92 - మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 92 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,671 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,987మంది కోలుకోగా 1786 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,898 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,702కి చేరగా,80,21,010మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,878కి చేరింది. అందులో 68,33,834మంది కోలుకున్నారు. 71,938మంది మరణించారు.

# ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ సన్నిహితుల ఇళ్లలో ఇడి సోదాలు

**ముంబై, జూన్ 21:** కొవిడ్ సమయంలో ఫీల్డ్ ఆసుపత్రుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు ముంబైలోని 15 చోట్ల దాడులు నిర్వహించారు. వీటిల్లో ఐఎఎస్ అధికారి సంజయ్ జైస్వాల్ ఇల్లు, శివసేన యుబిటి వర్గం నేత ఆదిత్య ఠాక్రేకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సూరజ్ చవాన్ గృహం కూడా ఉన్నాయి. దీంతోపాటు మరోనేత సంజయ్‌రౌత్ మిత్రుడు సుజిత్ పాట్‌కర్ ఇంట్లో కూడా ఇడి తనిఖీలు చేస్తోంది. కొవిడ్ ఫీల్డ్ ఆసుపత్రి కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈ గాలింపు జరుగుతోంది. గతంలో జైస్వాల్ థానే కమిషనర్‌గా విధులు నిర్వహించారు. దీంతోపాటు కొవిడ్ సమయంలో ముంబై డిప్యూటీ కమిషనర్ పదవిలో కూడా పనిచేశారు. ఈ కేసుకు సంబంధించి జనవరిలో బిఎంసి కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్ వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. ఇక సుజిత్ పాట్‌కర్‌పై గతంలోనే ఇడి మనీలాండరింగ్ అభియోగాలను నమోదు చేసింది. హెల్త్‌కేర్ రంగంలో ఎటువంటి అనుభవం లేకపోయినా, కొవిడ్ సమయంలో అతడికే ఫీల్డ్ ఆసుపత్రి కాంట్రాక్టు దక్కింది. దీనిపై గతేడాది బిజెపి నేత కీర్తి సోమయ్య ఆజాద్ మైదాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. దీని ఆధారంగా లైఫ్‌లైన్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, పాట్‌కర్, అతడి ముగ్గురు సన్నిహితులపై కేసులు నమోదు చేశారు. తప్పుడు విధానంలో వీరు ఫీల్డ్ ఆసుపత్రుల కాంట్రాక్టులు దక్కించుకొన్నారన్నవి అభియోగాలు.



# మణిపూర్‌లో దారుణ పరిస్థితులు

## ఆయుధాలు చేపట్టి బంకర్లలో నివసిస్తున్న ప్రజలు

## 45 రోజులుగా మండుతున్న రాష్ట్రం

**ఇంఫాల్, జూన్ 21:** హింసాత్మక ఘటనలతో గత 45 రోజులుగా కంటిమీద కునుకులేకుండా గడుపుతున్న మణిపుర్ ప్రజలు ఇప్పుడు ఆయుధాలు చేతబట్టి బంకర్లలో తలదాచుకుంటున్నారు. జాతుల మధ్య ఘర్షణతో మే 3 నుంచి అట్టుడుకుతున్న రాష్ట్రంలో పరిస్థితులు రోజురోజుకు మరింత దిగజారుతున్నాయి. కుటుంబాలను, ప్రాణాలను, ఊళ్లను కాపాడుకునేందుకు కుకీ, మెయిటీ తెగల ప్రజలు ఇప్పుడు ఆయుధాలతో బంకర్లలో తలదాచుకుంటున్నారు. కాలేజీ కుర్రాళ్లు, ఉద్యోగస్తులు ఇప్పుడు అన్నీ పక్కనపడేసి తమ గ్రామాల రక్షణకు ఆయుధాలు చేపబట్టారు. యువత స్వచ్ఛందంగా ఆయుధాలు చేపట్టగా, పెద్దలు గ్రామాల్లో పహారా కాస్తున్నారు. మహిళలు వారికి వండిపెడుతూ పిల్లలను రక్షించుకుంటున్నారు. జాతుల మధ్య చెలరేగిన ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకు 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా దాదాపు 2వేల ఇళ్లు, దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. 50వేల మంది ప్రాణాలు అరచేత పెట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ఆర్మీ, అస్సోం రైఫిల్స్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసులు, మణిపూర్ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించినప్పటికీ, రాష్ట్రంలో ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు తీవ్రంగా ఉన్న కంగ్‌పోక్సి జిల్లాకు చెందిన 48యేళ్ల మాజీ సైనికోద్యోగి బాబీ సింగ్ తన కుటుంబాన్ని వేరే ప్రాంతానికి పంపించేసి ఆయన మాత్రం తుపాకులు కాల్చడంలో యువతకు శిక్షణ ఇస్తున్నారు. 21యేళ్ల కాలేజీ కుర్రాడు గ్రామాన్ని రక్షించుకునే పనిలో పడ్డాడు. ఇలాంటి పరిస్థితి ఒకటి వస్తుందని తానెప్పుడూ ఊహించలేదని వాపోయాడు. ఇంచుమించు ఇలాంటి పరిస్థితులే కుకీ గ్రామాల్లోనూ ఉన్నాయి. హోవోపు గుయెటి అనే ప్రైవేట్ ఉపాధ్యాయుడు తుపాకి, పేలుడు పదార్థాలు ధరించి తిరుగుతున్నాడు. ఇప్పుడు తనకు ఏడుపు తప్ప మరేమీ మిగలలేదని కన్నీరుపెట్టుకున్నాడు. మణిపుర్‌లో ఏ గ్రామంలో చూసినా ఇప్పుడు ఇలాంటివి సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి.





# నాలుగు రోజులు కూడా నిలవని సఖ్యత

## జిన్‌పింగ్‌ను నియంతతో పోల్చిన బైడెన్

**వాషింగ్టన్, జూన్ 21:** అమెరికా-చైనా మధ్య ఆదివారం కుదిరిన సఖ్యత రోజుల్లోనే మాయమైపోయింది. ఇరు దేశాల నేతలు పరస్పరం నిందించుకొంటున్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను నియంతగా అభివర్ణించారు. అంతేకాకుండా ఈ యేడాది మొదట్లో నిఘా బెలూన్‌ను పేల్చివేసిన సమయంలో ఆయన ఇబ్బందిపడ్డాడని బైడెన్ వెల్లడించారు. చైనాతో సంబంధాలను కుదుట పర్చేందుకు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ బీజింగ్‌లో పర్యటించిన రోజుల్లోనే ఈ వ్యాఖ్యలు రావడం విశేషం. 'ఈ యేడాది రెండు కార్ల సైజులోని నిఘా పరికరాలతో ఉన్న బెలూన్‌ను పేల్చి వేయించాను. ఆ సమయంలో ఆయన ఇబ్బందిపడ్డారు. బెలూన్ వెళ్లాల్సి చోటుకు వెళ్లలేదు. దాని తప్పింది. అది అక్కడ ఉందని ఆయనకు తెలియదు. ఏం జరుగుతుందో వారు తెలుసుకోలేని స్థితిలో ఉంటే, ఇలాంటివి నియంతలకు పెద్ద ఇబ్బందికర పరిస్థితిగా మారతాయి' అని బైడెన్ కాలిఫోర్నియాలో జరిగిన నిధుల సేకరణ కార్యక్రమంలో పేర్కొన్నారు. చైనా ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంని వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న పోటీ వివాదంగా మారకుండా చూసుకోవాలని నిర్ణయించారు. ఈ పర్యటనపై బైడెన్ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు సరైన మార్గంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. బ్లింకన్ పర్యటనలో ఇరు దేశాల సంబందాల మధ్య పురోగతి కనిపించిందన్నారు. కానీ చైనా నుంచి మాత్రం ప్రతికూల ప్రకటన వచ్చింది. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా ఉపయోగించు కోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం ఉపయోగించిన విషయం విదితమే.

# ఒడిశా రైలు ఘటన దర్యాప్తులో కీలక పరిణామం

## పరారీలో ఉన్న ఉద్యోగిని పట్టుకున్న సిబిఐ

**భువనేశ్వర్, జూన్21:** దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఒడిశా రైలు ప్రమాద ఘటన దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పరారీలో ఉన్న సిగ్నల్ జూనియర్ ఇంజనీర్ అమీర్‌ఖాన్‌ను సిబిఐ అధికారులు పట్టుకున్నారు. అనంతరం తదుపరి విచారణను జరుపుతున్నారు. కేసు విచారణలో భాగంగా గతంలో అమీర్‌ఖాన్‌ను ప్రశ్నించిన అధికారులు మరోసారి విచారణ జరిపేందుకు వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉంది. దాంతో ఆ ఇంటిని సీజ్ చేసిన సిబిఐ అధికారులు వేట కొనసాగించి ఎట్టకేలకు అమీర్‌ఖాన్ ఆచూకీ గుర్తించారు. అసలు రైలు ప్రమాదం జరగడానికి కారణాలేంటి. దానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం గతంలోనే అమీర్‌ఖాన్‌ను సిబిఐ ప్రశ్నించింది. అయితే ఆ తర్వాత అమీర్‌ఖాన్‌పై సిబిఐ బృందానికి పలు అనుమానాలు ఉండగా అతని కదలికలపై నిఘా వేసింది. దీంతో మరోసారి ప్రశ్నించేందుకు వెళ్లగా అతను కుటుంబంతో సహా పారిపోయాడని గుర్తించారు. దీంతో సోరో ప్రాంతంలో అన్నపూర్ణ రైసు మిల్లు వద్ద ఉన్న అమీర్‌ఖాన్ అద్దె ఇల్లును సీజ్ చేశారు. అమీర్‌ఖాన్ స్వస్థలం సహా మిగిలిన వ్యక్తిగత వివరాలను సిబిఐ అధికారులు బయటికి వెల్లడించలేదు. అనంతరం సోరో ప్రాంతంలోని తెంటెయ్ ఛక్‌లో ఉన్న బాహానాగా స్టేషన్ మాస్టర్ ఇంటికి సైతం సిబిఐ వెళ్లింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైల్వేస్టేషన్‌లో అమీర్‌ఖాన్ సిగ్నల్ జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. అయితే రూళ్ల రాకపోకల విషయంలో సిగ్నల్ ఇంజనీర్ల పాత్ర కీలకంగా ఉంటుంది. సిగ్నల్స్, ట్రాక్ సర్క్యూట్‌లు, పాయింట్ మెషీన్‌లు, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల రిపేరింగ్, నిర్వహణ వంటి వాటిని ఈ సిగ్నల్ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారు. దీంతో దర్యాప్తులో కీలకంగా భావిస్తున్న సిగ్నల్ ఇంజనీర్‌ను సిబిఐ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలోనే అమీర్‌ఖాన్ పారిపోవడతో ఇప్పటికే అతనిపై సిబిఐ అధికారులకు ఉన్న అనుమానాలు మరింత తీవ్రమయ్యాయి.



# ఉగ్రవాదులకు అండగా చైనా భారత్ మండిపాటు

**న్యూఢిల్లీ, జూన్ 21:** పాకిస్థాన్ కేంద్రంగా విద్రోహ చర్యలకు పాల్పడుతున్న లష్కరే తోయిబా ఉగ్రవాది సాజిద్ మిర్‌ను నిషేధిత వ్యక్తుల జాబితాలో చేర్చకుండా చైనా అడ్డుపుల్ల వేసింది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. చైనాపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అనేక సభ్యదేశాలు మద్దతు ఇచ్చినప్పటికీ, ఈ ప్రతిపాదన విజయవంతం కాకపోతే, గ్లోబల్ కౌంటర్ టెర్రిజం ఆర్కి టెక్చర్‌లో నిజంగా ఏదో తప్పు ఉందని నమ్మడానికి మాకు న్యాయమైన కారణాలున్నాయి. అల్పమైన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను నిషేధిత జాబితాలో చేర్చలేకపోతే, మనకు ఉగ్రవాదంపై పోరాడే నిజమైన సంకల్పం లేనట్టే అని చైనాపై తీవ్రంగా మండిపడింది. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా ఉగ్ర ముఠాలో సాజిద్ మీరు 2001 నుంచి కీలక సభ్యుడిగా పనిచేస్తున్నాడు. 2006 నుంచి 2011 వరకు ఈ ముఠా విదేశాల్లో జరిపిన దాడులకు మీర్ ఇంఛార్జ్‌గా వ్యవహరించాడు. 2008లో ముంబైలో చోటు చేసుకున్న 26/11 పేలుళ్లలో ఇతడే కీలక సూత్రధారి. అతడిపై అమెరికా 5 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది. కాగా గతంలో సాజిద్ మీర్ చనిపోయినట్లు పాకిస్థాన్ ప్రచారం చేసింది. కానీ పశ్చిమ దేశాలు నమ్మలేదు. అతడి మృతిపై ఆధారాలు చూపించాలంటూ డిమాండ్ చేశాయి. దీంతో వెనక్కి తగ్గిన పాక్, గత యేడాది జూన్‌లో అతడికి 15యేళ్ల జైలు శిక్ష విధించింది. మరోపక్క భారత్ సాజిద్‌ను మోస్ట్‌వాంటెడ్ జాబితాలో చేర్చింది. సాజిద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని కోరుతూ భారత్, అమెరికా సంయుక్తంగా ఓ ప్రతిపాదననూ సిద్ధం చేశాయి. దీనిని ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలికి చెందినో ఆల్‌ఖైదాపై ఆంక్షల కమిటీ' సమావేశంలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించగా చైనా అడ్డుకుంది.





# ఇంజనీర్‌పై చేయి చేసుకున్న మహిళా ఎమ్మెల్యే

**ముంబయి, జూన్21:** మహారాష్ట్రలో ఓ మహిళా ఎమ్మెల్యే అందరి ముందు ఓ ఇంజినీరును దూషించడమే కాకుండా చెంప ఛెళ్లుమ నిపించారు. ఇందుకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. థానే జిల్లా మీరా భయందర్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఆక్రమణలను అధికారులు నేలమట్టం చేశారు. వీటి కూల్చివేతతో వర్షంలో చిన్నారులు, వృద్ధులు రోడ్డున పడ్డారంటూ మీరా భయందర్ ఎమ్మెల్యే గీత భరత్ జైన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలను ఎలా కూలుస్తారంటూ ఇద్దరు ఇంజినీర్లపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న జూనియర్ సివిల్ ఇంజినీర్ శుభమ్ పాటిల్‌పై చేయిచేసుకున్నారు. కాషిమిరాలోని పెంకర్‌పదా ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలను శుభమ్ పాటిల్ ఆధ్వర్యంలో కూల్చివేశారు. వర్షం కురుస్తున్నప్పుడే కూల్చివేతలు చేపట్టడంతో ఓ ఆరునెలల చిన్నారి, వృద్ధులు వర్షంలో తడిసి ముద్దయ్యారు. సమాచారం అందుకున్న గీతా జైన్ ఇంజనీర్లు శుభమ్ పాటిల్, సోనీతో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో శుభమ్‌పై చేయి చేసుకున్నారు.

# హోండురస్ మహిళా జైలులో మారణహోమం - 41 మంది కాల్చివేత

**టెగుసిగలప్ప, జూన్21:** హోండురస్ మహిళా జైలులో చెలరేగిన అల్లర్లు 41 మంది ప్రాణాలు తీశాయి. మరెంతోమంది గాయపడ్డారు. 26 మంది మహిళలు అగ్నికి ఆహుతికాగా, మిగతా వారిలో కొందరిని కాల్చి, కత్తితో పొడిచి చంపేశారు. హోండురస్ రాజధాని టెగుసిగలప్పకు 50 కిలోమీటర్ల దూరంలోని టమారా జైలులో ఈ దారుణం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఏడుగురు ఖైదీలకు టెగుసిగల్ప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటివరకు 41 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఫోరెన్సిక్ బృందం తెలిపింది. హింస తర్వాత జైలు నుంచి పలు తుపాకులు, పెద్ద పెద్ద కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హింసాకాండపై హోండురస్ అధ్యక్షుడు సియోమరా కాస్ట్రో విచారం వ్యక్తం చేశారు. జైలులో ఆధిపత్యం కలిగిన మరాస్ వీధి ముఠాల పనేనని అన్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. బారియో 18 ముఠా జైలులోని ఖైదీల సెల్ బ్లాకుల్లోకి చొరబడి కొందరిని కాల్చి చంపింది. మరికొందరిని తగలబెట్టింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి



# తమిళనాడులో నేటినుంచి 500 మద్యంషాపులు బంద్

**చెన్నై,జూన్ 21:** తమిళనాడు రాష్ట్రం మొత్తంగా గురువారం నుంచి 500 రిటైల్ లిక్కర్‌షాపులు మూతపడనున్నాయి. అసెంబ్లీలోచేసిన ప్రకటన మేరకు మొత్తం లిక్కర్‌షాపులను మూసివేయాలని ఉత్తర్వులు జారీచేసినట్లు తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ప్రకటించింది. ఇడి అరెస్టుచేసిన మంత్రి సెంథిల్ బాలాజీ గత ఏప్రిల్‌లోనే అసెంబ్లీలో ఈ ప్రకటన చేసారు. ప్రభుత్వరంగపరిధిలోపనిచేస్తున్న తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈఉత్తర్వులు అమలుకానున్నాయి. తమిళనాడుముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చేసిన ప్రకటన మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు గత ఏప్రిల్ నెల 20వ తేదీనే విడుదలయ్యాయి.

# వైఎస్ షర్మిలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నాం

**- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 లక్షల వరకు బ్యాంకు లోన్లు రద్దు - టిడిపి, వైఎస్సార్సీ మేనిఫెస్టోల కంటే కాంగ్రెస్ మేనిఫెస్టోనే బెటర్ - సీఎం వైఎస్ జగన్ అవినీతిపై కేంద్రం ఎందుకు స్పందించ లేదు - కాంగ్రెస్ నేత తులసి రెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ శర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి వెల్లడించారు. దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తెగా గౌరవించి, కాంగ్రెస్ పార్టీకి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తుంచుకుని వైఎస్ శర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన వెల్లడించారు. అయితే వైఎస్ శర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని ఆమె స్వయంగా చెప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ తరుపున ఏఐసిసి నుంచి కానీ, ఎపి కాంగ్రెస్ పార్టీ తరుపున కానీ ఎలాంటి సమాచారం తమ వద్ద లేదన్నారు. తాను కూడా వైఎస్ శర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నట్లు సోషల్‌మీడియాలోనూ పత్రికల్లో ప్రచారం జరుగుతున్నట్లు నేను కూడా మీ మాదిరిగానే చూశానని, తనకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని విలేకర్లు అడిగిన ప్రశ్నకు తులిసరెడ్డ సమాధానం ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టిడిపి మేనిఫెస్టోల కంటే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఎంతో బెటర్ అన్నారు. వాళ్ల మేనిఫెస్టోల గురించి ఆ రెండు పార్టీలు డప్పు కొడుతూ గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనే ఎంతో బెటర్ అని ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాతలను ఆదుకునే విధంగా ఆరు లక్షల వరకు వ్యవసాయ బ్యాంకు రుణాలను రద్దు చేస్తామని ఇదొక్కటి చాలు టీడీపీ, వైసీపీ మేనిఫెస్టోల కంటే బ్రహ్మాస్త్రం లాంటిదని ఆయన వెల్లడించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామని ఆయన వివరించారు. జాతీయ స్థాయిలో రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానం ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందన్నారు. అప్పుల ఊబి నుంచి రైతులను బయటకు తెచ్చేందుకు 6 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ సిద్దమైందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500లకే వంట గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6వేల చొప్పున సంవత్సరానికి 70వేల రూపాయలు ఇస్తామని ఆయన వెల్లడించారు. అదే విధంగా రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమలు పెరిగే విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాను అమలు చేస్తామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్తీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేస్తామన్నారు. అదే విధంగా విభజన చట్టంలో పేర్కొన్న అనేక సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయని అలాంటి వాటిలో కడపలో ఉక్కు కర్మాగారం, విశాఖ, విజయవాడలో మెట్రో రైలు, విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే పరిష్కరిస్తామన్నారు. ఈ విధంగా వైసీపీ, టీడీపీ మేనిఫెస్టోల కంటే ఎంతో గొప్పగా ఉన్న కాంగ్రెస్ మేనిఫెస్టోను గుర్తించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**సీఎం వైఎస్ జగన్ అవినీతిపై కేంద్రం ఎందుకు స్పందించ లేదు :** బిజెపి, వైసీపీ పార్టీల వ్యవహారం చూస్తే కేంద్రంలో దోస్తీ, రాష్ట్రంలో కుస్తీ పోటీలు అన్నట్లు ఉందని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాల్లో బిజెపి తన అధికారాన్ని ఉపయోగించి ఇడి (ఎన్‌ఫోర్స్‌టమెంట్ డైరెక్టరేట్), సిబిఐలను ప్రయోగించి దాడులు చేస్తోందని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలపై స్పందించడం లేదని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై ఏపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతోందని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదు లేకపోయినప్పటికీ విచారణల పేరుతో ఇక్కట్లకు గురి చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చట్టానికి లోబడే మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై విచారణ చేసినట్లు విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ సాకే శంకర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డి.వాసు, ఇతర నాయకులు రవికృప రామానాయుడు, నిశంత్‌రెడ్డి, పి.ఓబిరెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢం సారె సమర్పణలో వెల్లువెత్తిన భక్తబృందాలు



**ఇంద్రకీలాద్రి, జూన్ 21, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహారాజ మండపము 6వ అంతస్థులో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తి శ్రీ కనకదుర్గమ్మకు సారె సమర్పించడానికి శ్రీ కనకదుర్గ లలితాపారాయణ బృందం 300 మంది భక్తులతో చిట్టినగర్‌లోని నగరాల దేవాలయమైన శ్రీ సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి గుడి నుండి సంస్థ అధ్యక్షులు లింగిపిల్ల అప్పారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులతో 200 మంది బృంద సభ్యులు, నరస రావుపేట నుండి రమా దేవి బృందం మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందములు వారు మొత్తం 700 మందికి పైగా బృందం సభ్యులతో సారె సమర్పణకు రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించారు. అమ్మవారి దర్శనమునకు భుజముపై తీసుకు వచ్చిన దివ్యాంగుడికి అమ్మవారి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దర్శన ఏర్పాట్లు గావించారు.

**- అమ్మ సేవలోమంత్రి పినిపే విశ్వరూప్ :**
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు స్వామిఅమ్మవార్ల దర్శనార్థం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కుటుంబ సభ్యులతో రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, అలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. కార్యక్రమ ములో ఆలయ ఏఈవో పి.గురుప్రసాద్ ఎండో మెంట్ డిప్యూటీ కమీషనర్ రత్నంరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ సహాయ ఈవో పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అమెరికా ప్రముఖులతో మోడీ బిజీబిజీ!

**న్యూయార్క్, జూన్ 21:** అమెరికాపర్యటనలో భాగంగా న్యూయార్క్‌నగరానికి చేరుకున్న ప్రధానిమోడీకి ఘనస్వాగతం లభించింది. అమెరికా పర్యటన మొత్తం బిజీగా గడిపారు. వివిధ కంపెనీల సిఇఒలు, మేధావులు, విద్యావేత్తలు, నోబెల్ పురస్కారగ్రహీతలతోను, ఆర్థికరంగ నిపుణులు, కార్పొరేట్‌ప్రతినిధులతో అత్యంత బిజీగా గడిపారు. ప్రధానిమోడీతో టెస్లా అధిపతి ఎలాన్‌మస్క్ కలిసారు. మోడీతో భేటీ తర్వాత ఆయన ప్రధానిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇన్వెస్టర్లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా సత్వరమే భారత్‌కు తమ టెస్లా వస్తుందని, భారత్‌లో పెట్టుబడులకు తాము సిద్ధమేనని ప్రకటించారు. ఇంధనరంగంనుంచి ఆధ్యాత్మికతవరకూ భిన్న అంశశాలపై చర్చలుజరిగాయని, మోడీతో మరోసారి భేటీ కావడం ఎంతో గౌరవంగా ఉందన్నారు. అలాగే ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్‌గ్రహీత పాల్‌మ్రోమెర్‌తో కూడా భేటీ అయ్యారు. మానవజీవితాలు మరింత మెరగయ్యేందుకు సాంకేతికత ఏవిధంగా దోహదపడుతోంది అన్న అంశంపై మన నగరాలను మరింతసుస్థిరంగా ఎలా తీర్చిదిద్దగలమనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. అలాగే రచియత ఇన్వెస్టర్ రే డాలియోతోకూడా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంస్కరణలపై చర్చించడంతోపాటు భారత్‌తోమరింతపెట్టుబడులుపెట్టాలని డాలియోను మోడీ కోరారు. ప్రముఖ పరిశోధకుడు ర్బార్ట్ ఎఎఫ్ దుర్‌మ్యాన్‌తో కూడా మోడీ చర్చలుజరిపారు. భారత్‌లో బౌద్ధమతం, ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల ఎదుర్కొనేందుకు బౌద్ధ మతం ఏవిధంగా దోహదపడుతుందన్న అంశాలను చర్చించారు. అలాగే ప్రముఖ ఖగోళ శాస్త్రజ్ఞుడు నీల్ టైసన్‌తోకూడా భేటీ అయిన మోడీ అంతరిక్ష రంగంలో సంస్కరణలకోసం భారత్ తీసుకుంటున్న చర్యలు ఈరంగంవైపు యువతను ప్రోత్సహించేందుకు చేస్తున్న కృషి ఇతర అంశాలపై మాట్లాడినట్లు మోడీ తెలిపారు. విద్యావేత్తల బృందంతో కూడా మోడీ సమావేశం అయ్యారు. భారత్‌లో విద్యారంగం పటిష్టంచేసే అంశాలపై వారి అభిప్రాయాలను కోరారు.




జాతీయ విద్యావిధానంపై వారికి తెలిపినట్లు మోడీ ట్వీట్‌చేసారు. వైద్యరంగనిపుణులతో చర్చించిన మోడీ భారత్‌లో ఆరోగ్యవ్యవస్థ అమలవుతున్న తీరుతెన్నులు, మరింత మెరుగుపరిచే మార్గాలపై అభిప్రాయాలు కోరారు. వైద్యరంగంలోప్రవేశపెట్టిన సంస్కరణలు సాంకేతికతను ఉపయోగించి క్షయవ్యాధులవంటి వ్యాధులనిర్మూలనకు జరుగుతున్న కృషిని వివరించానని మోడీ తెలిపారు. మేధావులతో జరిగిన భేటీలో పరిస్థితులకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పనపై చర్చించినట్లు వెల్లడించారు. భారత్‌లో వస్తునన సానుకూల మార్పులు వాటిలో యువతపాత్రగురించి మేధావులకు వివరించినట్లు మోడీ ట్వీట్‌చేసారు. అమెరికా ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌తోకలిసి నేషనల్ సైన్స్ ఫౌడేషన్‌ను మోడీ సందర్శిస్తారు. అక్కడ భారత అమెరికా విద్యార్థులతో భేటీ అయ్యారని శ్వేతసౌధం ప్రకటించింది. వాటితోపాటే మోడీ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి కేంద్ర కార్యాలయంలోజరిగే యోగాడే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత కాలమానం ప్రకారం ఉదయం ఎనిమిదినుంచి తొమ్మిది గంటలవరూ జరిగింది. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మోడీ నివాళులర్పించాక యోగాడేనుప్రార:బించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలోని నార్త్‌లాన్‌లో ఈ యోగాడే కార్యక్రమాలుజరిగాయి. 180 దేశాలప్రతినిదులు యోగాడేలో పాల్గొన్నారు.

# విపక్షాలన్నీ ఏకమైనా పాలకపక్షం మళ్లీవైస్సార్సీదే

**- రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి**

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** మరో పదినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఆంధ్రప్రదేశ్ రాజకీయ దృశ్యంలో ఎలాంటి గందరగోళం లేదని, ముఖ్యంగా పాలకపక్షమైన వైకాపా కిందటి రెండు సాధారణ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరిగానే ముందుకెళ్తుందని రాజ్యసభ సభ్యుడు , వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఈ అంశంపై సోషల్‌మీడియాలో అనేక విషయాలు వెల్లడించారు.



ప్రతిపక్షంలో ఉన్నపుడే గుండె నిండా ఉన్న ఆత్మవిశ్వాసం, పాలక పార్టీగా అవతరించాక, వైకాపాలో రెట్టింపయ్యిందన్నారు. సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలోగానీ, ఆయన పార్టీలోగానీ, వచ్చే ఎన్నికలపై ఎలాంటి అస్పష్టత లేదా గందరగోళం ఏమాత్రం కన్పించవని అన్నారు. అయోమయం, ఎటూ తేల్చుకోలేని పరిస్థితులు, ఇవన్నీ తెలుగుదేశం, ఇతర ప్రతిపక్షాల్లోనే దర్శనమిస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభకు జరిగే 16వ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం తెదేపాకు, ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతినిధ్యం లేని మరో రెండు పార్టీలకు మధ్య ఎన్నికల పొత్తు గురించి దాదాపు ఏడాది నుంచి మీడియాలో ఊహాగానాలు, చర్చలు నడుస్తూనే ఉన్నాయని, ఈవిషయంలో ఏదీ తేలకుండా సస్పెన్స్ కొనసాగుతోందని అన్నారు. అయితే ప్రతిపక్షాల ఎత్తులు, జిత్తులు ఏమాత్రం పట్టించుకోకుండా పాలకపక్షమైన వైకాపా పూర్తిగా పాలనపైన, ప్రజాసంక్షేమంపైనే గత నాలుగేళ్లుగా దృష్టి కేంద్రీకరించిందని, ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత జననేత వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్, వరుసగా రెండు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించినట్టుగానే నవ్యాంధ్ర ప్రదేశ్‌లో కూడ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైకాపా వరుస విజయాలతో అధికారం కైవసం చేసుకుంటుందనే మాట సర్వత్రా విన్పిస్తోందన్నారు. మీడియా, ఎన్నికల నిపుణులు, రాజకీయ పండితులు సైతం ఎపి పాలనపక్షానికి దాని సంక్షేమ కార్యక్రమాల పట్ల తిరుగులేని ప్రజాదరణుందని, జనం తీర్పు మరో రెండు దశాబ్దాల వరకూ వైకపా పక్షానే ఉంటుందని అంచనా వేస్తున్నారని అన్నారు. ఎపిలో వైకాపాకు, ప్రభుత్వానికి అత్యధిక తెలుగు ప్రజానీకానికి సుపరిపాలన అందించటం, తాము రూపొందించి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించటం మినహా మరో ధ్యాస లేదనేది రాజకీయ చైతన్యం ఉన్న ఎవరిని అడిగినా చెబుతారని విజయసాయిరెడ్డి చెప్పారు. ఈ ఏడాది ప్రవేశపెట్టిన 2023-24వార్షిక బడ్జెట్‌లో ప్రత్యక్ష ప్రయోజన (నగదు) బదిలీ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.54,000 కోట్లకు పైగా సొమ్ము కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. మొత్తం బడ్జెట్ వ్యయంలో(రూ.2.79 లక్షల కోట్లు) ఇది దాదాపు 20శాతం, జన సంక్షేమ నగదు బదిలీ పథకాలకు ఇంత మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్రం దక్షిణాది ఎపి ఒక్కటే అంటే అతిశయోక్తి కాదని అన్నారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇంకా ఆంధ్రాను అప్పుల ఊబిలోకి ప్రభుత్వం నెట్టేస్తోందని ప్రతిపక్షాలు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున ఆన సిఎం జగన్ ప్రభుత్వం పట్టించుకోకుండా సత్యనిష్టతో , అకుంఠిత దీక్షతో ఈ ప్రజాసంక్షేమ పథకాలను (నగదు బదిలీ ప్రక్రియ)తో కొనసాగిస్తోందని అన్నారు. ప్రజాశ్రేయస్సే సర్వస్వమని భావించే సర్కారుకు అవసరమైన సొమ్ముసకాలంలో అందుతుందని వైకాపా పాలనలో రుజువైందని అన్నారు. అలాగే అసంతృప్తితో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రగిలిపోతున్నారనే దుష్ప్రచారం మధ్య వారికి తన శాయశక్తులా సర్కారు అండగా నిలుస్తోందని , కొత్త ప్రయోజనాలు వారికి అందేలా చూస్తోందని అన్నారు.

ఇటీవల వారికోసం ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ స్కీమ్ కూడ ఉద్యోగులకు నచ్చేవిధంగా ఉందని అన్నారు.. ఇన్ని సానుకూలాంశాలతో 2024 వేసవిలో జరిగే పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా గెలుపు నల్లేరుపై నడక మాదిరి ఉంటుందన్న రాజకీయ పండితుల అంచనాలు నిజం కాబోతున్నాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# ప్రాజెక్టుల సాధనకై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

≫పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు రుణమాఫీలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీగా రైతు గర్జన సభ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తులసిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని సిఎం జగన్ రైతు సంక్షేమాన్ని విస్మరించి వ్యవసాయ రంగం, నీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశ్చారు. వ్యవసాయ రంగానికి నిధులు ఖర్చు చేయకపోవడమే కాకుండా రాష్ట్రంలో ఒక్క పిల్ల కాలువ సైతం తవ్విన దాఖలాలు లేవని ఏకరువు పెట్టారు. దీంతో వెనుక బడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలు పూర్తిగా నష్టపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా రాష్ట్రానికి వరప్రదాయినిగా చెప్పుకునే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సైతం అతీగతీ లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో హెచ్ఎల్‌సి ద్వారా నీటి సరఫరా గగనమై పోయిందని గోరుచుట్టు మీద రోకలిపోటులా కర్ణాటకలో అప్పర్‌భద్రా లిఫ్ట్ ఇరిగేషన్, నవలి ప్రాజెక్టులు నిర్మిస్తే రాయలసీమ ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యం 10వేల క్యూసెక్కులకు పెంచుతామని ఎన్నికల సమయంలో నమ్మబలికిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు సీఎంగా బాధ్యతలు చేపట్టి హామీని విస్మరించి రైతులకు తీరని ద్రోహం చేశాడని విరుచుకు పడ్డారు. ఇటీవల అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన రైతులను సీఎం జగన్ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఓ వైపు సీఎం జగన్ రాష్ట్రంలో రైతులను వ్యతిరేకిస్తుంటే మరోవైపు కేంద్రంలో ప్రధాని మోదీ అన్నదాతల పట్ల మరితం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని దుయ్యబట్టారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన ప్రధాని మోదీ 2023 వచ్చినా వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతుల నష్టాల ఊబిలో పడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రధానికి చీమ కుట్టినట్లైనా లేదని ఏకరువు పెట్టారు. కనీస మద్దతు ధర కల్పించే క్రమంలో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల దయనీయ స్థితిని గుర్తించకుండా మద్దతు ధర ఇటీవల క ఇ్వంటాల్‌కు 140 రూపాయలు పెంచారని ఇంతకంటే దుర్మార్గమైన చర్య మరొకటి లేదని అసహనం వ్యక్తం చశారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులకు తీరని ద్రోహం చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడ బలుకుని రైతులకు చేస్తున్న అన్యాయంపై సీపీఐ, రైతు సంఘం పోరాటం ఉధృతం చేస్తామని ఆ క్రమంలోనే ఈ నెల 26న పోలవరం నిర్వాసితులను సమీకరించి అక్కడే భారీసభకు శ్రీకారంచుట్టామన్నారు. జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, లక్ష కుటుంబాలకు పైగా ఉన్న నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శిచిన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కేశవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, రంగయ్య, రమణ, నారాయణ స్వామి, గోపాల్, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, చిరంజీవి, నాగరాజు, వీరభద్రస్వామి, నాగార్జున, మల్లికార్జున, పెద్దయ్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శిలు, మండల కార్యదర్శిలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాది రైతులు, ప్రనజలు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గ లలిత పారాయణ బృందం ఆషాఢం సారె

**విజయవాడ, జూన్ 21, ప్రభాతవార్త :** శ్రీ కనకదుర్గ లలిత పారాయణ పారాయణ బృందం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో కొలువైన కనకదుర్గమ్మకు కొత్తగుళ్ల సమీపంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మందిరం నుండి కేరళ డప్పు, సన్నాయి మంగళ వాయిద్యాల నడుమ శ్రీ కనకదుర్గ లలిత పారాయణ పారాయణ బృందం అధ్యక్షులు గ్రంధి రాము, రాధికలు ఆషాడం సారె సమర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, కన్యకా పరమేశ్వరి కమిటీ సభ్యులు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కమిటీ పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ , కేసరి నాగమణి, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పోలేపల్లి సుబ్బు, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు కన్యకాపరమేశ్వరి సత్రం అధ్యక్షుడు మరియు కార్యదర్శులు బచ్చు వెంకట లక్ష్మీ వరప్రసాద్, బయన రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గ లలిత పారాయణ పారాయణ బృందం ఆధ్వర్యంలో ఆషాడమాస సారె సమర్పించడం హర్షనీయమని, లోకకళ్యాణార్థం ప్రతి కుటుంబం అమ్మవారికి సారె సమర్పించి, జగన్మాత అనుగ్రహం పొందాలని కోరారు. అనంతరం గ్రంధి రాము, రాధికమాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఆషాడ మాసం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకు సారె సమర్పిస్తున్నామన్నారు. వారంలో రెండు రోజులు దుర్గమ్మ సన్నిధిలో వందలాది భక్తులచే పారాయణం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్తీక మాసంలో అమ్మవారికి 10లక్షల గాజులు సమర్పిస్తున్నామని తెలిపారు.

# కోనేరులను అందంగా తీర్చి దిద్దుతాం

## అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న పట్టణంలోని నారదపుష్కరణి,జయరామారావువీధిలోని వైష్ణవ కోనేరులను కొత్త అందాలు సంతరింపజేయటానికి ఆహ్లాందంగా మార్చుతామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం చైర్మెన్ ఇఇ నూకారత్నంతో కలసి కోనేరులను పరిశీలించారు. పురాతనమైన కోనేరుల్లోని వైష్ణవ కోనేరు వద్ద రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో స్పందించిన చైర్మెన్ శ్రీనివాసులు అధికారులతో కలసి పర్యటించారు. అక్కడి పరిస్థితిని పరిశీలించారు. శ్రీకాళహస్తి పట్టణం రాజుల పాలనలో సాగింది. గతంతో ఇక్కడ నాలుగుమాడావీధుల్లో ఒకటి నగరి వీధిగా ఉండేది. పాతికేళ్ళ క్రితం వరకు కూడా ఇక్కడ రాజుల నివాసమున్న భవనాలు, అంతేకాక అద్దాల మహల్ ఉండేది. అలాగే పట్టణానికి చుట్టూ భూగర్భ జలాలు సజావుగా ఉండటానికి రాజులు కోనేరులను తవ్వించారు. ఈ నేపధ్యంలో దేవస్థానంకు అనుబంధంగా పట్టణ నడిబొడ్డులోని బాబూ అగ్రహారం వద్ద 'నారద పుష్కరణి' జయరామారావు వీధిలో వైష్ణవ కోనేరును ఏర్పాటు చేసారు. నారద పుష్కరిణిలో ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి అమ్మవార్లను తెప్పోత్సవం నిర్వహిస్తారు. అలాగే ఆడికృత్తిక సందర్భంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి తెప్పోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక వైష్ణవ కోనేరులో తై అమావాస్య సందర్భంగా శ్రీ ప్రసన్న వరదరాజస్వామి వారి తెప్పోత్సవాలు నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. 1992కి పూర్వం ఈ కోనేరులో శిధిలావస్థకు చేరుకున్నాయి. అప్పటి పాలకులు శాంతారాంజెపవార్, బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలు ప్రాధాన్యతను గుర్తించి మరమ్మత్తులు చేయించారు. పాడుపడిన కోనేరుల్లా ముళ్ళ పొదలు, పాములకు నిలయంగా ఉన్న వాటిని వాడుకలోకి తెచ్చారు. చుట్టు ఫెన్సింగ్ వేయించారు. కానీ పర్యవేక్షణ కొరవడింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుంబంధంగా ఉన్న నారదపుష్కరణి, వైష్ణవ కోనేరులను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నూకారత్నంతో కలసి పరిశీలించారు. ఈ రెండు కోనేరులను ఆధ్మాత్మిక చింతనతో కూడిన వాతావరణం కల్పించాలని పరిశీలించారు. ఇక్కడ వృద్దులకు వాకింగ్ ట్రాక్‌గాను ప్రతి రోజూ ఆధ్యాత్మిక ప్రసంగాలు, అలాగే ధార్మిక కార్యక్రమాలు నిర్వహణకు నైరుతి మూల వేదిక ఏర్పాటు చేయాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని యువతీయువకులకు సంగీతం, నృత్యం, నాట్యం, యోగా శిక్షణకు అనుకూలంగా వేదికను రూపకల్పన చేయాలని సూచించారు. ఇక కోనేరులోపల లైటింగ్‌తో పాటు సౌండ్ సిస్టమ్‌ను ఆధునీకరణ చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని కోరారు. ఈ మేరకు ఇఇ నూకారత్నం తమ శాఖకు ధర్మకర్తల మండలి చైర్మెన్ ప్రతిపాదనలను అంచనాలు తయారుచేయాలని సూచించారు. ఇక కోనేరుల చుట్టు కన్నుల విందుగా కుండీలను ఏర్పాటు చేసి పచ్చదనం పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెక్యూరిటిని నియమించినట్లు వివరించారు. పరిశీలనలో చైర్మెన్ శ్రీనివాసులు, సభ్యులు పసల సుమతి, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఏఇఇ రాజేశ్వరి, వర్క్ ఇన్సెపెక్టర్ బాలాజి సుదర్శనం రెడ్డి, మాజీ కౌన్సిలర్ కంఠాఉదయ్‌కుమార్, ముదిరాజ్ భాస్కర్, యతి రాజులు, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆశీస్సులతో 1700 కిలోమీటర్లు పాదయాత్ర చేశా

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



**వెంకటగిరి, జూన్ 21, ప్రభాతవార్త:** అందరి ఆశీస్సులతోనే యువగళం పాదయాత్ర 1700 కిలోమీటర్లు నడిచానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర డక్కిలికి 1700 కిలోమీటర్లు రావడంతో మైలురాయిని ఆయన ఆవిష్కరించారు. 1700 కిలోమీటర్ల పైలాన్ ఆయన పరదా తొలగించి ఆవిష్కరించారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంతో అలవోకగా 1700 కిలోమీటర్లు నడిచినట్లు లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర ప్రజా శ్రేయస్సు కోసమేనని తెలిపారు. అడుగడుగునా గ్రామాల్లో ఆయనకు హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులురెడ్డి, నాయకులు మస్తాన్‌యాదవ్, చంచలబాబుయాదవ్, జి.నాగేశ్వరరావు, కోటేశ్వరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గంజాయి ముఠా అరెస్టు



**ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జూన్ 21 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రాలకు గంజాయి సరఫరా చేస్తూ యువతను నేరాలకు ప్రోత్సహిస్తూ, సమాజంలో అసాంఘీక కార్యక్రమాలు పెచ్చుపెరుగుటకు కారకులైన గంజాయి విక్రయించే ముఠాను బుధవారం ఏర్పేడు పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఏర్పేడు పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఐయస్‌పి భవ్యకిషోర్ వివరాలను మీడియాకు వివరించారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1.33లక్షల విలువ కల్గిన 10.17కిలోల గంజాయిని ఐదుపాకెట్ల రూపంలో స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అంతేకాక నిందితులనుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.3వేల నగదు, ఆరు ఎటిఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో అదనపుఎస్‌పి రాజేంద్ర పర్యవేక్షణలో నిందితులను ఏర్పేడు సిఐ శ్రీహరి ఏర్పేడు పోలీసు సిబ్బంది ఏర్పేడు సమీపంలోని హెచ్‌పి గ్యాస్‌గోదాము సమీపంలో అదుపులో తీసుకున్నట్లు వివరించారు. ఈ స్మగ్లింగ్‌కు సంబంధించి అందిన రహస్య సమాచారం మేరకు గోదము వద్దకు చేరుకొని నిందితులు కేరళలోని త్రిశూల్ జిల్లాకు చెందిన రవీంద్రనాథ్, రంజిత్, నీలికల్‌మోహనన్ విష్ణులను అదుపులో తీసుకొని వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయి స్మగ్లింగ్‌కేసులో ఈ నెల 13న ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు వివరించారు. ఇంకా ముగ్గురు పరారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించటంలో ఉత్తమ సేవలందించిన సిఐ శ్రీహరి, హెడ్‌కానిస్టేబుల్ దామోదరం, జయశంకర్, కానిస్టేబుల్ ఢిల్లిబాబు, చక్రీనాయక్, హరిబాబు, క్రాంతికుమార్, మారిముత్తు, ప్రసాద్‌లను అభినందించారు. రివార్డులను ప్రకటించారు. ఈ సమావేశంలో డివైయస్‌పి భవ్యకిషోర్, ఏర్పేడు సిఐ శ్రీహరి, ఎఎస్ఐ జగన్మోహన్, హాబీబుల్లా, హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌బాబు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# 30 నుంచి జులై 10 వరకు కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలు

## రోజుకు 3 సెషన్లలో పరీక్షల కొనసాగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సంప్రదాయక డిగ్రీ,పీజీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 పరీక్షలను ఈ నెల 30 నుంచి ప్రారంభించనున్నారు. జులై 10 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ 3 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు మరొక సెషన్.. సాయంత్రం 4.30 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మూడో సెషన్లను నిర్వహించనున్నారు. మొత్తం 56 సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం పీజీ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనుండగా.. ఉస్మానియా,కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. మే 12నుంచి జూన్ 20 దర ఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే.



బుధవారం చేగూరు కన్హా శాంతివనంలో జరిగిన యోగాలో పాల్గొన్న కేంద్ర మంత్రులు వీరేంద్ర కుమార్, సహాయమంత్రి నారాయణ స్వామి

# ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా

## ఏకకాలంలో మూడువేల మంది దివ్యాంగులతో సామూహిక ప్రదర్శన

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్

**నందిగామ జూన్ 21,ప్రభాతవార్త :** ప్రపంచానికి మనదేశం అందించిన విలువైన వరం యోగా అని కేంద్ర సాంఘిక న్యాయం మరియు సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డిజిల్లా నందిగామ మండలం చేగూరు కన్హా శాంతివనంలో బుధవారం దివ్యాంగజన్ సామూహిక యోగ ప్రదర్శనలో భాగంగా కన్హాశాంతి వనంలో 16 రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 3వేల మంది దివ్యాంగులతో ప్రదర్శన చేసి చరిత్ర సృష్టించారు.ఇందులో దేశ వ్యాప్తంగా దృష్టిలోపం,వినికిడి లోపం లోకో మోటర్ల వైకల్యం మేదో మరియు అభివృద్ధి వైకల్యాలు ,ఆటీజం,సేరిబ్రల్ పాల్సీ తలసే మియా వంటి వైకల్యాలున్న వారితో సామూహిక ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దివ్యాంగజన్ చేసిన ఈ సామూహిక యోగా ప్రదర్శనలో ఏకకాలంలో దేశవ్యాప్తంగా చేసినట్లు చెప్పారు.ఈ ప్రదర్శన భారతదేశానికి గర్వకారణమన్నారు.యోగా సమాజంలో శాంతి సామరస్యాన్ని బిన్నత్వంలో ఎకత్వానికి దోహదపడుతుందని కేంద్ర సహాయ మంత్రి ఎ.నారాయణ స్వామి అభిప్రాయపడ్డారు.ఒకే చోట పెద్ద ఎత్తున దివ్యాంగులు సామూహిక యోగ ప్రదర్శన చేయడంతో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్లో మూడు రికార్డులను సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది.యోగ దినోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులకు పత్రాలను అందజేయడంతో పాటు దృష్టి వినికిడి లోపం ,అంగవైకల్యం కల్గిన 200 మందికి సహాయ ఉపకణాలను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడీ డైరెక్టర్ రాంకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి సురేష్ రెడ్డి కారును అడ్డుకున్న ఆరిజన్ డైరీ నిర్వహకురాలు శేజల్

## ఆడ కూతురు బాధను పట్టించుకోరా?

## సురేష్ రెడ్డి కాళ్లు పట్టుకున్న శేజల్ సన్నిహితులు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాత వార్త:** ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్ బుధవారం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి కారును అడ్డుకొని తన బాధను వ్యక్తపరిచింది. ఒక ఆడపిల్ల నెలరోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నన్ను లైంగికంగా వేధించాడని, నాకు న్యాయం చేయాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతూన్నరని తెలిపింది. అందరికి న్యాయం చేస్తున్నామనే తెలంగాణ ప్రభుత్వం నా గోడు మాత్రం వినిపించడం లేదని ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని, ఒక ఆడ కూతురుకు న్యాయం చేయలేకపోతుందని తన ఆవేదనను తెలిపింది. ఇది వరకే జాతీయ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేశానని, పోలీసుల దగ్గరికి వెళితే పట్టించుకోవడం లేదని నాకు న్యాయం ఎవరు చేస్తారని శేజల్ ఎంపీనా ప్రశ్నించింది. ఆమె సన్నిహితులు మాట్లాడుతూ ఇప్పటికే రెండు మూడుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆమెను కాపాడుకోవడం చాలా కష్టంగా ఉందని న్యాయంచేయాల్సింది పోయి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు తెలుసుకున్న ఎంపీ సురేష్ రెడ్డి అధికారులతో మాట్లాడుతానని మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# పిసిసి అధికార ప్రతినిధులు, మీడియాకో ఆర్డినేటర్లను నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** టిపిసిసి అధికార ప్రతినిధులు, టిపిసిసి మీడియా కో ఆర్డినేటర్‌లను ఆ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అధికార ప్రతినిధులుగా కత్తివెంకట స్వామి, సత్యం, మహేష్ కొనగాల, హర్షవర్ధన్‌రెడ్డి, నిజాముద్దిన్, స్రవంతిరెడ్డి, భవానిరెడ్డి, బౌరి సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, దామోదర్ ఆవెలి, జ్ఞానసుందర్, రాజశేఖరరెడ్డి, బండి సుధాకర్‌గౌడ్, సామ రాంమోహన్‌రెడ్డి, కత్తి కార్తీకగౌడ్, సంధ్యరెడ్డి, బాలకృష్ణ, యోగేష్‌రెడ్డి, వెంకట రామన, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, లింగంయాద్ రవిచంద్ర, దయాకర్, కృష్ణతేజ, జహీర్, వెంకట రత్నం, ఆచారి, ఉదయ్ చంద్ర, వెంకటనాయక్‌లను నియమించారు. మీడియా కో ఆర్డినేటర్‌లుగా వచన్ కుమార్, శ్రీకాంత్‌యాదవ్‌లను నియమించారు.

# బొడ్రాయి మీద ప్రమాణం చేయి..గ్రామ దేవత మీద ఒట్టు వేయి

## మంత్రి కెటిఆర్‌కు సవాల్ విసిరిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో డబ్బు, మద్యం పంచబోమని బొడ్రాయి మీద ప్రమాణం చేయి, నీ పాలన మీద నమ్మకమే ఉంటే పోలీసుల సాయం తీసుకోనని గ్రామ దేవతల మీద ఒట్టు వేయి అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. తెలంగాణ సొమ్ముతో సొంత ఖజానా నింపుకుని దేశ రాజకీయాలనే కొనేంత కాజేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకోవడం లేదట, ఓటర్లకు డబ్బు, మద్యం పంచట్లేదట, చిన్నదొర చెప్పిన ఈ దశాబ్దపు పెద్ద జోక్ అన్నారు.ముందుగానే ప్రశ్నించే గొంతులను హౌజ్ అరెస్టులు చేయించేటోడు, అడ్డం పొడుగు మాటలు చెప్పే పిచ్చోళ్లు కాదు తెలంగాణ ప్రజలు, అన్నం పెట్టే రైతులకు బేడీలు వేసి, చంటి బిడ్డలు తల్లులు అని చూడకుండా, జైళ్లకు పంపిన హింసాత్మక పాలన మీద అన్నారు. పోలీసు వ్యవస్థను మీ బానిస వ్యవస్థగా మార్చారు.

# ఉష్ణోగ్రతలపై ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశాం

## కేంద్ర మంత్రి విడియో కాన్ఫరెన్స్‌లో హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ ముందస్తుగా అప్రమత్తమై ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవల్సిన చర్యలపై ఏడు రాష్ట్రాల ఆరోగ్య శాఖామంత్రులు, విపత్తు నిర్వహణ అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. రాష్ట్రంలో మార్చి మొదటి వారంలోనే సమీక్ష నిర్వహించామని.. జిల్లాకు ఇద్దరు చొప్పున వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారి ద్వారా సబ్ సెంటర్, పీహెచ్‌సీ సహా అన్ని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందికి జిల్లాస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పబ్లిక్‌హెల్త్ రెస్పాన్స్, హాస్పిటల్ రెస్పాన్స్ వ్యవస్థలను సంసిద్ధం చేసినట్టు చెప్పారు. తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగామన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, పీహెచ్‌సీ, యూహెచ్‌సీ సహా అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతోపాటు.. అన్ని చర్యలను తీసుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ సకాలంలో అప్రమత్తం చేయడం వల్ల అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత వేగవంతం అవుతుందన్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి రాష్ట్ర ప్రజలకు సూచించారు.



బుధవారం కేంద్రమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న హరీష్ రావు

# నూతనంగా 300 అమ్మఒడి వాహనాలు

## కొత్తగా మరో 204 అంబులెన్సులు

## 108, 102 పార్థివ దేహాల వాహనాలపై సమీక్షించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించేందుకు అధిక బడ్జెట్‌ను కేటాయించినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించే 108, 102, అమ్మఒడి వాహనాలు, పార్థివ వాహనాల పని తీరు, నిర్ధేశించిన సమయంలో అందించాల్సిన సేవలపై మంత్రి హరీష్ రావు సమీక్షించారు. కొత్తగా 300 అమ్మ ఒడి వాహనాలను కొనుగోలు చేసి వాటిని జులై మొదటి వారంలోగా ఉపయోగం లోనికి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 102 వాహనాల పనితీరు ప్రశంసిస్తానని మంత్రి తెలిపారు. అలాగే కాలం చెల్లిన 108 వాహనాల స్థానంలో కొత్తగా కొనుగోలు చేస్తున్న 204 అంబులెన్స్‌ల కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రస్తుత, పాత అంబులెన్స్‌ల స్థానంలో కొత్త అంబులెన్స్‌లు పేషంట్లకు మెరుగైన సేవలు అందించడంతోపాటు పేషంట్‌ని త్వరగా ఆసుపత్రికి చేర్చి వైద్యం అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభు త్వ ఆసుపత్రుల్లో మరణించిన వారి పార్థివ దేహాల తరలింపు కోసం ఉపయో గిస్తున్న పార్థివ వాహానాలు 34 అదనంగా మంజూరు చేసుకొని వాటి సేకరణ, బ్రాండింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసుకొని అవి కూడా జులై చివరి నాటికి వాడకంలోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు

## జిల్లాలో 183 పాఠశాలలను మన ఊరు మన బడి ద్వారా ఆధునీకరించాం

## వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



బుధవారం చిన్నమందడిలో మన ఊరు మన బడి పథకంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**పెద్దమందడి,జూన్21,ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలపాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మన ఊరు మన బడి కార్యక్రమంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను సౌకర్యాలను అందించేందుకు రాష్ట్రంలో 7వేలకు పైగా పాఠశాలలను మన ఊరు మన బడి పథకంలో మొదటి విడతలో ఎంపిక చేయడం జరిగిందని వనపర్తి జిల్లాలో 183 పాఠశా లలను మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దమందడి మండలం బుగ్గపల్లి తండా, అనకాయపల్లి తండా, దొడగుంటపల్లి, చిన్నమందడి, ముందరితండా, చికిరి చెట్టుతండా, వీరాయిపల్లి, స్కూల్ తండా , వెల్టూరు గ్రామాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా ఆధునీకరించిన పాఠశాల భవనాలను ఆరోగ్య ఉప కేంద్రాలను , అంగ న్వాడీ, వంట గదులను , గ్రామ పంచాయతీ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మంత్రి నిరం జన్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పలు వేసి సమాధానాలు రాబట్టారు. 9 ఏళ్ల తెలంగాణలో అన్ని విజయాలే అని ఒకనాడు కరెంటు లేదు కానీ నేడు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంచినీళ్లు, పంటలు అమ్ముకునేం దుకు రహదారులు లేక ఇబ్బందులకు గురయ్యేవారని , నేడు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య లేకుండా సమస్యలను పరిష్కరిస్తు న్నామని ఆయన అన్నారు. గతంలో వైద్యానికి నోచుకోలేని ప్రజలు నేడు జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటుతో పాటు 600 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రూ.25 లక్షలతో నిర్మించిన చిన్నమందడి పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి,జిల్లా గొర్రెలపెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డిజిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక దివస్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యం అనే అంశంపై స్వామి బోధమయానంద ప్రసంగించారు. వ్యక్తి తనను తాను ఎలా నిర్బంధిం చుకుంటున్నాడో, దాని నుంచి ఎలా బయట ప డాలని దానిని తెలియచేయడమే ఆధ్యాత్మికం ద్వారా ఆరోగ్యమని ఆయన తెలిపారు. ప్రపంచానికి యోగా పరిచయం చేసింది మనదేశమేనని ఆయన అన్నారు. యోగా వ ల్ల అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, మన ఆరోగ్యం చక్కగా వుంటుందని ఆయన తెలిపారు. యోగా అనేది ధ్యానం మాత్రమే కాదని, ఆత్మశుద్ధి కూడా వుండా లని అన్నారు. దీనివల్ల మానసికంగా శారీరకంగా మనం మరిం బలోపేతం అవుతామని స్వామి తెలిపారు. ప్రస్తుత సమాజంలో మతం అనే దాని అర్థాన్ని ఆందోళనక రంగా మార్చారని, ఆంగ్లంలో దీనికి అపార్థం కలిగేలా అర్థం వస్తోందని ఆయన ఆవేదన చెందారు. మతం అంటే భారతీయ భాషల్లో తత్వం, ధర్మం అనే అర్థమని స్వామి వివరించారు. అయితే ప్రతీ మతంలోనే వ్యత్యాసాలున్నాయని, వీటిలో ట్రూత్ అనేది తత్వమని ఆయన విపులీకరించారు. అధికారులు విధి నిర్వహణలో నిత్యం విధి నిర్వహణో ఎంతో ఒత్తిడితో వున్నా రోజుకు కనీసం అరగంట అయినా ఆధ్యాత్మికంతో గడపాలని ఆయన సూచించారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో దూసుకు పోతుందంటే అందుకు పక్కా ప్రణాళికలతో వ్యవహరించడమే కారణమని తెలిపారు. తెలంగాణ తొమ్మిదేళ్ల అభివృద్ధిలో పోలీసుల పాత్ర కూడా వుందని ఆయన తెలిపారు. మనదేశ సంస్కృతి మనకు గుర్తింపు తెచ్చిందని, ఈ పరంపరను కొనసాగించడంలో రామకృష్ణ మఠం లాంటి సంస్థ లు చేస్తున్న కృషిని డిజిపి ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరక్టర్ సందీప్ శాండిల్యా, పోలీసు సంక్షేమ విభా గం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆధ్యాత్మిక దివస్ సందర్భంగా డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజ రైన రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానందకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన డిజిపి అంజనీ కుమార్

# బక్రీద్ పండుగ పురస్కరించుకుని కొత్వాల్ ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన జరగనున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం నాడు పోలీసు సహా ఇత ర విభాగాల అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగకు అన్ని సర్కారీ విభాగాల అధికారులు పక్కాగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా జంతు వధశాలలు నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఆరోగ్యం తో వున్న జంతువులనే వధించాలని, అనారోగ్యంతో వున్న వాటిని చంప రాదని ఆయన కోరారు. జంట నగరాలు, శివార్లలో 24 గంటల పాటు చెక్ పోస్టులు సవ్యం గా పనిచేయాలని, అక్రమంగా ఎక్కడా పశువులను తరలించకుండా చూడాలని, ఇదే సమయంలో ఎవరూ చట్టాలను అతిక్రమించకుడా చూడాలని ఆయన ఆదేశించారు. ఇలా చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆ యన ఆదేశించారు. ఇదే సమయంలో జంతు వధశాలల్లో శానిటైజేషన్ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన కోరా రు. బక్రీద్ వేళ మసీదుల వద్ద భద్రత పెంచాలని, ఇదే సమయంలో సోషల్ మీడియాపై నిఘా వుంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), జాయింట్ సిపిలు పరిమళ హన్నా నూతన్ (పరిపాలనా విభాగం) శ్రీనివాసులు (సాయుధ బలగం), సైబరాబాద్ జాయింట్ సిపి సత్యనారాయణ, బల్దియా అదనపు కమిషనర్ ప్రియాంకతో పాటు రవాణా, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌విఎస్ దవాఖానలో ఇడి దాడులు

## మెడికల్ కళాశాలలోనూ సోదాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 21, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానతోపాటు మెడికల్ కళాశాలలోనూ ఈడీ సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచే ఈడీ అధికారులు రైడ్ ప్రారంభించారు. ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ, డెంటల్, నర్సింగ్ కళాశాలలోనూ అధికారులు సోదాలు చేశారు. ఈమేరకు ఎంబీబీఎస్ సీట్లు, పీజీ సీట్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఈడీ అధికారులు 13 బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎస్‌వీఎస్ బ్రాంచుల్లో కూడా దాడులు చేపట్టారు. 6 జిల్లాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించగా అందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానలో సోదాలు నిర్వహించి కళాశాల నిధులు, సీట్ల వ్యవహారానికి సంబంధించి అవకతవకలు జరిగాయన్న అనే నేపథ్యంలో ఆరుగురు అధికారులు తనిఖీ చేపట్టినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ఇటీవలే హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఈడీ అధికారులు ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డికి సంబంధించిన ఇండ్లు, ఆఫీసులు, కంపెనీలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు సేకరించగా, రాష్ట్రంలో మళ్లీ బుధవారం ఈడీ సోదాలు నిర్వహించడంతో కలకలం రేగింది.




# స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్21:** తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వారి సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధన కోసం వారు చేసిన కృషి అజరామరమైనది అని సిఎం అన్నారు. జయశంకర్ ఆకాంక్షించిన మహోజ్వల తెలంగాణను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సమాజం ఆవిష్కరించుకుంటున్నదని, ఇది గర్వించదగ్గ సందర్భంగా సిఎం పేర్కొన్నారు. ఇటువంటి చారిత్రక సందర్భంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉండి వుంటే ఎంతో సంతోషించే వారని, వారు లేకపోవడం బాధాకరమని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ సార్ ఆశాలు, తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిలో నిత్యం ప్రతిబింబిస్తూనే ఉంటుందని, తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

# సిఎం కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలి

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణకు రూ.1,68,647 కోట్ల రూపాయలను మించి రూపాయి ఎక్కువ ఇచ్చినట్లుగా నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి కెటిఆర్ మూడు రోజులు నుంచి ఏం చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా బిజెపి నాయకులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు మీ ముందు ఉంచారన్నారు. మీరు చెప్పిన రూ.1,68,647 కోట్లు కాదు, టాక్స్ డివల్యూషన్ ఫండ్ 1,78 వేల కోట్లు కేవలం ఎనిమిది సంవత్సరాలకన్నారు. అదీ కాకుండా రూ.4,98,531 కోట్ల రూపాయలు అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో తెలంగాణాకు ఖర్చుపెట్టిందన్నారు. ఈ విషయాలన్ని రుజువు చేశాం. మరి మంత్రి కెటిఆర్ ఎందుకు రాజీనామా చేయాలేదని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ విషయంలో మంత్రి కెటిఆర్ ఫెయిల్యూర్ అని మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చెప్పారని, మంత్రి రాజీనామా చేయాలేదన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ ఐటి మంత్రి రాజీనామా చేయాలని, మ్యాన్‌హోల్‌లలో పసి ప్రాణాలు పోయినా మున్సిపల్ శాఖ మంత్రిగా ఎందుకు రాజీనామ చేయలేదని ప్రశ్నించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అమరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గురువారం జరిగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో అమర వీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్‌లను, వివిధ విభాగాల అధికారులను ప్రభుత్వం సిబ్బందిని సిఎస్ అభినందించారు. ప్రతిగ్రామంలో ఉదయం 11గంటలకు సమావేశమై అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలన్నారు. ఈ సందర్భంగా అమరుల సంస్మరణ తీర్మానం, అదేవిధంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తు, కార్పోరేషన్‌లు, జిల్లా పరిషత్‌లలో నిర్ణీత ఫార్మాట్‌లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను ప్రస్తుతించాలన్నారు.

# జిహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, సిసిపి దేవేందర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో ఎస్ఆర్ నగర్ నారాయణ విద్యార్థుల అపూర్వ ప్రతిభ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** దేశంలోని పేరుగాంచిన ఐఐటీ కాలేజీల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్ఆర్ నగర్ జోన్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో అదరగొట్టారు. వివిధ కేటగిరీల్లో ఏ సాయిశ్రీశాంత్ 54వ ర్యాంక్, పప్పుల యశ్వంత్ 278వ ర్యాంక్, న్యా సంజయ్ నాయక్ 565వ ర్యాంక్, మహమ్మద్ అబ్దుల్ ముఖీత్ 591వ ర్యాంక్, చందలూరి సాయి సాత్విక్ 668వ ర్యాంక్, ఆర్ దేవేందర్ 695వ ర్యాంక్, రఖీబ్ అన్సారీ 1043వ ర్యాంక్, కెమంద అబీష్ 1265వ ర్యాంక్, జాదవ్ కుమార్ రాజ్‌వంశీ ఠాకూర్ 1666వ ర్యాంక్ సాధించారు. అలాగే ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సాయి శశాంక్ గుటూరి 1140వ ర్యాంక్, పి సోలోమన్ రత్నేష్ 2293వ ర్యాంక్, హర్షల్ ఆనంద్ షా 2535వ ర్యాంక్, సాయి కౌషిక్ సాధు 3832, కె తక్షిల్ రెడ్డి 4147వ ర్యాంక్ సాధించారు. అలాగే అన్ని కేటగిరీల్లో 3000 లోపు 14 ర్యాంకులు, 5000 లోపు 23ర్యాంకులు, 10వేల లోపు 31 ర్యాంకులు సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంకా నారాయణ విద్యా సంస్థల డీన్లు జి శ్రీనివాసరెడ్డి,వెంకటపతిరాజు,ఏజీఎం బాలాజీకుమార్,శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు మొక్కుబడిగా నిధులు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** హిందుగాళ్లు, బొందు గాళ్లు అంటూ నానా దుర్భాషలాడిన సిఎం కెసిఆర్ యాదాద్రి ఆలయాన్ని పెట్టుబడి పేరుతో అభివృద్ధి చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. వేములవాడ, అలంపూర్ జోగుళాంబ, ధర్మపురి, కొండగట్టు, బాసర, కొమ్మురవెల్లి, భద్రాద్రి ఆలయాలకు మొక్కుబడిగా నిధులు కేటాయించారని బండి సంజయ్ అన్నారు. ట్విట్టర్ వేదిక స్పందించిన ఆయన కోట్లకు కోట్లు ఇస్తాననే మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని పక్కన పెడుతూ ఈ ధర్మాన్ని తిట్టేవారిని తలపైకెత్తుకుంటావని విమర్శించారు. ఆత్మసాక్షిగా కూడా అబద్దాలే చెప్పే నీకు ఆధ్యాత్మికత ఎక్కడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇక గొర్రెల పంపిణీ వేగవంతం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం అమలు చేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయనుంది. ఈ నెల 9వ తేదీన ప్రారంభించిన గొర్రెల పంపిణీ రెండో విడత కార్యక్రమం ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం, ఎండ తీవ్రత, వడగాల్పులు వంటి ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఈ పంపిణీ కార్యక్రమం వెనుకబడిపోయింది. ఈ నెల 9వ తేదీన తెలంగాణలోని 99 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 2,528 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. మరో రెండు మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాకతో ఉష్ణోగ్రతలు తగ్గనున్నందున రానున్న వారం పది రోజుల్లో గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. రెండో విడతలో గుర్తించిన 3 లక్షల 38 వేల మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయా జిల్లాలలోని లబ్ధిదారులకు పక్క రాష్ట్రాల నుండి గొర్రెలను కొనుగోలు చేసి పంపిణీ చేయనుంది.

# మొగల్తూరు మండలం నవుడూరు

## పంట మునిగింది రైతులకు నష్టపరిహారం చెల్లించండి పొత్తూరి

మొగల్తూరు జూన్ 21 ప్రభాత వార్త : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పంట మునిగింది రైతులకు నష్టపరిహారం చెల్లించండి అనే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో మొగల్తూరు మండలం నవుడూరు గరువు గ్రామంలో బుధవారం పంట మునిగింది రైతులకు పరిహారం ఇవ్వండి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో పండించిన పంటకు సరైన ధర ఇవ్వకపోగా ప్రజలను దోచుకుంటుందని , పండిన ధాన్యం కొనుగోలు చేయలేని వ్యవస్థలో ఉన్నామని మన ధాన్యం అమ్మాలి అంటే మిల్లర్స్ కు ఒక బస్తాకు నాలుగు కేజీలు చొప్పున కటింగ్ ఇస్తున్నారని రవాణా ఖర్చులు , ముక్క విరిగిందని కొనుగోలు చేయట్లేదని ఈ విధంగా ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతూంటే రైతు ఏమైపోతాడని, ఎకరాకి 25 వేల రూపాయలు



చొప్పున నష్టం వాటిల్లుతుందని పండించిన రైతుకు ఏం మిగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు ఈ నష్టాన్ని భరించేందుకు మరల 2024 లో మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చాక రైతులకు ఈ నష్టాన్ని అందజేస్తామని రైతులు వద్ద నుండి అప్లికేషన్ తీసుకొని పూర్తి చేయించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుబ్బల నాగరాజు పేచ్చేటి నాగేశ్వరరావు చింతపల్లి చిన్న బాలకృష్ణ గూడూరి బోసు పాల రాంబాబు గొంది రాజు కలిదిండి కుమార్ బాబు పాలపర్తి కామేశ్వరరావు భోగరాజు పంపన భగవాన్ చెల్లుబోయిన పెద్దిరాజు ఎర్రం శెట్టి నాగేశ్వరరావు తిరుమని హేమంత్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# న్యాయస్థన ప్రాంగణం లో యోగ దినోత్సవం



భీమవరం జూన్ 21 ప్రభాతవార్త : నేడు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు భీమవరం 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి శ్రీ సత్య దేవి అధ్యక్షతన స్థానిక కోర్టు ప్రాంగణంలో ఉదయం 8.00 గంటలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్యాత్మిక గురువు కె గోపాల స్వామి పర్యవేక్షణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో సంయుక్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు మాట్లాడుతూ యోగా యొక్క ప్రధానాంశం ప్రాణాయామం, ధ్యానము, జ్ఞానము అని ప్రతి రోజు యోగా చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి, సంపూర్ణ ఆరోగ్యం, వృత్తి నైపుణ్యం, ఆధ్యాత్మిక జ్ఞానం పొందటంతో పాటు రక్తపోటు, మధుమేహం, ఉబ్బసం వంటి వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ సత్య దేవి మాట్లాడుతూ ఈ ఒక్క రోజు మాత్రమే కాకుండా అనునిత్యం యోగా, ప్రాణాయామం చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే మంచి ఆరోగ్యాన్ని, శారీరక దారుఢ్యం పొందవచ్చు అని తెలిపారు. భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగల్ వెంకట రమణారావు మాట్లాడుతూ ప్రతి రోజు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడిని అధిగమించొచ్చన్నారు. తదనంతరం యోగాసనాలు అభ్యసించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి . అప్పల స్వామి , ఎ . పవన్ కుమార్, జి . సరోజ్ బాబు, భీమవరం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి. రమేష్ బాబు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ కార్యవర్గం ఆరోగ్యానికి ఉపయోగకరమైన రాగిజావ ను అందరికీ ఇచ్చియున్నారు.

# ఎస్ ఆర్ కె ఆర్ లో యోగా దినోత్సవం



భీమవరం జూన్ 21(ప్రభాతవార్త):నిరంతరం యోగ సాధన తో మంచి ఆలోచనలు, జ్ఞాన శక్తి, క్రియ శక్తి లభించి అనుకున్నవి సాధించగలరని బెంగళూరుకి చెందిన శ్రీ ఠిటి సీతక్ అండ్ ఫౌండర్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణలో జాతీయస్థాయిలో సేవలు అందిస్తున్న కె నందకిషోర్ అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాలు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని యోగ, వ్యక్తిత్వ వికాసం పై యువతను చైతన్యం చేశారు. ప్రపంచానికి భారత యోగ ఆదర్శనీయమన్నారు. క్రమ పద్ధతిలో నిరంతరం యోగ సాధన చేస్తే యోగ సాధకుడు సాధించలేనిది ఏమీ ఉండదని ఆయన నొక్కి చెప్పారు. యోగ సాధకుడు ప్రకృతిని ప్రేమించాలని, తన జీవన శైలిలో కొంతైనా తోటి వారికి సహాయకారిగా ఉన్నప్పుడే పరిపూర్ణత సాధించి అనుకున్న లక్ష్యాలు అందుకోగలరు అన్నారు. యోగశక్తి అంటే మనసు శరీరం చెడు ఆలోచనల వైపు వెళ్లకుండా చెడు పదార్థాల వైపు వెళ్లకుండా మంచిని ఆలోచిస్తూ ముందుకు నడపగలిగే శక్తి ఒక్క యోగాకే ఉందన్నారు. విద్యార్థి యువత దీనిని ఆచరిస్తే మంచి ఫలితాలు పొందగలరని నొక్కి చెప్పారు. సాంకేతిక విజ్ఞానం లేని రోజుల్లోనే మంచి సంపదలు ప్రకృతిలోని భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని మంచి ఆలోచనలు పురాతన కాలంలో పెద్దలకు రావడం వల్లనే ప్రపంచానికి ఆదర్శవంతమైన, వేదాలను అందించగలిగామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ కళాశాలలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల కెమిస్ట్రీ హెడ్, యోగ ఇన్చార్జ్ డాక్టర్ పి భవాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కళాశాల విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్, ఎస్ ప్లస్ కోర్సులు, నిత్యం యోగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఉత్తమ ఫలితాలు సాధించి తల్లితండ్రులకు, కళాశాలకు మంచి ఖ్యాతి తెచ్చి పెడుతున్నారని ఆమె పేర్కొన్నారు. కళాశాల పీఫుల్స్ అసోసియేషన్ ఫర్ ఇన్నర్ ఇంజనీరింగ్ ( పిఏఐ ఈ), ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, కళాశాల పూర్వపు ట్రైబియన్ పి నరసింహారాజు, యోగా ట్రైనర్ పి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్ పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

# 'ఆర్ యూ బి' నిపరిశీలించిన కేంద్ర మంత్రి



భీమవరం జూన్ 21 ప్రభాతవార్త : భీమవరంలో నూతనంగా నిర్మించి వినియోగంలో ఉన్న రోడ్డు అండర్ బ్రిడ్జ్ (ఆర్ యూ బి) ని పరిశీలించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతీయ ప్రవీణ్ పవార్. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలో లెవెల్ క్రాసింగ్ నంబర్ 115 స్థానంలో కొత్తగా నిర్మించిన రోడ్డు అండర్ బ్రిడ్జ్ (ఆర్ యూ బి ) నెం.231ని బుధవారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతీయ ప్రవీణ్ పవార్ సంబంధిత అధికారులతో కలిసి ఆర్.యు.బిని పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ ఆర్.యూ.బి.ని ఆర్.వి.ఎన్.ఎల్ అధికారులు రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ నిర్మాణం వల్ల భీమవరంలోని రద్దీగా ఉండే వాణిజ్య పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని నివారించడం ద్వారా రోజువారీ ప్రయాణికులకు ఇది పెద్ద ఉపశమనాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ " సబ్ కా సాత్-సబ్ కా వికాస్ " సూత్రంతో దేశం ముందుకు వెళ్తోందని, సమ్మిళిత అభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా నిజమైన స్ఫూర్తితో సహకార సమాఖ్యను నిర్ధారిస్తుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో భీమవరం %c% పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలకు అందుబాటులోకి మరియు జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడంతోపాటు నగరాన్ని జాతీయ రహదారి నెం.16 %c% 216తో అనుసంధానించడం ద్వారా ఆర్ యూ బి 231 ప్రజలకు పెద్ద వరం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రయాణ్ కెనాల్‌కు అనుకుని ఆర్.యూ.బి -231 నిర్మాణాన్ని చేపట్టడంతోపాటు 7 నెలల రికార్డు సమయంలో దీన్ని పూర్తి చేయడం జరిగిందని ఆమె తెలిపారు 100% విద్యుదీకరణ, తో పాటు అన్ని ముఖ్యమైన నగరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తోందని, రాష్ట్రాలకు మౌలిక సదుపాయాల కేటాయింపులను అనూహ్యంగా పెంచిందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అలాగే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కేంద్రం కట్టుబడి,ఉందని ఇందుకోసం కేంద్రం దృఢ సంకల్పంతో పని చేస్తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంలో ఆర్ డి వో దాసి రాజు, తహశీల్దార్ వై.రవి కుమార్, రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శంకర రామాంజనేయులు, బి జె నాయకులు బి హెచ్ శ్రీనివాస వర్మ, పాకా సత్యనారాయణ, తది తరులు పాల్గొన్నారు.

## కొట్టు బాబుల మృతికి తెదేపా నాయకులు సంతాపం



భీమవరం జూన్ 21 ప్రభాతవార్త :తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మావుళ్ళమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టు సత్యనారాయణ బాబులు మరణం తెలుగుదేశంపార్టీకి తీరనిలోటని జిల్లాపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గం ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయతగా చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కొట్టుబాబులు మనల్ని వీడిన విషయాన్ని జీర్ణించుకోలేమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. సంతాపం తెలియజేసిన వారిలో రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి రాష్ట్ర అంగన్వాడి సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేధాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ మావుళ్ళమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ గనుషుని తిరుపాల్ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# నేడు జంగారెడ్డిగూడెంలో విద్యుత్ సరఫరా నిలుపుదల

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు తొలగించే నిఇమత్తం, మెట్ట మీద గల సబ్ స్టేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డు, రాజుల కాలనీ, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉప్పలమెట్ట, రావూరి జంక్షన్, సుబ్బంపేట, సాలిపేట ప్రాంతాల్లో గురువారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని విద్యుత్ ఈఈ పి.రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో యోగా దినోత్సవం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ నిర్వహణలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ నిర్వహించారు. స్థానిక శేషాద్రినగర్‌లోని శ్రీగౌరీ సుభద్ర పిరమిడ్ ధ్యాన మందిరం అనుబంధ మైత్రేయ మందిరంలో యోగా దినోత్సవం సందర్భంగా ధ్యానం – యోగం అనే అంశంతో కూడిన కార్యక్రమం జరిగింది. పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షుడు కాకి రామకృష్ణ స్వాగతోపన్యాసం చేశారు. కొయ్యలగూడెం యోగా మిత్ర మండలి చవ్వా సూరిబాబు ఆధ్వర్యంలో యోగా దినోత్సవ నిర్దేశిత ఆసనాలతో యోగాసనాలు – ప్రాణాయామ సాధన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక యోగా గురువు దిలీప్ మాట్లాడుతూ ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగా ఆచరిస్తే అనారోగ్యం ఎన్నటికీ దరి చేరదన్నారు. పిరమిడ్ ట్రస్ట్ ప్రతినిధులు పాలడుగు సురేష్, కొలనువాడ శిరీష ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రెండవ అంశంగా శ్వాసపై ధ్యాన ప్రక్రియ ద్వారా సులభంగా ధ్యానం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త సుదర్శన వర్మ మాట్లాడుతూ ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ నెటవర్క్ ఎండీ పాలపర్తి శ్రీనివాస్, భారతీ లక్ష్మి దంపతులు, రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ, కార్యదర్శి ఊడా రాంగోపాల్, దామర్ల శ్రీరాములు, దండు ధనరాజు, దానరి శేషు, కెవిఎస్.ధనకుమార్, తటవర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక శరీరక ఆరోగ్యానికి యోగ




ఆగిరిపల్లి జూన్ 21 ప్రభాతవార్త :ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక వేద శాస్త్ర పాఠశాల నందు యోగా దినోత్సవం నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొప్పూరి బాబూరావు పాల్గొని విద్యార్థులకు ఫలములు అందించి మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మ ప్రచారానికి కాషాయ యోగ అని అన్నారు. మానసిక శరీర ఆరోగ్యానికి వ్యాయామము యోగ అవసరమని అన్నారు. విద్యార్థులలో ఒక్కొక్కసారి ఒత్తిడికి లోనవుతారని యోగాతో దాన్ని అధిగమించవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు బిజెపి కార్యదర్శి రెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీట్ బెల్ట్ ధరించండి ఎస్సై చంటిబాబు.

ఆగిరిపల్లి జూన్ 21 ప్రభాతవార్త. :నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు వాహనదారులను హెచ్చరించారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల సెంటర్లో నాలుగు చక్రాల వాహనాలు తనిఖీ చేసి సీట్ బెల్ట్ ధరించని వారికి అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుంది అన్నారు. దిశా యాప్ ను ప్రతి మహిళ తెలుసుకునేలా మహిళా పోలీసులు కృషి చేయాలని ఎస్సైచంటిబాబు అన్నారు. బుధవారం స్థానిక స్టేషన్లో సచివాలయ మహిళా పోలీసులకు శిక్షణ నిర్వహించారు. వారి గ్రామాల్లో నిర్వహించాల్సిన విధులను వారికి వివరించారు.

## జంగారెడ్డిగూడెం ఎంఈవోగా రాములు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలానికి రెండవ మండల విద్యాశాఖ అధికారిగా గగ్గలోతు రాములును జిల్లా అధికారులు నియమించారు. ఈయన మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ పదోన్నతిపై రెండవ ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాములు బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధి కోసం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా విద్యార్థులకు అందజేయడానికి, నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు.



నరసాపురం మహిళా కళాశాలలో బుధవారం జరిగిన యోగ కార్యక్రమం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎన్ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సీతా తదితరులు పాల్గొన్నారు : ప్రభాతవార్త నరసాపురం

# వైఎస్సార్ పశుబీమాను పాడి రైతులు వినియోగించుకోవాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పాడి రైతులు తమ పశువులను వైఎస్సార్ పశుబీమా పథకంలో చేర్చి, పశువులకు నష్టం జరిగితే బీమా పథకం ద్వారాపరిహారం పొందవచ్చని ఏలూరు డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామచంద్రరావు అన్నారు. మండలంలోని లక్కవరం గ్రామీణ పశువైద్యశాలలో బుధవారం వైఎస్సార్ పశు బీమా గురించి అవగాహన సదస్సు, సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి గ్రామ సర్పంచ్ యరమాల సత్యవతి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఉప సర్పంచ్ కొడవటి వెంకటేశ్వరరావు, యరమాల సీతారాముడు పాడి రైతులు, సచివాలయ పశువైద్య సహాయకులు, గోపాల మిత్రలు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. పశుపోషణలో పాడి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పశువులకు అందించవలసిన ఆహారం తదితర అంశాలపై

జంగారెడ్డిగూడెం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పిఎస్‌వి.శేఖర్‌బాబు, లక్కవరం, కొయ్యలగూడెం, ఎర్రంపేటలో పశువైద్యాధికారులు డాక్టర్ మండవ భీమేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్& అపురూప, డిప్యూటీ డైరెక్టర్ ఆఫీస్ పశువైద్యాధికారి డాక్టర్ రంగనాథ్‌లు పాడి రైతులకు పలు అంశాలపై సమగ్రంగా వివరించారు.

# పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : స్త్రీ, శిశు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలన్నింటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం రెండవ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లల తల్లులతోనూ, గర్భవతులతో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా సమగ్రంగా పోషకాహార పదార్థాలు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ప్రతీ మహిళా సమాజాభివృద్ధి కోసం మూడేళ్ళ నుంచి ఆరేళ్ళ వరకు ఉన్న చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి, ప్రీ స్కూలు కార్యక్రమాలను వినియోగించుకోవాలన్నారు. వార్డు కౌన్సిలర్ పెసరగంటి గంగ, జంగారెడ్డిగూడెం సీడీపీవో పి.ఇ్యాలా, సూపర్‌వైజర్ ఎం.మంగతాయారు, అంగన్‌వాడీ టీచర్ టి.వరలక్ష్మి, హెల్పర్ షేక్ లక్ష్మీ బీబీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికీ యోగా చాలా అవసరం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఒక్కరికీ యోగా చాలా అవసరమని యోగా చేయడం వల్ల వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా వారు చేసే పని అలసట తెలియకుండానే పూర్తి చేసి,ఎంతో మానసిక ఆనందాన్ని పొందవచ్చని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్.కిషోర్‌కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం కోర్టు ప్రాంగణంలో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శ్రీరామరాజేశ్వరి తపస్వి, యోగా టీచర్, కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నాగులగూడెంలో ఉద్రిక్త వాతావరణం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని నాగులగూడెంలో పేదలు నిర్మించుకున్న ఇళ్ళను తీసి వేయడానికి లక్కవరం పోలీసులు జేసీబీలతో రాగా, జేసీబీని గ్రామస్తులు అడ్డుకున్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఒక రైతు తన పొలంలోకి వెళ్ళడానికి దారి లేదని, ఆ దారిని ఎస్సీలు, బీసీలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, హైకోర్టుకు వెళ్ళారు. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం లక్కవరం ఎస్సై దుర్గా మహేశ్వరరావు తన సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. దీంతో నివాస గృహాలను తొలగించరాదంటూ వారు రోడ్డుపై బైఠాయించి, ధర్నా చేశారు. ఒక వృద్ధ మహిళ పెట్రోలు ఉన్న సీసాతో తాను చనిపోతానంటూ ముందుకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఇంకా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా, ఈ ప్రాంతానికి తహసీల్దార్ గాని, రెవెన్యూ, పంచాయతీ ఉన్నతాధికారులు రాకపోవడంతో ఈ ఆందోళన కొనసాగిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి అయినా ఈ గృహాలను తొలగించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది.

# డి యన్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



భీమవరం జూన్ 21 ప్రభాతవార్త :స్థానిక డి.యన్.ఆర్. కళాశాల గ్రౌండ్ లో జాతీయ సేవ పథకంమరియు స్పోర్ట్స్ గేమ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం %--% 2023 ను కళాశాలలో నిర్వహించారు. . ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిపాల్ డా .యం. అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక వ్యాధులను నయం చేసుకోవచ్చునని , పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన అపురూపమైన వైద్యకానుక యోగాసనాలన్నారు . అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిపాదించాలంటూ భారత ప్రభుత్వం 2014లో ఒక ముసాయిదా తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించిది. 175 దేశాలు దీన్ని ఆమోదించాయి. అదే సంవత్సరం డిసెంబరు 11న ప్రధాని మోదీ చొరవతో అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జూన్ 21న ప్రకటించిందియూ ఎన్ ఓ అని తెలిపారు ,ఏదాదిలో ప్రపంచవ్యాప్తంగా పగటి సమయం ఎక్కువగా ఉండటం జూన్ 21 ప్రత్యేకత. అంతే కాకుండా ఇది శరీరకమైన శక్తికి, మానసిక పరమైన బలానికి , ఆరోగ్యానికి, ఆనందానికి వారధిగా ఉంటోంది అన్ని. అందుకే చిన్నారుల నుండి పెద్దల దాకా , సెలబ్రిటీల నుండి ప్రముఖుల దాకా యోగాను అనుసరిస్తున్నారు. దానిని ఆచరిస్తున్నారు. తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకున్నారని తెలిపారు . కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ .పి.నరసింహరాజు గారు మాట్లాడుతూ యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్యోద్దేశం అన్ని, యోగా అనే పదం సంస్కృతంలోని యుజ అనే దాని నుంచి వచ్చింది. యుజ అంటే చేరడం లేదా ఏకంచేయడం అని అర్థం. శరీరం, మనసును ఏకంచేయడమే యోగాలోని పరమార్థం అన్ని అన్నారు ఈ కార్యక్రమములో యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్ కే శిరీష గారు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

# యోగాసనాల సాధనతో మెరుగైన జీవితాన్ని పొందవచ్చు...

## డిఆర్ఓ ఏవిఎన్ఎస్ మూర్తి.



ఏలూరు కలెక్టరేట్ ప్రభాతవార్త : యోగాసనాల సాధనతో మెరుగైన జీవనాన్ని పొందవచ్చని జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సూచనలు మేరకు వట్లూరు టిటిడిసి డిఆర్డిఏ హాలులో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో 9వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ యెగా దినోత్సవంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు యోగాసనాల ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని తద్వారా జీవనాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాదినోత్సవం జరుపుకుంటున్నారని ఇది మానవాళికి శుభపరిణామమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉ ఒడటానికి ప్రతినిత్యం యోగాను అభ్యసించాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తించడానికి యోగాతో సాధ్యమని అన్నారు. పెద్దలు, యువత యోగాసనాలు నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి జ్యోతి ప్రజ్వలనచేసి యోగాదినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులతో యోగా శిక్షణా మాస్టర్ వి. ధర్మారావు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విజయరాజు, ఆయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసరు పివివిఎస్ఎన్ చౌదరి, డాక్టర్లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# భూ రీసర్వే పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వె ప్రసన్న వెంకటేష్..




ఏలూరు కలెక్టరేట్ ప్రభాతవార్త: జిల్లాలో భూమి రీ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరు ప్రసన్న వెంకటేష్ కలెక్టరేట్లోని గౌతమి సమావేశం మందిరం నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి కలసి సబ్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, వివిధ శాఖల జిల్లా అధికారులు అందరూ క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని నిర్దేశించిన గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. భూ రీ సర్వే పనులు వేగవంతం చెయ్యాలని, పూర్తిచేసిన భూ రీసర్వే వాటికి గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన వాటిపై, కొల్లేరు రీ సర్వే , టవర్స్ ఏర్పాట్లపై గుర్తించిన ల్యాండ్ పై, హౌసింగ్ వంద రోజులు టార్గెట్ ను కొంతమంది పూర్తి చేశారని కొంతమంది పూర్తి చేయలేదని దీని గల కారణాలపై , హైకోర్టుకు సంబంధించిన ప్రభుత్వ శాఖల కేసులు, ఏఎన్ఎంల ఫీడ్ బ్యాక్,ఎన్సీడీ సర్వే గురించి, ముఖ ఆధారిత హాజరు అమలు గురించి, జిల్లాలోని కంటి వెలుగు క్రింద ఆపరేషన్ నివేదిక , మహాప్రస్థానం వాహనం రవాణానివేదిక , స్కూలు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన రక్తహీనత, రక్తహీనతను తగ్గించడానికి చేపట్టవలసిన చర్యలపై,జిల్లాలో ఆణిముత్యాలు , విద్యా కానుక నివేదిక , జీజీఎంపి వైయస్సార్ భీమా పథకం, జగనన్నకు చెబుదాం అంశాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో కలెక్టర్ సమీక్షించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ వి ఎన్ ఎస్ మూర్తి, ఏడి సర్వే వెంకటేశ్వరరావు, హౌసింగ్ పిడి నరసింహారావు, డిఆర్డిఎ పిడి విజయరాజు, డి ఎం హెచ్ వో డాక్టర్ ఆశా, ఐసిడిఎస్ పిడి పద్మావతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# భీమవరం మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ

## ఇళ్ల పై ఎ సి బి దాడులు



భీమవరం జూన్ 21 ప్రభాతవార్త : భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ పై ఎ సి బి అధికారులు నిఘావేసి బుధవారం భీమవరం, తణుకు, క్రిష్ణజిల్లా విజయవాడ ల లో ఆయనకు సంబంధించిన ఆస్తులు ఉన్నచోట్ల సోదాలు జరిపారు. కృష్ణ జిల్లా ఎ సి బి డి ఎస్ పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు జరిగాయి. తనిఖీల సందర్భంగా ఆయన విలేఖరులకు వివరాలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ అక్రమ ఆస్తులను గుర్తించినకే ఏసీబీ అధికారులు. మొత్తం తొమ్మిదిచోట్ల దాడులు చేసిన ఏసీబీ అధికారులు. తణుకులో రెండు ఇల్లులు, మూడున్నర ఎకరాల పొలం, పాలకొల్లులో ఒక ఫ్లాటు, ఒక సైటు, భీమవరంలో ఒక ఇల్లు, విజయవాడలో మూడు అపార్ట్మెంట్లలో ఫ్లాట్లుగుర్తింపు నగదు 20 లక్షల 67 వేల రూపాయలు, బంగారం 430 గ్రాములు, కుమార్తెకు గిఫ్టుగా 263 గ్రాములు బంగారం, వెండి రెండు కేజీలన్నర, గృహాలలో వస్తువులు విలువ ఆరు లక్షలు, నాలుగు కార్లు, రెండు మోటార్ సైకిళ్ళను ఏసీబీ అధికారులు గుర్తించారు. విజయవాడలో మరొక ఇంటిని తనిఖీ చేయాల్సి ఉంది. ఒక లాకర్ కూడా ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు.. మరో రెండు రోజులపాటు విజయవాడలో కూడాఇంకా తనిఖీలు నిర్వహిస్తామని ఏసీబీ డిఎస్పి బి శ్రీనివాస్

# యోగా అభ్యాసన ద్వారా మానసిక రుగ్మతలు తొలగించవచ్చు





ఏలూరు కలెక్టరేట్ ప్రభాతవార్త:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రజా జీవనము యాంత్రికమైనదని ఈ సందర్భంలో ప్రతి వ్యక్తికి మానసిక మరియు మనోవికాసము తప్పనిసరిగా కావాలని అందువల్ల ప్రతి ఒక్కరూ నిత్యం యోగా మరియు ధ్యానమును అభ్యసించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒత్తిడిని జయించడానికి యోగా కీలకమైందని తెలిపారు. యోగా ద్వారా,మానసిక రుగ్మతలను దూరం చేయడానికి, శారీరక దృఢత్వాన్ని పొందడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు . యోగా శిక్షకులు వేదుళ్ళ రాంబాబు న్యాయమూర్తులు న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బందికి యోగ శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి జి. రామగోపాల్ మరియు న్యాయమూర్తులు, ఏలూరు బారుఅసోసియేషన్ ప్రెసిడెంట్ అభినేని విజయ్ కుమార్ ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యోగాతో నిదానం నేర్పు ఓర్పు




నరసాపురం ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం ఉదయం నరసాపురం వై ఎన్ కళాశాల ఆడిటోరియంలో యోగా కేంద్రంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కి యోగా క్లాస్ నిర్వహించారు. ఈ యోగా క్లాస్ లో పాల్గొన్న పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ శ్రీమతి విజయ దుర్గ మాట్లాడుతూ "నిత్యం పని ఒత్తిడితో ఉండే న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ప్రతిరోజూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందనీ, తద్వారా చేసే పనిలో అలసట పోయి చురుకుదనం వస్తుందని, రోజూ యోగ చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలి" అన్నారు. యోగా బోధకులు షేక్ అలీషా యోగా ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి . శ్రీనివాసరావు, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి . శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం కోసం సేవదృక్పధం తో పనిచేయండి

## కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవార్




భీమవరం జూన్ 21 ప్రభాతవార్త :దేశం కోసం సేవా దృక్పథంతో పని చేయండి... ప్రతి ఓటు ఎంతో ముఖ్యం అని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విష్ణు కాలేజీలో ఆడిటోరియంలో డెంటల్ కాలేజీ విద్యార్థులతో ""ఎవెరీ ఓటు కంట్స్ " అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకుని వినియోగించాలన్నారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు, ఉద్యోగులు ఓటును వినియోగించుకోకపోతే దేశానికి కలిగే నష్టాన్ని కూడా గ్రహించాలన్నారు. అవకాశం కోసం ఎదురుచూడకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నదానిలో మన కుటుంబంతో పాటు దేశం కోసం కూడా అందించాలన్నారు. మీరు కాబోయే వైద్యులు వ్యాపార దృక్పథ్యంలో కాకుండా సేవాభావంతో పనిచేయాలన్నారు. ఒక పన్ను తొలగించుకోవాలంటే అమెరికాలో 100 డాలర్లు ఖర్చు అవుతుందని, అదే మన దేశం అయితే చాలా తక్కువ అవుతుంది అన్నారు. చాలామంది వివిధ సేవల నిమిత్తం భారతదేశానికి వస్తున్నారని గ్రహించాలన్నారు. మన ప్రధాని దేశానికి సరైన దశ దిశ నిర్దేశం చేస్తూ భారతదేశాన్ని ఉన్నత స్థానంలో ఉంచడం జరిగిందన్నారు. 2014లో 297 డెంటల్ కాలేజీలు ఉండేవని 2023 నాటికి 323 ఉన్నాయన్నారు. అలాగే బీడీఎస్ సీట్లు 24,640 కాగా నేడు 28,228, ఏం డి ఎస్ సీట్లు 4,594 కాగా నేడు 6,882 పెంచడం జరిగింది అన్నారు. మన ప్రధాని దూర దృష్టి, నాయకత్వం లక్షణాలతో మన దేశాన్ని ప్రగతి పదం వైపు నడిపిస్తున్నారన్నారు. ప్రస్తుత జనాభాలో 65% ఓటర్లు యువత ఉన్నారన్నారు. ప్రతి విషయంలో సరైన వ్యక్తిని ఎంపిక ఎంపిక చేసుకుంటే మనం ప్రగతి సాధించడానికి వీలవుతుందని ఈ సందర్భంగా మంత్రి భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. చివరిగా పలు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పవార్ చక్కని సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో దాసి రాజు, తాహాసిల్దార్ రవి కుమార్, డెంటల్ కాలేజీ డైరెక్టరు డా కె వి ఆనంద రాజు, బి జె పి నాయకులు బి హెచ్ శ్రీనివాస వర్మ, పాకా సత్యనారాయణ, డెంటల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా ఏ వెంకట రామ రాజు, ఉమెన్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస రాజు, విద్యార్థిని, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వలంటీర్ మృతి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని పంగిడిగూడెం గ్రామ పదవ క్లస్టర్లో వలంటీర్గా విధులు నిర్వహిస్తున్న కుక్కల రామాంజనేయులు (29) బుధవారం మృతి చెందారు. రామాంజనేయులు గత ఐదు రోజుల క్రితం వడదెబ్బ తగిలి అస్వస్థతతకు గురయ్యాడు. దీంతో అతని కుటుంబీకులు, సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు తీరని దు:ఖంలో మునిగిపోయారు. పంగిడిగూడెంలో రామాంజనేయులు సేవా కార్యక్రమాల్లో ముందుండే వాడని గ్రామస్తులు తెలిపారు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రెండవ దశ రీసర్వే పనులను జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలన...



పెనుగొండ జూన్ 21 ప్రభాతవార్త: రీ సర్వే పనులు వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా పూర్తి చెయ్యాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుదవారం పెనుగొండ మండల తహాశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ, సర్వేయర్లు, సిబ్బంది చేస్తున రెండవ దశ రీసర్వే పనులను జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలించారు. ఇందుకు సంబంధించిన గ్రామాల మ్యాపులను పరిశీలించి, అధికారులకు సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. సిబ్బంది చేస్తున్న రీ సర్వే పనులను చూసి జాయింట్ కలెక్టర్ చక్కగా చేస్తున్నారని వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ సర్వే లో ప్రతి రైతును, భూ యజమానిని భూమి వద్దకు పిలిచి సర్వే చేయ్యాలన్నారు. ప్రతి ఒక్కరికి ఖచ్చితమైన రికార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఒక్క సెంటు భూమి తగ్గకుండా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. రీ సర్వే కార్యక్రమం ప్రారంభం నాటి నుండి పూర్తి అయ్యేవరకు చాలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతీదీ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేయాలని, రీ సర్వే లో రైతులు, భూ యజమానులు ఖచ్చితంగా భాగస్వామ్యులుగా ఉ ఒడాలన్నారు. రీ సర్వే పై ప్రజలలో ఎంత అవగాహన ఉంటే అంత బాగా రీ సర్వే జరుగుతుందని ఆయన అన్నారు. 100 సంవత్స రాలు తర్వాత జరుగుతున్న డ్రోన్ రీ సర్వే పై పూర్తి అవగాహన చేసుకుని నాణ్యమైన రెండవ దశ రీ సర్వే పూర్తి చెయ్యాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి అన్నారు.తనిఖీ సందర్భంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిజిటల్ అసిస్టెంట్ లు, తదితరులు ఉన్నారు.

# తీరం రహదారికి రూ 20 కోట్లు



ప్రభాతవార్త నర్సాపురం: గత కొన్ని సంవత్సరాలుగా సమస్యాత్మకంగా ఉన్న పెదమైన వానిలంక లక్ష్మనేశ్వరం రోడ్డుకు మోక్షం లభించింది. దాదాపు పది శివారు గ్రామాలను కలిపే ఈ రహదారి కొన్ని సంవత్సరాలుగా నరక కు పంగా ఉంది. ఇంత కాలానికి నిధులు మంజూరు కావడంతో 20 కోట్లతో రోడ్డు పనులు చేయడానికి ముదునూరు ప్రసాదరాజు గురువారం భూమి పూజ చేయనున్నారు .ఈ రహదారిలో గోతులు గొప్పలు అత్యంత దయనీయంగా మారాయి వర్షాలు పెరిగేలోగా రోడ్డును పూర్తిచేస్తే తీరం ప్రజలు సంతోషిస్తారు. కాగా పట్టణంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడారు .పట్టణంలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని మంచినీరు వీధి దీపాలు డ్రైనేజీ సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలని సూచించారు.



# ఎమర్జింగ్ ఆసియాకప్ భారత్ మహిళలదే!

**హాంకాంగ్, జూన్ 21:** ఆసియా స్థాయిలో మొట్టమొదటిసారిగాజరిగిన ఎమర్జింగ్ ఉమెన్ ఆసియాకప్‌ను భారత్ ఏ టీమ్ సొంతంచేసుకుంది. హాంకాంగ్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి మరీ భారత్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. పొట్టిఫార్మాట్‌లోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 20 ఓవర్లలో 127/7 స్కోరుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాను 96 పరుగులకే ఆలౌట్‌చేసింది. 19.2ఓవర్లలోనే బంగ్లాను ఔట్‌చేసింది. శ్రేయాంక పాటిల్ 13 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసింది. మన్నత్ కశ్యప్ 20 పరుగులతో మూడు వికెట్లు, కనికా అహూజా 23 పరుగులతో రెండు వికెట్లు తీసి బంగ్లాదేశ్‌పతనాన్ని శాసించారు.

## భారీగా తగ్గించిన టీమిండియా స్పాన్సర్‌షిప్ ధర

### బిసిసిఐ షాకింగ్ నిర్ణయం

**న్యూఢిల్లీ:** టీమిండియా లీడ్‌స్పాన్సర్ హక్కులకోసం బిసిసిఐ టెండర్లు పిలిచింది. ఈనెల 26వ తేదీవరకూ కొనుగోలుచేసే ఛాన్స్ ఇచ్చింది. ఈక్రమంలోనే లీడ్‌స్పాన్సర్ హక్కులకు కనీస ధరను 350 కోట్లకు నిర్ణయించింది. టీమిండియా ఆడిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో స్పాన్సర్‌లేకుండానే భారత జట్టు ఆడింది. గత స్పాన్సర్‌గా ఉన్న బైజూస్ చెల్లించిన దానికంటే ఇది తక్కువ అని తెలుస్తోంది. భారత జట్టు స్వదేశంలో ఆడే ఒక్కోమ్యాచ్‌కూ రూ.5.07 కోట్లు బైజూస్ చెల్లించేది. అదే కనుక ఐసిసి ఎసిసికి సంబంధించిన టోర్నీల్లో అయితే మ్యా చ్‌కు 1.56 కోట్లు చెల్లించేది. కానీ ఈ సారి మాత్రం స్పాన్సర్‌షిప్ హక్కుల కనీసధరను బిసిసిఐ బాగా తగ్గించింది. బిసిసిఐ నిర్ణయాన్ని యాడ్‌మార్కెట్‌నిపుణులు స్వాగతిస్తున్నారు. మార్కెట్‌పరిస్థితులకు అనుగుణంగానే బిసిసిఐ నిర్ణయాలు తీసుకుందని హర్షం ప్రకటించారు. ఇటీవలే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్‌తో బిసిసిఐ ఒప్పందంచేసుకుంది. ఐదేళ్లపాటు ఈఒప్పందం అమలులో ఉంటుంది. ఈ క్రమంలోనే లీడ్‌స్పాన్సర్‌గా కూడా ఎక్కువ కాలం ఉండే సంస్థతోనే ఒప్పందంచేసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. అందుకే ఈ లీజుమొత్తం కనీసధరను భారీగా తగ్గించిందని చెపుతున్నారు.

## యాషెస్ సిరీస్‌లో రెండు జట్లపైనా

# ఐసిసి వేటు!



**ఎడ్జ్‌బాస్టన్:** యాషెస్ తొలిటెస్టులో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా రెండు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌లో


### చెరో రెండుపాయింట్లు కోత, మ్యాచ్‌ఫీజులో 20% జరిమానా

ఓడిన ఇంగ్లండ్‌తోపాటు గెలిచిన ఆసీస్‌కు కూడ ఆఐసిసి షాక్ ఇచ్చింది. స్లోఓవర్‌రేట్‌కారణంగా ఇరుజట్లకు ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఖాతానుంచి రెండుపాయింట్లు కోత విధించింది. ఇరుజట్ల ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 40శాతం కోతవిదించి జరిమానాగా ప్రకటించింది. రెండు జట్లు తమకు కేటాయించిన టైమ్‌లో రెండు ఓవర్ల చొప్పున తక్కువవేసారు. స్లో ఓవర్‌రేట్‌కు వీరికి ఐసిసి షాక్ ఇచ్చింది. ఐసిసి ఎలైట్ ప్యానల్ రిఫరీ ఆండిపైక్రాఫ్ట్ నిర్ణయాన్ని ప్రకటించారు. ఐసిసి ఆంక్షలకు ఇరుజట్ల కెప్టెన్లు అంగీకరించడంతో ఇక వాదనలు ఉండవు. ఐసిసి నియమావళి 2.22 ప్రకారం నిర్ణీత గడువులోగా ఒక ఓవర్ తక్కువగా వస్తే ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 20శాతం కోత విధిస్తారు. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ నిబంధనల్లోని నియమావళి 16.11.2 ప్రకారం నిర్ణీత సమయంలో ఒక ఓవర్ తక్కువేస్తేఒక పాయింట్‌కోతవిదిస్తారు. యాషెస్ తొలిటెస్టులో ఇరుజట్లు చెరో రెండు ఓవర్లు తక్కువ వేయడంతో వాటిఖాతాల్లోనుంచి రెండేసి పాయింట్లు కోతవిధించింది. ఇపుడు ఆస్ట్రేలియా ఖాతాలో పదిపాయింట్లు, టెస్టు హోదా ఉన్న జట్లలోని తొమ్మిదిజట్లలో ఇంగ్లీష్ జట్టు చివరిస్థానంలోనిలిచింది. ప్రస్తుతంమైనస్ రెండుపాయింట్లతో ఇంగ్లీష్‌జట్టు ఉంది.

## గర్ల్‌ఫ్రెండ్‌తో రొనాల్డో లివిన్ రిలేషన్ కాంట్రాక్ట్

**లిస్బన్:** అంతర్జాతీయ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో అర్జెంటీనా మోడల్ జార్జినా రెడ్రిగెజ్‌తో రిలేషన్‌లో ఉన్న సంగతి వైరల్ అయిన సంగతి తెలిసిందే. 2016 నుంచి వీరి బంధం కొనసాగుతోంది. అయితే వారిద్దరు వివాహ బంధంలోకి మాత్రం రాలేదు. కానీ వారికి ఐదుగురు పిల్లలు. ఈమధ్యకాలంలో వారు విడిపోతారంటూ వార్తలు గుప్పుమన్నాయి. తన సంపదను కాపాడుకోడానికి ఫుట్‌బాలర్ చట్టపరంగా ఏర్పాట్లుచేసుకున్నారు. ఆ ఒప్పందం కింద వారు విడిపోతే నెలనెలా జార్జినాకు భరణం చెల్లించాలి. ఆ భరణం కింద ఆమె మిగతా జీవితకాలం మొత్తం నెలకు 1.09 లక్షల డార్లుచొప్పున చెల్లించాలి. విడిపోయే సమయంలో ఈ మొత్తం మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా విలాసవంతమైన ఇంటిని ఇచ్చేలా ఆ ఒప్పందంలో రాసుకున్నారని సమాచారం. ఐయామ్ జార్జినా పేరిట నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో కూడా ఆమె నటించింది. అందులోకనిపించిన ఇల్లే ఆమెకు రొనాల్డో ఆమెకు ఇస్తాడని ప్రచారం జరుగుతోంది. అలాగేతన పిల్లలతో ఆమె బంధం కొనసాగించేందుకు వీలుంటుంది. ఫుట్‌బాల్ చరిత్రలో రొనాల్డో అరుదైన రికార్డుసాధించాడు. 200 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మొదటి ఆటగాడిగా రికార్డుసొంతంచేసుకున్నాడు. ఇదిలా ఉంటే గత ఏడాది అల్‌నజర్‌క్లబ్ రొనాల్డోతో ఏకంగా ఏడాదికి 200 మిలియన్ యూరోలతో ఒప్పందంచేసుకుంది. దీనితో ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా చరిత్రసృష్టించాడు.





అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ముంబయిలో యోగా సాధన చేస్తున్న సచిన్ టెండూల్కర్

## కొవిడ్ వ్యాక్సిన్‌కే షేన్‌వార్న్ మరణం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్ చనిపోవడానికి ఆయన తీసుకున్న కరోనా వ్యాక్సి న్ కారణమని భారత మూలాలున్న యుకె కార్డియాలజిస్టు డాక్టర్ అసీమ్ మల్హోత్రా ఆస్ట్రేలియా వైద్యుడు డాక్టర్‌క్రిస్‌నీల్ పేర్కొన్నారు. వార్న్ చనిపోవడానికి తొమ్మిదినెలల ముందు కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సి న్ తీసుకున్నాడు. థాయిలాండ్‌లో హటాన్మరణం చెందిన షేన్‌వార్న్ గుండె రక్తనాళాలు సంకోచించడంతో మరణించాడని అప్పట్లో వైద్యులు పేర్కొన్నారు. పోస్టు మార్టంలో 52 ఏళ్ల వార్న్‌కు గుండెజబ్బు ఉందని ఆసీమ్ మల్హోత్రాతోపాటు డాక్టర్ క్రిస్‌నీల్ వెల్లడించారు. జబ్బులు వేగంగాపెరగడానికి కొవిడ్ ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సి న్ కారణం అవుతోందని, అప్పటికే గుర్తించని స్వల్పగుండెజబ్బులున్నవారిలో ఇది ఎక్కువగా ఉందని వారన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు 52ఏళ్ల వయసులోనే చనిపోవడం అసాధారణ అంశమని డాక్టర్ మల్‌హోత్రా పేర్కొన్నారు. ఫైజర్‌కు సంబంధించిన కొవిడ్ వ్యాక్సి న్ రెండు డోసులు తీసుకున్న కొద్దినెలల్లోనే మానాన్న కూడా గుండె సంబంధిత సమస్యలు ఎక్కువయ ఇచనిపోయారని మల్హోత్రా చెప్పారు.

## ఐసిసి ర్యాంకర్లలో జోరూట్ నంబర్‌వన్!



**దుబాయి:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులోఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. కానీ ఇంగ్లండ్ బ్యాటర్‌జోరూట్ మాత్రం ఇద్దరు ఆసీస్ బ్యాటర్లను వెనక్కి నెట్టేశాడు. మొదటి టెస్టులో సెంచరీ సాధించిన జోరూట్ తాజాగా ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకి వెళ్లాడు. ప్రస్తుతం 887 పాయింట్లతో జోరూట్ తొలిర్యాంకుఉలో ఉంటే ఇప్పటివరకూ నంబర్‌వన్‌గా ఉన్న మార్నస్ లబుషేన్ 877 పాయింట్లతో రెండుస్థానాలు దిగజారి మూడోర్యాంక్‌కు పడిపోయాడు. ట్రావిస్‌హెడ్ 873 పాయింట్లతో ఒకస్థానం కిందకు దిగి నాలుగో ర్యాంకులోకి చేరాడు. ఐపిఎల్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న కేన్ విలియమ్సన్ 883 పాయింట్లతో అనూహ్యంగా రెండుస్థానాలు మెరుగుపడి రెండోర్యాంక్‌లోకి వచ్చాడు. ఇక భారత్‌నుంచి పదో ర్యాంక్‌తో రిషబ్‌పంత్ 758 పాయింట్లు, టాప్‌టెన్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌పై ఆసీస్ తొలి టెస్టు విజయం సాధించడంతో స్మాన్ ఖవాజా 836 పాయింట్లతోకీలకంగా పనిచేసాడు. రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఏడోస్థానంలోకి వచ్చాడు. ఇక బౌలర్ల జాబితాలో స్వల్పమార్పులువచ్చాయి. టీమిండియా బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్ ఓలీ రాబినసన్ 802 పాఇయంట్లు, ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయన్ 799 పాయింట్లతో వరుసగా ఐదారుస్థానాల్లోకి వచ్చారు. భారత ఆటగాడు రవీంద్ర జడేజా బౌలర్లజాబితాలో తొమ్మిదోస్థానం, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

# వాణిజ్యం

## టాప్ ఎయిర్‌లైన్స్‌లో విస్తారా, ఇండిగో

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రపంచవ్యాప్తంగా టాప్ 100 ఎయిర్‌లైన్స్ జాబితాలో రెండు భారతీయ విమానయాన సంస్థలు చోటు దక్కించుకున్నాయి. విమానయాన సంస్థలు విస్తారా, ఇండిగో మాత్రమే ఈ లిస్ట్‌లో ఉండడం విశేషం. టాప్ 100లో 49వ ర్యాంకు సాధించిన ఇండిగో మూడవ ఉత్తమ తక్కువ ధర విమాన యాన సంస్థగా ఎంపికైంది. టాటా గ్రూపు నేతృత్వంలోని ఎయిరిండియా 10 అత్యంత మెరుగైన విమానయాన సంస్థల జాబితాలో 9వ స్థానంలో ఉంది. స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డుల ప్రకారం 2022లోని 20వ ప్లేస్ నుంచి నాలుగు స్థానాలు పెరిగి మరీ విస్తారా 16వ స్థానానికి చేరింది. అటు ఇండిగో గతసంవత్సరం 45వ స్థానం నుంచి రెండు స్థానాలు పెరిగి 43వ స్థానానికి చేరింది. టాప్100 ఎయిర్ లైన్స్‌కు స్కైట్రాక్స్ ఈ అవార్డులను ఇచ్చింది. అలాగే 20 'ప్రపంచపు అత్యుత్తమ ఎయిర్ లైన్ క్యాబిన్ క్రూ 2023' జాబితాలో కూడా విస్తారా 19వ ప్లేస్ కొట్టేసింది. అంతేకాకుండా ఆసియాలోని టాప్ 10 ఎయిర్‌లైన్స్ జాబితాలో విస్తారా 8వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ఎయిర్‌లైన్ స్కైట్రాక్స్ టాప్ 20 ఎయిర్‌లైన్స్ జాబితాలో వరుసగా రెండవసారి స్థానం పొందింది విస్తారా. అలాగే వరుసగా మూడో యేడాది



కూడా 'బెస్ట్ ఎయిర్‌లైన్ ఇన్ ఇండియా అండ్ సౌత్ ఆసియా' అవార్డును, ఇండియా దక్షిణాసియాలో 'ఉత్తమ క్యాబిన్ క్రూ'గా మూడవ సారి గెలుచుకుంది. దీంతోపాటు 'వరల్డ్స్ బెస్ట్ ఇన్‌ఫ్లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ 2023' విభాగంలో 20వ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల నుంచి వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డ్స్‌లో ఓటు వేయగా, మొత్తం 20.23 మిలియన్ల ప్రయాణికుల నుంచి ఓట్లువచ్చాయి. విస్తారా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ఈ అవార్డులు తమ సేవలు, కస్టమర్ల నమ్మకంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగు పరిచే లక్ష్యంతో తమని మరింత ఉత్తేజితం చేస్తామన్నారు. తమ ఉద్యోగులు, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ టీమ్‌లు, ఎనిమిదేళ్ల ప్రస్థానంలో విశేష కృషికి గుర్తింపుగా నిలిచామని పేర్కొన్నారు.

## ఒఎల్‌ఎక్స్‌లో ఉద్యోగాల కోత..

**నెదర్లాండ్, జూన్ 21:** నెదర్లాండ్‌కు చెందిన ప్రోసస్ కంపెనీ క్లాసిఫైడ్స్ వ్యాపార విభాగమైన ఒఎల్‌ఎక్స్ గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా 800 ఉద్యోగాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. తమ గ్రూప్‌నకు చెందిన ఒఎల్‌ఎక్స్ ఆటోస్ కార్యకలాపాలను కొన్ని దేశాల్లో మూసివేస్తున్న నేపథ్యంలో లేఆఫ్స్‌ను ప్రకటించినట్లుగా తెలుస్తోంది. ఆమ్‌స్టర్‌డామ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుండగా కంపెనీ ఇటీవలే ఉద్యోగాల కోత గురించి బాధిత ఉద్యోగులకు తెలియచేయడం ప్రారంభించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఒఎల్‌ఎక్స్ ఆటోస్ వ్యాపారం నుంచి నిష్క్రమించడానికి వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నాం. అప్పటి నుంచే సంభావ్య కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల కోసం అన్వేషిస్తున్నాం' అని కంపెనీ టెక్‌క్రంచ్ సంస్థకు ఇ-మెయిల్ ద్వారా పంపిన ప్రకటనలో తెలిపింది. అర్జెంటీనా,



మెక్సికో, కొలంబియాలో కంపెనీ తన కార్యకలాపాలను మూసివేసింది. ఒఎల్‌ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 30కిపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో ప్రోసస్ సంస్థ తన క్లాసిఫైడ్స్ వ్యాపారం ఒఎల్‌ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా 11,375 మంది ఉద్యోగులను కలిగిఉన్నట్లు పేర్కొంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 250 పాయింట్లకుపైగా పెరిగి 63,588 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి సెన్సెక్స్ 195.45 పాయింట్లు పెరిగి 63,523.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.15 పాయింట్లు పెరిగి 18,856.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.03 వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, టిసిఎస్, విప్రో, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు క్షీణించాయి. లూపిన్ తయారు చేసిన ఓ కీలక ఔషధానికి అమెరికా ఎఫ్‌డిఎ ఆమోదం తెలిపింది. దీంతో కంపెనీషేరు విలువ ఇంట్రాడేలో 7శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.41 శాతం పెరిగి రూ.874.80 పాయింట్ల వద్ద నిలిచింది.

## బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నో

**శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 21:** ప్రముఖ సామాజిక మాధ్యమం ట్విట్టర్‌పై ఆ సంస్థ ఉద్యోగులు కోర్టుకెళ్లారు. 2022 సంవత్సరానికి బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించినందుకు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. వాస్తవానికి పూర్తి బోనస్‌లో 50శాతం చెల్లింపులు చేస్తామని ట్విట్టర్ తొలుత హామీ ఇచ్చింది. ఆ మొత్తాన్ని కూడా చెల్లించేందుకు ట్విట్టర్ నిరాకరించడంతో ఉద్యోగులు కోర్టుకెళ్లారు. ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ చేజిక్కించుకోక ముందే ఈ చెల్లింపులు చేయాల్సి ఉంది. మస్క్ చేతికి వచ్చాక ట్విట్టర్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. దాదాపు 75శాతం మంది ఉద్యోగులు సంస్థను వీడారు. ఇందులో మెజారిటీ ఉద్యోగులను సంస్థ తొలగించగా, మరికొందరు రాజీనామా చేశారు. అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయం కూడా భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ఉద్యోగులు బోనస్ గురించి ప్రస్తావించగా, అందుకు ట్విట్టర్ నిరాకరించింది. దీంతో ప్రస్తుతం ట్విట్టర్లో పనిచేస్తున్న, 2023 తొలి త్రైమాసికంలో పనిచేసిన ఉద్యోగులంతా కోర్టుకెళ్లాలని నిర్ణయించారు. ట్విట్టర్ మాజీ డైరెక్టర్ మార్క్ షోబింగర్ నేతృత్వంలో ఈ దావా వేశారు. పరిహారం చెల్లింపులు, ప్రయోజనాల వంటి వ్యవహారాలు ఆయన చూసేవారు. బోనస్ చెల్లింపులకు ట్విట్టర్ నిరాకరించడంతో షాబింగర్ తన ఉద్యోగం నుంచి వైదొలగారు.

## భారత్‌లో మస్క్ పెట్టుబడులు!

**వాషింగ్టన్, జూన్ 21:** ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న ప్రధాని మోడీ టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌ను కలిశారు. ఎలక్ట్రిక్ కార్లతయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న టెస్లా ఇండియాలో ఇన్వెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. పైగా తాను భారత ప్రధాని మోడీకి అభిమానినని మస్క్ అన్నారు. టెస్లా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఉందా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, టెస్లా భారతదేశంలో ఉంటుందని, వీలైనంత త్వరగా దీనిని పూర్తి చేస్తామని విశ్వసిస్తున్నట్లు ఎలాన్‌మస్క్ బదులిచ్చారు. అలాగే వచ్చే యేడాది ఇండియాను సందర్శించాలనుకుంటున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో ప్రధాని మోడీ సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ సమీప భవిష్యత్తులో ఏదైనా ప్రకటన చేయవచ్చని ఆశిస్తున్నట్లు చెప్పారు. సౌర శక్తి, స్థిర బ్యాటరీ ప్యాక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా



స్థిరమైన ఇంధన భవిష్యత్తు కోసం భారతదేశానికి బలమైన సామర్థ్యం ఉందని మస్క్ తెలిపారు. అలాగే ప్రధాని మోడీ భారత అభివృద్ధిపై నిజంగా శ్రద్ధ వహిస్తున్నట్లు కొనియాడారు. స్పేస్‌ఎక్స్ యజమాని మస్క్ తన స్టార్ లింక్ సేవలను భారతదేశానికి విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని చేరువ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల స్పేస్ ఎక్స్ ప్రతినిధులు భారత టెలికం మంత్రిత్వ శాఖతో చర్చలు జరిగినట్లు టెక్ క్రంచ్ పేర్కొంది. దీనికి ముందు 2021లో స్టార్ లింక్ సంస్థ తన వ్యాపారాన్ని భారతదేశంలో రిజిస్టర్ చేసుకుంది. అయితే కమర్షియల్ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతులు మంజూరు కాలేదు.

*మాకు మరో ఛాయిస్ ఉండదు..*

భారత్ ప్రధాని మోడీతో భేటీ అనంతరం ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదేశంలో అయినా స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం తప్ప మరో మార్గం ఉండదన్నారు. భారత్‌లో రైతులు ఆందోళన చేస్తున్న సమయంలో ట్విట్టర్ కంటెంట్ విషయంలో తమకు ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చిందని తాము చెప్పినట్లుగా నడుచుకోకుంటే భారత్‌లో ట్విట్టర్‌ను బ్యాన్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం వార్నింగ్ ఇచ్చిందంటూ ట్విట్టర్ మాజీ సిఇఒ జాక్ డోర్సే చేసిన ఆరోపణలపై తాజాగా ఎలాన్ మస్క్ స్పందించారు. 'ట్విట్టర్‌కు ఎలాంటి చాయిస్ ఉండదు. స్థానిక ప్రభుత్వాల ఆదేశాలను పాటించాల్సిందే. అంతకు మించి మనం ఏమీ చేయలేం. వాటిని అమలు చేయకుంటే మూసివేసుకోవడం ఖాయం' అని వ్యాఖ్యానించారు. మోడీతో మీటింగ్ సందర్భంగా టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉందని చెప్పారు. వచ్చే యేడాది తాను భారత్‌లో ప్రకటించ బోతున్నట్లు తెలిపారు.

## నంబర్ వన్ కంపెనీగా టాటా పవర్


**ముంబై, జూన్ 21:** దేశంలో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా టాటా గ్రూప్‌నకు చెందిన టాటా పవర్ నిలిచింది. ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఈ విషయలో రెండో అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలవగా, టాటాగ్రూప్‌నకే చెందిన టాటాస్టీల్ మూడోస్థానంలో నిలిచింది. ఈ మేరకు హెచ్‌ఆర్ సర్వీస్ ప్రొవైడర్ ర్యాండ్‌స్టాడ్ ఇండియా 'ర్యాండ్ స్టాడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసెర్చి 2023' పేరిట వార్షిక నివేదికను వెలువరించింది. ఆర్థిక పరిపుష్టి, మంచి పేరు, ఉద్యోగంలో ఎదిగేందుకున్న అవకాశాలు వంటివి టాటా పవర్‌కు అగ్రస్థానంలో నిలబెట్టేందుకు దోహదం చేశాయని నివేదిక పేర్కొంది. 2022లో ఈ కంపెనీ 9వ ర్యాంకు సాధించింది. అమెజాన్,టాటాస్టీల్ ఈ విషయంలో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్, శాంసంగ్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఐబిఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలు టాప్-10లో చోటు



దక్కించుకున్నాయి. స్టార్టప్ కంపెనీల్లో బిగ్ బాస్కెట్ అత్యంత ఆకర్షణీయ కంపెనీగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1.63 లక్షల మంది పై ర్యాండ్‌స్టాడ్ ఈ సర్వే నిర్వహించింది. 32 మార్కెట్లు, 75శాతం గ్లోబల్ ఎకానమీని కవర్ చేస్తూ సర్వే చేసింది. భారత్ విషయానికి వస్తే, ఉద్యోగి కంపెనీని ఎంచుకునే ముందు వర్క్-లైఫ్ బ్యాలెన్స్, కంపెనీకున్న పేరు, ఆకర్షణీయ వేతనం, ఇతర ప్రయోజనాల వంటి అంశాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నారని నివేదిక తెలిపింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. మరో పని చేసుకోవడానికి, అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి అనుమతిస్తే ఆ కంపెనీకే జై కొడతామని 91శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రిలయన్స్‌కు ఆర్‌బిఐ ప్రత్యేక అనుమతి

**ముంబై, జూన్ 21:** దేశంలోని ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిధుల విషయంలో ప్రత్యేక ఆమోదాన్ని పొందింది. రిజర్వ్ బ్యాంకు నుంచి పొందిన అనుమతి ప్రకారం గత సంవత్సరం వ్యాపార విస్తరణ కోసం సేకరించిన 3 బిలియన్ డాలర్ల కంటే అదనంగా 2 బిలియన్ డాలర్ల నిధులను రిలయన్స్ గ్రూప్ కలిగి ఉండేందుకు




అనుమతి లభించింది. నిర్దేశించిన పరిమితుల కంటే ఎక్కువ మొత్తాన్ని నిలుపుకునేందుకు రిలయన్స్ గ్రూప్ భారతీయ రిజర్వ్ బ్యాంకును ఆశ్రయించడంతో తాజా పరిణామం చోటు చేసుకుంది. ఈ డబ్బును రిలయన్స్ ఇండస్ట్రీస్ వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, న్యూ ఎనర్జీ టెలికం వ్యాపారాలకు విస్తరించడానికి ఉపయోగించాలని చూస్తోంది. కంపెనీకి బలమైన క్రెడిట్ రేటింగ్‌తో పాటు నగదు ప్రవాహాలు ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులు మార్చిలో తిరిగి రుణ ప్రక్రియలో పాల్గొనాలని కోరుకున్నాయి. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకింగ్ సంస్థలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడైంది. కాబట్టి కంపెనీ అవసరమైన దానికంటే ఎక్కువ మొత్తంలో నిధులను నిలుపుకోవాలని నిర్ణయించుకుంది. అయితే ఇలాంటి పెంపునకు రిజర్వ్ బ్యాంకు అనుమతులు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదని తెలుస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఈ నెల ప్రారంభంలో అనుమతులు వచ్చాయి. చట్ట ప్రకారం ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్‌లపై ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక వ్యక్తి లేదా కంపెనీ ఆర్థిక సంవత్సరానికి 750 మిలియన్ డాలర్ల వరకు నిధులను పొందవచ్చు. ఈ పరిమితికి మించి విదేశాల్లో డబ్బును సేకరించేందుకు కంపెనీలు సెంట్రల్ బ్యాంకు నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.